ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుగారితో నా తొలిపరిచయం మే 1987లో జరిగింది. నేను 1984 బి.ఏ. స్పెషల్ తెలుగు చదివాను. ఎం.ఏ. తెలుగు చదవాలనే కోరికతో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని విశ్వవిద్యాయాలలో ఎం.ఏ. తెలుగు కోసం అప్లై చేశాను. కానీ ఎక్కడా నాకు సీటు దొరకలేదు. కారణం నాకు బి.ఏ.లో (49%) థర్డ్ క్లాస్ (గ్రూపు సబ్జెక్టులో 59.5% ఉంది) వచ్చింది. నా బి.ఏ. తెలుగును మూడు సంవత్సరాలోనే అంచెలంచెలుగా పూర్తిచేశాను. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలలో ఒక్కో విశ్వవిద్యాయంలో ఒక్కో పద్ధతి ఉండేది. ఒక విశ్వవిద్యాయం బి.ఏ.ని ఒకే ప్రయత్నంలో పాస్ అయి ఉండాలంటే, మరో విశ్వవిద్యాలయం కనీసం 60% మార్కులు ఉండాలని షరతు పెట్టుకున్నాయే కాని, బి.ఏ. స్పెషల్ తెలుగుతో చదివినవారికి ప్రాధాన్యం ఇస్తామని ఎవ్వరూ చెప్పలేదు.

నేను బి.ఏ. స్పెషల్ తెలుగు చదివాను. అంటే నేను నా మూడు సంవత్సరాల బి.ఏ. లో తెలుగుకు సంబంధించి మొత్తం ఏడు పేపర్లను చదివాను. (జనరల్ తెలుగు రెండు పేపర్లు, స్పెషల్ తెలుగు ప్రథమ సంవత్సరం ఒక పేపరు, రెండో సంవత్సరం ఒక పేపరు, మూడో సంవత్సరంలో మూడు పేపర్లు) చదివాను. నాకు గ్రూపు సబ్జెక్టులో 59.5% మార్కులు వచ్చాయి. అయినా సరే ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాయాలు ఎం.ఏ.లో నాకు సీటు ఇవ్వకుండా బి.ఎస్సీ, బి.కాం.లో జనరల్ తెలుగుగా కేవలం రెండు తెలుగు పేపర్లను మాత్రమే చదివి 60% కంటే ఎక్కువ తెచ్చుకున్నవారికి సీట్లు ఇచ్చి, నాకు తీవ్రమైన మనస్తాపాన్ని కలిగించాయి.

నా బి.ఏ. చదువు పూర్తయిన తర్వాత మా ఊరికి దగ్గర్లో ఉన్న శ్రీ సాదినేని చౌదరయ్య ఆయిల్ మిల్లులో సూపర్‌వైజర్‌గా చేరి పనిచేసుకుంటున్న సమయంలో, ఒక రోజు నైట్ డ్యూటీలో ఉండగా, ఆఫీసులో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" (ఆంగ్ల దినపత్రిక)ను చూడటం తటస్థించింది. దానిలో బెంగుళూరు విశ్వవిద్యాలయంవారు ఇచ్చిన పి.జి. అడ్మిషన్ల నోటిఫికేషన్‌లో ఎం.ఏ. తెలుగు ఉండటం చూసి ఎంతో సంతోషించాను. వెంటనే అప్లికేషన్ తెప్పించుకొని దానిని పూర్తి చేసి అవసరమైన సర్టిఫికెట్లను జతచేసి విశ్వవిద్యాలయానికి పంపాను. ఆ వెంటనే నాకు అర్హతపరీక్షకు హాజరు కమ్మని విశ్వవిద్యాలయంనుండి కాల్‌లెటర్ వచ్చింది. అది తీసుకొని బెంగుళూరుకు వెళ్లి అర్హతపరీక్షకు హాజరయ్యాను. అప్పుడే మొట్టమొదటసారిగా ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుగారిని చూడడం జరిగింది. అర్హత పరీక్షానంతరం నేను గురువుగారిని కలిశాను. అప్పుడు వారు నాతో "నాయనా నీకు అర్హత పరీక్షలో మార్కులు బాగానే వచ్చాయి. నీకు సీటు ఇస్తున్నాను. నీవు మధ్య ఆంధ్రప్రదేశ్ అయిన గుంటూరునుంచి వచ్చావు. సాధారణంగా ఎం.ఏ. తెలుగుకోసం అంత దూరంనుండి ఎవరూ ఇక్కడకు రారు. ఎం.ఫిల్., పిహెచ్.డి.లకు మాత్రమే అటువైపునుంచి విద్యార్థులు వస్తుంటారు. సరే నాయనా! హాస్టల్‌లో ఉండి చదువుకో గలుగుతావా?" అని ప్రశ్నించారు. నేను నా కుటుంబ పరిస్థితిని వివరించగా దానికి వారు "ఆంధ్రప్రదేశ్‌లో అయితే ఎన్.టి.రామారావు ఆర్థికంగా వెనుకబడినవారికి కూడా స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారు. ఇక్కడ అలా లేదు. ఏమి చెయ్యాలి?" అని కొంచెంసేపు ఆలోచించి "సరేలే ఏదో చేద్దాం. నీవు ఊరికి వెళ్ళి బట్టలు సర్దుకొని వచ్చేయి" అని చెప్పి పంపించారు.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

గురువుగారి ఆదేశం ప్రకారం వెంటనే నేను మా ఊరు వచ్చి మా అమ్మకు చెప్పి బట్టలు, పుస్తకాలు ట్రంకుపెట్టెలో సర్దుకొని బస్సెక్కి బెంగుళూరు వెళ్ళాను. అలా అప్పటినుండి గురువుగారి వద్ద రెండు సంవత్సరాలు ఎం.ఏ. తెలుగు చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడనయ్యాను. గురువుగారు నాకు మంచి చదువుతోపాటు మంచి భోజనం కూడా పెట్టించి, నా విద్యాభివృద్ధికి నా శరీరాభివృద్ధికి తోడ్పడ్డారు. వారు నాకు ప్రసాదించిన విద్యా భిక్షతోనే నేను ఇప్పటికీ బ్రతుకగులుగుతున్నాను.

నేను రాష్ట్రాన్ని దాటి వెళ్ళి గురువుగారివద్ద తెలుగు చదవటంవల్లనే నాకు తెలుగు మీద అభిమానం, శ్రద్ధ ఏర్పడటమే కాకుండా, తెలుగు గొప్పతనం ఏమిటో నాకు తెలిసివచ్చింది. బెంగుళూరు విశ్వవిద్యాలయంలోని తెలుగుశాఖలో ఏ చిన్న సెమినార్‌కాని, సరస్వతీపూజ కాని, మరేదైనా చిన్న ఫంక్షన్ జరిగినా, విశ్వవిద్యాలయంలోని మిగిలిన శాఖలో ఉన్న తెలుగువారు, తెలుగు అభిమానులు, కన్నడిగులు ఎంతో మంది హాజరవుతూ దానిని పెద్ద పండుగలాగా జరిపించేవారు. అంతేకాక హాస్టల్‌లో వారాంతంలో తెలుగువారంతా కలిసి, తెలుగులో పాటలు పాడుకుంటూ, తెలుగులో మాట్లాడుకుంటూ, ముచ్చట్లు చెప్పుకుంటూ కాలం గడిపేవాళ్ళం.

నా ఎం.ఏ. తెలుగు పూర్తయిన తర్వాత గురువుగారు నా ఉన్నతిని కాంక్షించి నన్ను హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాయానికి పంపించారు. వారు నాతో "నాయనా! నీవు వెంటనే తెలుగు విశ్వవిద్యాయానికి వెళ్ళు. అక్కడ ఎం.ఫిల్.కాని లేదా మరలా ఎం.ఏ. లింగ్విస్టిక్స్ కాని చదువు. అక్కడ చదివితే, అది కొత్తగా స్థాపించబడినది కనుక ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అక్కడ నీవు నీ చదువు అయిపోయిన తర్వాత ఏదో ఓ ప్రాజెక్టులో చేరి, తదుపరి ఉద్యోగంలో కూడా చేరవచ్చు" అని చెప్పి పంపారు. వారి సలహాపై నేను బెంగుళూరునుండి నేరుగా హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాయానికి వచ్చి, ఎం.ఏ. అప్లైడ్ లింగ్విస్టిక్స్‌లో చేరాను.

అప్పట్లో తెలుగు విశ్వవిద్యాయంలో హాస్టల్ సౌకర్యం లేదు. మా పిన్ని కుమారులు ఓ కార్పెంటర్ మేస్త్రి దగ్గర కార్పెంటర్ వర్క్ చేస్తూ, ఆ మేస్త్రిగారింట్లోనే ఉంటూ ఉండేవారు. నేను వారికి అతిథిగా కొన్నాళ్ళు వాళ్ళతోపాటే ఉన్నాను. అలా ఉంటూ హాస్టల్ వసతి లేకుండా ఈ మహానగరంలో జీవించేది ఎలాగరా భగవంతుడా అని భయపడుతూ, నా బాధను తెలియజేస్తూ, గురువుగారికి ఓ ఉత్తరం రాశాను. గురువుగారు ఉత్తరం చదివి "నాయనా! అధైర్య పడవద్దు. సార్వత్రిక విశ్వవిద్యాలయంలో నా స్నేహితుడు ఆచార్య కేతు విశ్వనాథరెడ్డిగారు ఉన్నారు. నేను చెప్పానని చెప్పి ఆయన్ని కలుసుకో. నీకు ఏదో విధంగా సహాయం చేస్తాడు" అని చెప్పి ఓ రికమండేషన్ లేఖను రాసి పంపారు. నేను ఆ లేఖను తీసుకొని వెళ్ళి ఆచార్య కేతు విశ్వనాథరెడ్డిగారిని కలిశాను. వారు ఆ లేఖను చదివి సంతోషపడి నాతో "స్వామీ! ప్రస్తుతం సార్వత్రిక విశ్వవిద్యాలయం తరఫున సిటీలో గవర్నమెంటు జూనియర్ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆదివారం కాంటాక్టు క్లాసులు జరుగుతుంటాయి. వాటిలో నీవు వారానికి రెండు గంటలు పాఠాలు చెప్పుండాలి. ప్రస్తుతం అది చేస్తూ ఉంటే ఏదైనా అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా ఉద్యోగం ఇప్పిస్తాను" అని చెప్పి నాకు ఆ అవకాశం కల్పించారు. నేను ఆ కళాశాలలో కాంటాక్టు క్లాసులు చెబుతూ ఉంటే, అదే కళాశాల ప్రిన్సిపాల్‌గారు ఓ రోజు నాతో "స్వామిగారూ! మా కళాశాలలో తెలుగు జూనియర్ లెక్చరర్ పోస్టు ఖాళీగా ఉంది. మీరు చెబుతామంటే మీకు దానిని కేటాయిస్తాము" అని చెప్పి దానిని నాకు ఇప్పించారు. ఈ విధంగా గురువుగారు పెట్టిన విద్యా భిక్షతోనే నా కాళ్ళ మీద నేను నిబడగలను అనే ధైర్యం నాలో కలిగింది. ఆ ధైర్యంతోనే నేను 1990లో వివాహం చేసుకున్నాను.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

తంగిరాలవారిది తరతరాలుగా వేదకుటుంబం (కృష్ణయజుర్వేదం). వీరు వెలనాటి వైదిక బ్రాహ్మణులు (శ్రీవత్ససగోత్రం). వీరి పూర్వీకులు గుంటూరుజిల్లా వినుకొండ తాలుకాలోని "తంగిరాల" అనే గ్రామంలో ఉండేవారు. గుంటూరుజిల్లాలో రెండు సీమలున్నాయి: వెలనాటిసీమ, పలనాటిసీమ. వీరు వెలనాటిసీమకు చెందినవారు. ఏడు తరాలకు ముందు, అంటే క్రీ.శ. 1700 ప్రాంతంలో, కొన్ని తంగిరాల కుటుంబాల వారు ఆ వెలనాటి సీమనుండి పశ్చిమగోదావరిజిల్లాలోని "రేలంగి" - 'ఇరగవరం' అనే గ్రామాలకు వలసపోయారు. వేదపండితులైన వీరికి అక్కడి జమీందారులు ఎవరో కొన్ని వంద ఎకరాల భూములు ఈనాముగా ఇచ్చారు. నిరంతరం వేదపఠనం చేస్తూ, చేయిస్తూ వీరు ఆ ప్రాంతంలోనే స్థిరపడిపోయారు. (వెలనాటి బ్రాహ్మణుల యింటి పేర్లన్నీ ఊర్లపేర్లే. ఆ ఊర్లు గుంటూరుజిల్లా వెనాటిసీమలోనే ఉన్నాయి.)

ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుగారి "మూలపురుషుడు" వేంకటకృష్ణ సోమయాజులుగారు. వీరికి ఐదుగురు కుమారులు: "వెంకన్న, హనుమాన్లు, రామస్వామి, శేషావధాని, అయ్యవారిశాస్త్రి". వీరిలో చివరివారైన అయ్యవారిశాస్త్రిగారికి ఇద్దరు కుమారులు: "ఎగ్గన్నశాస్త్రి", "జగ్గన్నశాస్త్రి". వీరిలో రెండవవారైన జగ్గన్నశాస్త్రిగారి కుమారుడు "వేంకట సుబ్బావధానులు". వీరికి "సీతామహాలక్ష్మి" అనే ధర్మపత్నియందు నలుగురు కొడుకులు పుట్టారు. వారు వరుసగా 'వేంకటకృష్ణ సోమయాజులు', 'వెంకటసుబ్బారావు', 'భాస్కరరావు', 'కృష్ణమూర్తి'. వీరిలో రెండవ వారైన వెంకట సుబ్బారావుగారే మన తెలుగు ఆచార్యులు. వీరి భార్య "శకుంతలాదేవి". వీరికి ముగ్గురు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. వీరి స్వగ్రామం: పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు తాలూకా(ఇరగవరం మండలం)లోని "కాకుల ఇల్లిందల పట్టు". కాని, వీరు 1948లో చదువు నిమిత్తం తణుకువచ్చి, అక్కడ స్థిరపడ్డారు.

సుబ్బారావుగారి ప్రాథమికవిద్య స్వగ్రామంలోను, రాజమండ్రిలోను జరిగాయి. హైస్కూలువిద్య తణుకులోను, కళాశాలవిద్య భీమవరంలోను జరిగాయి. 1957లో తెలుగు బి.ఏ.లో ఉత్తీర్ణులయ్యారు. వీరికి ఇంటర్మీడియేట్‌లోను, బి.ఏ.లోను ప్రముఖ విమర్శకులు, కవి అయిన దిగుమర్తి సీతారామస్వామిగారు తెలుగు బోధించారు. ఈ గురుదేవులు దయవల్ల వీరికి తెలుగు సాహిత్యంమీద మిక్కిలి అభిరుచి ఏర్పడింది. బి.ఏ. తరువాత తెలుగులో ఎం.ఏ. మరియు పిహెచ్.డి. చేయాలని వీరి కోరిక. కాని ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోవడంవల్ల నాలుగేళ్ళపాటు (1957-61 మధ్య) పోస్టాఫీసులో గుమాస్తాగా పనిచేశారు. తరువాత 1961లో వీరి తమ్ముడు కర్నల్ కృష్ణమూర్తిగారు (మిలిటరీలో మెకానికల్ ఇంజనీరు) అందించిన ఆర్థికసహాయంతో, శ్రీ తిరుపతి వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తెలుగు ఎం.ఏ.లో చేరారు. అక్కడ ఆచార్య పింగళి లక్ష్మీకాంతం గారు, డా.భద్రిరాజు కృష్ణమూర్తి గారు, డా.కోరాడ మహదేవశాస్త్రిగారు, డా.జి.ఎన్.రెడ్డిగారు, డా.జీరెడ్డి చెన్నారెడ్డిగారు, డా.తిమ్మావఝల కోదండ రామయ్య గారు మొదలైన హేమాహేమీలయిన గురువుల దగ్గర చదివి, ఎం.ఏ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. తరువాత ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారి మార్గదర్శకత్వంలోను(1963-65), ఆచార్య జి.యన్.రెడ్డిగారి మార్గ దర్శకత్వంలోను (1965-68) "తెలుగు వీరగాథాకవిత్వము" అనే అంశంమీద పరిశోధనచేసి, 1969లో పిహెచ్.డి. డిగ్రీ పొందారు. వీరి సిద్ధాంతగ్రంథం మిక్కిలి ఉన్నతప్రమాణంలో ఉందని, వీరికి మౌఖిక పరీక్ష (Viva-voce) లేకుండానే డిగ్రీ ఇవ్వవచ్చునని, న్యాయనిర్ణేతలు (ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారు, ఆచార్య యస్వీ. జోగారావుగారు, ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావుగారు) సిఫార్సుచేశారు.1500 పుటల సుదీర్ఘమైన వీరి సిద్ధాంతగ్రంథాన్ని (అముద్రితమైన దానిని) ఆమూలాగ్రం చదివిన ప్రముఖ విమర్శకులు కె.వి.రమణారెడ్డి గారు వీరికి ఈ క్రింది విధంగా ఒక లేఖ వ్రాశారు:

"This is not 'Research'
This is not 'Search' even!
This is an 'Adventure'!
Hats off to you!
I want to see you!"

వీరి పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన గురువర్యులు ఆచార్య జి.ఎన్.రెడ్డిగారు ఈ క్రింది విధంగా ప్రశంసించారు:-

"He has collected many Telugu ballads which are not known to the educated public and when he publishes them, I am sure, he will put the Telugu public indebted to him for his work."

- Prof. G.N. Reddy

వీరి సిద్ధాంత గ్రంథంలోని ప్రతి అక్షరాన్ని పరిశీలించి తీర్చిదిద్దిన గురువర్యులు ఆచార్య తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు ఈ క్రింది విధంగా కొనియాడారు:`

"His laborious collection of a good number of new ballads from different parts of Andhra Pradesh won admiration of the Telugu scholars and he threw new light on the subject."

- Prof. T. Kodanda Ramaiah

ఆచార్య తంగిరాల సుబ్బారావుగారు కేవలం పరిశోధనకు మాత్రమే కాదు, మంచి కవితాప్రతిభ కలిగినవారు. వీరికి మిక్కిలి చిన్నతనంలోనే కవిత్వాభిరుచి ఏర్పడింది. వీరి స్వగ్రామం ప్రక్కనే చిన్నపల్లె ఉంది. దానిపేరు ''గోపాలపురం''. ఒక ప్రక్కన పంటకాలువ, మరొక ప్రక్కన మట్టిరోడ్డు, చుట్టూ వరిచేలు, చెరకుతోటలు, మామిడి తోటలు, నిండా పాతిక కొంపలు కూడా లేని ఊరు. మనోహరమైన ప్రకృతి. ఇక్కడ వీరి కుటుంబం 1939 నుండి 1948 వరకు నివసించింది. ఆ చుట్టు ప్రక్క రైతు కూలీలు పాడే పల్లెపాటలు, తమ తల్లిగారు పాడే ఊర్మిళాదేవి నిద్ర, లక్ష్మణదేవర నవ్వు, కుశలవుల యుద్ధం, శ్రీకృష్ణుని చల్దులు, లాలిపాటలు, జోలపాటలు, మేలుకొలుపులు మొదలైన పాటలు వినడం వల్ల వీరి లేతహృదయంలో ఏదో తెలియని కవిత్వపు పులకరింత కలిగింది. 1942లో రెండవ తరగతిలో ఉండగా, ఎక్కాల పుస్తకంలో ఉన్న ''ఋతువులు'' చదువుతూ కంఠస్థం చేయగానే, వీరి మనస్సులో (పెద్దయ్యాక ''మనుచరిత్ర'' చదువుతుంటే కలిగిన ఆనందంలాంటి) ఆనందం కలిగింది:

"చైత్ర-వైశాఖ మాసములు-వసంతఋతువు-చెట్లు చిగిర్చి పూవులు పూయును."

"జ్యేష్ఠ-ఆషాఢ మాసము - గ్రీష్మ ఋతువు - ఎండలు మెండుగా కాయును."

అలాగే వర్షఋతువులో - "వానలు కురియును" - శరదృతువులో - "మంచి వెన్నెల కాయును, బురద యింకును" - హేమంత ఋతువులో "మంచు కురియును" - శిశిర ఋతువులో "చెట్ల ఆకులు రాలును" అనే వర్ణనలు చదవటంతోనే వీరి హృదయంలో గొప్ప కవిత్వం చదివిన అనుభూతి కలిగింది. పైగా ఈ ఋతువున్నీ తన చుట్టూ ఉన్న ప్రకృతిలో ప్రతిసంవత్సరమూ తాను చూస్తున్నవే, తాను ఆనందిస్తున్నవే!

సుబ్బారావుగారి పెద్దక్కయ్యగారు చల్లా పెదవెంకటరామలక్ష్మిగారు వీరికి చిన్నతనంలోనే తెలుగు నెలల పేర్లు, సంవత్సరముల పేర్లు, శతక పద్యాలు చెప్పేవారు. వీరి అన్నగారు సోమయాజులుగారు సంస్కృతాంధ్రాల్లో గొప్ప పండితులు, కవి. భాషాప్రవీణ చదివి హైస్కూల్లో తెలుగుపండితులుగా పనిచేసేవారు. సుబ్బారావుగారు ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలు వ్రాయగానే సోమయాజులుగారు వీరిచేత శ్రీశ్రీ "మహాప్రస్థానం" చదివించారు. వీరు కేవలం

దానిని చదవడం కాదు, మొత్తం కంఠస్థం చేసేశారు. దీనితో వీరికి కవిత్వం వ్రాయాలనే ఆవేశం కలిగింది. అలాగే వీరి అన్నగారు తరచుగా ఇంట్లో గొంతెత్తి చదువుతూ ఉండే పారిజాతాపహరణం పద్యాలు, కంకంటి పాపరాజు ఉత్తర రామాయణం పద్యాలు, జాషువాగారి పద్యాలు, జంధ్యాలగారి పద్యాలు - మొదలైనవి వింటూ ఉండటంవల్ల తెలుగుసాహిత్యంమీద వీరికి వల్లమాలిన అభిమానం ఏర్పడిరది. 1952లో అడివి బాపిరాజుగారు చనిపోయినపుడు, వారిని గురించి ఒక స్మృతిగీతం వ్రాశారు. ఇదే వీరి మొట్టమొదటి కవిత. వీరు పత్రికలు, ముఖ్యంగా "భారతి" క్రమం తప్పకుండా చదివేవారు. 1955లో - దసరా సెలవులో (సెప్టెంబరు నెలలో) తణుకులో ఉన్న ప్రముఖ ఆధునిక కవి దేవరకొండ బాలగంగాధర తిలక్‌గారిని వీరి మిత్రులైన శ్రీపాద కృష్ణమూర్తిగారు వీరికి పరిచయం చేశారు. అంతకుముందే జూన్ నెల 'భారతి' మాసపత్రికలో మొదటి పుటలో వచ్చిన తిలక్‌గారి "ఆర్తగీతం" అనే వచన కవిత చదివి, సుబ్బారావుగారు మిక్కిలి ప్రభావితులయ్యారు. దానిని కంఠస్థంచేసి మిత్రుల దగ్గర బిగ్గరగా చదువుతూ ఉండేవారు. మొట్టమొదట, తిలక్ గారిని చూచినప్పుడు (1955లో) ఆయన ఎదురుగా కూడా ఈ కవిత చదివారు. ఆయన వీరిని మెచ్చుకొని, "చాలా బాగుంది! ఇంకొంచెం 'పాజ్' ఇచ్చి చదివితే ఇంకా బాగుంటుంది! " అన్నారు. 1955 నుండి 1961లో ఎం.ఏ. చదవడానికి తిరుపతి వెళ్ళేవరకూ తిలక్ గారికి మిక్కిలి ఆత్మీయంగా, ప్రియతమ శిష్యునిగా కొనసాగారు. వీరి కోరికమీద తిలక్ గారు "తపాలా బంట్రోతు" అనే కవిత, "సుచిత్ర ప్రణయం" అనే నాటిక వ్రాశారు. ఈ నాటికలో సుబ్బారావుగారు హీరోగా నటించారు. తిలక్ గారు "సుందరీ-సుబ్బారావు" అనే కథను కూడా తన శిష్యుడైన సుబ్బారావుగారిని దృష్టిలో పెట్టుకొని రచించారు. తరువాతి కాలంలో, బెంగుళూరు విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖాధ్యక్షులుగా ఉన్నప్పుడు (1974 ప్రాంతంలో) ప్రముఖకవి గుంటూరు శేషేంద్రశర్మగారితో తంగిరాలవారికి పరిచయమయింది. పిమ్మట వారికి ఆప్తమిత్రులయ్యారు. ఈ విధంగా తంగిరాలవారికి కవిత్వ రచనలో శ్రీశ్రీ - తిలక్ - శేషేంద్రలు గురుత్రయంగా భాసిల్లారు. "హంసపదిక"- "మానసావర్తాలు" - "గుండెపూచిన గులాబీ" - "నా ముద్దబంతిపువ్వు" - వీరి కవితా సంపుటాలు.

కవిత్వంమీద తంగిరాలవారికిగల గాఢానురాగంవల్ల, కేవలం కవిత్వానికే అంకితమైన ఒక పత్రికను 1986లో ప్రారంభించారు. దీనిపేరు "చైతన్యకవిత". దీనిని మైసూరులోని "ధ్వన్యాలోకం"లో ప్రొ॥ యస్వీ. జోగారావుగారు, ప్రొ॥ సి.డి. నరసింహయ్యగారు ప్రారంభించారు. ఈ పత్రికకు వీరి ఆత్మీయ మిత్రులు ప్రొ॥ ఆర్వీయస్.సుందరంగారు సహసంపాదకులుగా ఉండేవారు. ఇది ఆరుమాసాలకొకసారి (వసంత ఋతువులోను, శరదృతువులోను) వెలుడుతూ ఉండేది. దీనిని 2009 వరకూ నడిపారు. 48 సంచికలు వెలువడ్డాయి. దీనిలో వచన కవితలు, పద్యకవితలు అన్నీ ప్రచురింపబడేవి. ప్రసిద్ధ ఆధునిక కవుల ముఖచిత్రాలతో వెలువడటం దీని ప్రత్యేకత. ఈ పత్రికకు "దాన చింతామణి" కీ.శే. డి.కె. (దళవాయి కృష్ణస్వామి) ఆదికేశవులుగారు ధనసహాయం చేశారు.

సాహిత్య సంస్థను స్థాపించడం, వాటి ద్వారా "సెలసెలా వెన్నెల" పేరుతో సాహిత్య సభలు నిర్వహించడం తంగిరాల సుబ్బారావుగారికి మిక్కిలి యిష్టం.

**1. భువన విజయం**

1974 నుండి 1994 వరకు 20 సంవత్సరాపాటు బెంగుళూరు విశ్వవిద్యాలయంలో "భువన విజయం" అనే సాహిత్యసంస్థను తెలుగు అధ్యయనశాఖకు అనుబంధంగా నిర్వహించారు. ఈ సంస్థ అనేక సాహిత్య కార్యక్రమాలు ఏర్పాటు చేసింది. ముఖ్యంగా 1977 నుండి 2000 వరకు ప్రతిసంవత్సరం సెప్టెంబరు 10వ తేదినాడు "విశ్వనాథ జయంతి" ని జరుపుతూ వచ్చింది. దీనికి "నరాధేయ" శ్రీ సకలా నరసింహులుశ్రేష్ఠిగారు ధనసహాయం చేశారు.

**2. శ్రీకృష్ణదేవరాయ రసజ్ఞ సమాఖ్య ("శ్రీరస")**

భావనామ సంవత్సర ఉగాదినాడు- అంటే 11.4.1994నాడు "శ్రీకృష్ణదేవరాయ రసజ్ఞ సమాఖ్య" ("శ్రీరస") అనే సాహిత్య సంస్థను స్థాపించి, ప్రతినెలా మూడేసి ఉపన్యాసాలతో ఒక సాహిత్యసభను నిర్వహిస్తూవస్తున్నారు. తెలుగు ప్రాచీన సాహిత్యం గురించి, ఆధునిక సాహిత్యం గురించి - జానపద సాహిత్యం గురించి ఎందరో కవులు, పండితులు ప్రసంగాలు చేశారు. (1994-2018 మధ్య "శ్రీరస"లో సుమారు 300 ప్రసంగాలు, 60 గోష్ఠులు జరిగాయి). శేషేంద్ర, ఆవంత్స సోమసుందర్, ఇస్మాయిల్, ఆచార్య శలాక రఘునాథశర్మ, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, డా॥ మైవరపు శ్రీనివాసరావు, శ్రీ మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి, శ్రీ వద్దిపర్తి పద్మాకర్, డా॥ గరికిపాటి నరసింహారావు, డా॥ ప్రసాదరాయకులపతి, శ్రీ అమళ్ళదిన్నె గోపీనాథ్, ఆచార్య ఆర్వీయస్. సుందరం, డా॥ అద్దేపల్లి రామమోహనరావు, డా॥ అక్కిరాజు సుందరరామకృష్ణ, ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య, శ్రీ నాగళ్ళ గురు ప్రసాదరావు, ఆచార్య కె. మలయవాసిని, డా॥ బొడ్డుపల్లి గిరిజాలక్ష్మి, ప్రొ॥ సి. మృణాళిని, ప్రొ॥ కాత్యాయనీ విద్మహే, శ్రీ నగ్నముని, ప్రొ॥ ఎండ్లూరి సుధాకర్, ప్రొ॥ శిఖామణి, శ్రీ రెంటాల శ్రీ వెంకటేశ్వర రావు, డా॥ మీగడ రామలింగస్వామి మొదలైన ప్రముఖులు "శ్రీరస"లో ఉపన్యసించి బెంగుళూరు తెలుగువారిని ఆనంద పరవశుల్ని చేశారు. రామాయణ సప్తాహం, మహాభారత సప్తాహం, భాగవత సప్తాహం, భువన విజయసభ, ఇంద్రసభ, మహాభారతంపై తీర్పు - ఇత్యాదులు అనేక పర్యాయాలు "శ్రీరస" నిర్వహించింది. "మధుర భారతి" బిరుదాంకితులు శ్రీ మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తిగారు గత 18 సంవత్సరాలుగా (2001 నుండి) "శ్రీరస"లో ఇంచుమించు ప్రతినెలా మూడేసి ఉపన్యాసాలు చేస్తున్నారు. వీరు మహాభారతాన్ని గురించి 36 ఉపన్యాసాలు, రామాయణాన్ని గురించి 27 ఉపన్యాసాలు, "సౌందర్యలహరి"ని గురించి 15 ఉపన్యాసాలు, "భగవద్గీత"ను గురించి 9 ఉపన్యాసాలు చేసి, శ్రోతల హృదయాలను చూరగొన్నారు. "దానరాధేయ" శ్రీ సకలా నరసింహులు శ్రేష్ఠిగారు, శ్రీ తెలిదేవర సుబ్బారావుగారు, శ్రీమతి ఎ. పాపగారు, శ్రీ నారపరాజు సూర్యనారాయణగారు, ప్రొ॥ జి.మోహనరావుగారు మొదలైన వదాన్యులెందరో ఈ సాహిత్యసభకు చేయూతనిస్తున్నారు. "శ్రీరస" ఇప్పటికీ తెలుగు సాహిత్యసేవ చేస్తూనే ఉంది.

**ఉద్యోగాలు**

ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుగారు బెంగుళూరులోని బెంగుళూరు విశ్వవిద్యాలయంలో 1969 నుండి 1978 వరకు ఆంధ్రోపన్యాసకులుగా, 1978 నుండి 1980 వరకు రీడరు, తెలుగు శాఖాధ్యక్షులుగా పనిచేశారు. వీరు బెంగుళూరు విశ్వవిద్యాలయంలో ఆంధ్రోపన్యాసకులుగా ఉన్నప్పుడే 1971లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావుగారికి లేఖ వ్రాసి, మూడు లక్షల రూపాయల గ్రాంటును సంపాదించి, 1974లో బెంగుళూరు విశ్వవిద్యాలయంలో తెలుగు స్నాతకోత్తర శాఖ (Post-Graduate Department) ను స్థాపించారు.

1980 నుండి 1983 వరకు గుల్బర్గా విశ్వవిద్యాలయంలో మొట్టమొదటి పరీక్షానియంత్రణాధికారి (Controller of Examinations) పదవిని నిర్వహించారు. తిరిగి బెంగుళూరు వచ్చి 1983 నుండి 1987 వరకు బెంగుళూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో రీడరుగా ఉన్నారు. అదే తెలుగుశాఖలో 1987నుండి 1995వరకు ప్రొఫెసర్ మరియు తెలుగు అధ్యయనశాఖకు అధ్యక్షులుగా పనిచేశారు.

నేను గురువుగారి వద్ద ఎంఏ తెలుగు చదవటం నిజంగా నా అదృష్టం. నేను ఎం.ఏ. తెలుగులో చేరిన కొద్ది కాలానికే గురువుగారు రీడర్నుండి ప్రొఫెసర్ అయ్యారు. గురువుగారు ఓ రోజు మాతో "ఎం.ఏ. తెలుగు చదివారంటే కనీసం ఈ పుస్తకాలు మీ దగ్గర ఉండాలి" అని చెప్తూ, ఉండవలసిన పుస్తకాలను వారే వారి డబ్బుతో తెప్పించి మాకు

ఇచ్చేవారు. అంతేకాక మాకువారంలో ఒకరోజు అంటే ప్రతిగురువారం ఓ క్లాసు పద్యపఠనం ఉండేది. ఆ పద్యపఠనంలో పద్యాన్ని ఎలా పఠించాలి. పద్యంలో ఎక్కడ బ్రేక్ ఇవ్వాలి, దాన్ని రాగయుక్తంగా ఎలా పఠించాలి అనే విషయాన్ని నేర్పిస్తూ ఉండేవారు. ఏ విద్యార్థి అయినా గురువుగారు చెప్పినట్లు చెప్పకపోతే "నాయనా! హాస్టల్‌లో మాంసాహారాన్ని తినటం తగ్గించి, ఉదయాన్నే కాస్త పద్యపఠనం చేయండి" అని చెబుతుండేవారు. "నాయనలారా! ఎం.ఏ. తెలుగు అయిపోయేలోపు మీకు కనీసం వంద వృత్తపద్యాలు కంఠతా వచ్చిఉండాలి. అప్పుడే మీరు ఎం.ఏ. విద్యార్థులు అనిపించుకుంటారు" అని చెప్తూ ఆచార్య కోరాడ మహాదేవశాస్త్రిగారి "తెలుగు వాఙ్మయ పరిచయం" పుస్తకాన్ని తెప్పించిఇచ్చి, దానిలో ఉన్న పద్యాలన్నీ మాచేత కంఠతా పెట్టించేవారు. మేము ఆపుస్తకం మొత్తాన్ని అవలీగా ఆకళింపు చేసుకోవటమే కాక, వాటిని సందర్భానుసారంగా నిజజీవితంలో వాడుతుండేవాళ్ళం కూడా.

గురువుగారు తమ ఉద్యోగ విరమణానంతరం 1998 నుండి 2000 వరకు తెలుగు అధ్యయనశాఖ, బెంగుళూరు విశ్వవిద్యాలయంలో ఎమెరిటస్ ప్రొఫెసర్‌గా కూడ ఉన్నారు.

**ముద్రిత గ్రంథాలు**

జానపద విజ్ఞానంలో జానపద సాహిత్యం ఒక భాగం. ఈ జానపద సాహిత్యంలో జానపద కవిత్వం ఒక భాగం. ఈ జానపద కవిత్వంలో వీరగాథలు ఒక ప్రత్యేక శాఖ. ఈ వీరగాథలను గురించి గురువుగారు ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుగారు అయిదు సంవత్సరాపాటు (1963-68) కష్టపడి పరిశోధన చేసి, "వీరగాథ (Ballad)"ను చక్కగా నిర్వచించారు. "వీరగాథ అంటే 'వీరుణ్ణి గురించిన గాథ'. 'గాథ' అనే శబ్దానికి 'చరిత్ర, గానం, పాట' అని మూడు అర్థాలున్నాయి. ఈ మూడూ కలిపితే వీరగాథా నిర్వచనం అవుతుంది." అంటే "వీరుని చరిత్రను గానంచేసే పాట వీరగాథ". అయితే వీరుడంటే ఎవరు? "అన్యాయాన్ని అధర్మాన్ని ఎదిరించి, తన జాతిజనుల మేలుకోసం యుద్ధంచేసి, ప్రాణత్యాగం చేసేవాడు వీరుడు". ఇటువంటి వీరులనుగురించి, వీరవిద్యావంతులు, సుద్దులగొల్లలు, కొమ్ములవారు, పంబలవారు, జంగములు, మాలదాసరులు మొదలైన వృత్తిగాయకులు వాద్యసహితంగా గ్రామవీథులలో పాడే జానపద కథాగేయాలే వీరగాథలు. పరశురాముని కథలు, అంకమ్మకథలు, పల్నాటి వీరకథలు, కాటమరాజు కథలు, బొబ్బిలికథ, దేశింగురాజుకథ, బాలనాగమ్మకథ, కాంభోజరాజుకథ, ఆరెమరాటీకథ, సర్వాయి పాపడుకథ, కాకమ్మకథ, లక్ష్మమ్మకథ, చిన్నపరెడ్డికథ మొదలైనవి తెలుగులో మిక్కిలి ప్రసిద్ధమైన వీరగాథలు.

ఆచార్య తంగిరాల వెంకటసుబ్బారావుగారి ముద్రిత గ్రంథాలను నాలుగు రకాలుగా విభజించవచ్చు. అవి:

1) సృజనాత్మక రచనలు, 2) పరిశోధనాత్మక రచనలు, 3) ఆంగ్ల రచనలు, 4) కన్నడ రచనలు.

**1) సృజనాత్మక రచనలు**

1. 'హంస పదిక' (ప్రణయ కావ్యం), 1967.
2. 'వనదేవత' (బుఱ్ఱకథ), 1968.
3. 'గుండెపూచిన గులాబి' (వచన కవితలు), 1987.
4. 'నా ముద్దబంతి పువ్వు' (వచన కవితలు, అముద్రితము)

**2) పరిశోధనాత్మక రచనలు**

1974లో "జానపద సాహిత్యము-వీరగాథలు" అనే లఘు గ్రంథాన్ని (Monograph) వ్రాశారు. ఇది వీరు 'తెలుగు వీరగాథాకవిత్వము'ను గురించి చేసిన పరిశోధన సారాంశం. దీనిని మొదటి ప్రపంచ తెలుగు మహాసభ సందర్భంగా (1974లో) ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీవారు ప్రచురించారు. వీరు సేకరించి సిద్ధంచేసిన

'కాటమరాజుకథలు' మొదటి సంపుటాన్ని 1976లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీవారు ప్రచురించారు. ఇది వేయిపుటల వీరగాథల సంకలనం. దీనికి గురువుగారు సుమారు 300 పుటలు విమర్శనాత్మకమైన పీఠికను రచించారు. అలాగే 1978లో అదే అకాడెమీవారు ప్రచురించిన మరో వేయి పుటల "కాటమరాజుకథలు" ద్వితీయ సంపుటానికి "కాటమరాజు కథలోని భాష"ను గురించి తంగిరాలవారు చక్కని పీఠికను వ్రాశారు.

1983లో ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావుగారు "తెలుగు వీరగాథా కవిత్వము- రెండవ సంపుటము" అనే గ్రంథాన్ని ప్రచురించారు. దీనిలో "శక్తికథా చక్రము"ను గురించి "పల్నాటి వీరకథాచక్రము"ను గురించి కూలంకషమైన చర్చచేశారు. వీరు 1993లో "అంకమ్మ కథలు" అనే పుస్తకాన్ని వెలువరించారు. దీనిలో "అంకమ్మ కథ" - "రవద్దేవిరాజుకథ" - "గంగురాజుకథ" అనే మూడు వీరగాథలను సవిమర్శకంగా పరిచయం చేశారు.

19వ శతాబ్ది మధ్యలో (క్రీ.శ. 1845-47 ప్రాంతములో) జీవించిన, రేనాటి సీమకు చెందిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనే యుద్ధవీరునిగురించి, క్రీ.శ. 1822-1900 మధ్య జీవించిన అదే ఉయ్యాలవాడకు చెందిన బుడ్డా వెంగళరెడ్డి అనే దానవీరుని గురించి ప్రత్యేక పరిశోధన చేసి, 1999లో "రేనాటి సూర్యచంద్రులు" అనే 600 పుటల విమర్శగ్రంథాన్ని వెలురించారు. తరువాత ఈ గ్రంథానికి అనుబంధంగా 2000 సంవత్సరంలో రెండవ సంపుటాన్ని, 2011లో మూడవ సంపుటాన్ని ప్రకటించారు.

2000 సంవత్సరంలో గురువుగారు "తెలుగు వీరగాథా కవిత్వము" మొదటి సంపుటం ప్రచురించారు. దీనిలో జానపద విజ్ఞానంలో వీరగాథ స్థానాన్ని తెలియజేసే 'ఆముఖము', 'వీరగాథా నిర్వచనము', 'వీరగాథ ప్రాచీనత', 'వీరగాథ ఉత్పత్తి కర్తృత్వము', 'విదేశభాషలు' - 'వీరగాథలు', 'భారతభాషలు-వీరగాథలు', 'తెలుగులో వీరగాథలు', 'వీరగాథా లక్షణము, 'వీరగాథ వర్గీకరణము' - అనే తొమ్మిది ప్రకరణాలలో జానపద సాహిత్య విమర్శ కొనసాగింది.

2013లో "తెలుగు వీరగాథా కవిత్వము" అనే సమగ్ర సంపుటాన్ని (బృహద్గ్రంథాన్ని) ప్రచురించారు ఆచార్య తంగిరాల వెంకటసుబ్బారావుగారు. దీనిలో 25 ప్రకరణాలు ఉన్నాయి. వీటిని నాలుగు భాగాలుగా విభజించారు. మొదటి భాగంలో "వీరగాథ నిర్వచనము, ఉత్పత్తి, లక్షణము, వర్గీకరణము" ఇత్యాదిగా తొమ్మిది ప్రకరణాలు ఉన్నాయి. రెండవభాగంలో "శక్తికథాచక్రము, పల్నాటి వీరకథాచక్రము, కాటమరాజు కథాచక్రము, బొబ్బిలికథలు, పదము-జంగంకథలు, వీరగాథానికలు లేక లఘువీరగాథలు లేక వీరగీతము, వీరగాథానుకరణము - బుఱ్ఱకథలు" అనే ఏడు ప్రకరణాలు ఉన్నాయి. తృతీయభాగంలో "వీరగాథలు-రసపోషణ, వీరగాథా కవిత్వము-వారానువర్తనము, వీరగాథ భాష, వీరగాథ ఛందస్సు, గాథాగానము-సంగీతము" అనే ఐదు ప్రకరణాలు ఉన్నాయి. చతుర్థభాగంలో "వీరగాథ వైశిష్ట్యము, గాథాకారులు, క్షీణతాకారణము, సేకరణ-పరిరక్షణ" అనే నాలుగు ప్రకరణాలు ఉన్నాయి. ఈ 25 ప్రకరణాలు చివర 16 వివిధానుబంధాలు చేర్చారు. వీటిలో ఒక ముఖ్యమైన అనుబంధం ఉంది. అది క్రీ.శ. 1842లో సి.పి.బ్రౌన్‌దొర ఒక జంగమునుండి సేకరించిన "బొబ్బిలికథ" వీరగాథ. ఈ వీరగాథకు 1956లో మల్లంపల్లి సోమశేఖరశర్మగారు ఇంగ్లీషులోను తెలుగులోను బొబ్బిలియుద్ధం ఎలా జరిగిందో మిక్కిలి వివరంగా తెలిపిన రెండు విలువైన పీఠికలు కూడా చేర్చబడ్డాయి.

భావాత్మకమైన జానపద గేయాలనుంచి (అంటే Lyrical Folk Songs నుంచి) కథాత్మకము, వీరరస ప్రధానము, చారిత్రము అయిన వీరగాథను (Ballads) ను విడదీసి, వాటిని "వీరగాథాచక్రము" (Ballad - Cycles) లేక "జానపదేతిహాసాలు" (Folk Epics) - "వీరగాథలు" (Ballads) - "వీరగాథానికలు" (Balladlings) - అని

మూడు విధాలుగా వర్గీకరించడం, వీరగాథలో "వారానువర్తనము" (Ballad Commonplaces) "అభివర్ధిత పునరుక్తులు" (Incremental Repetitions) గుర్తించడం, ప్రపంచవ్యాప్తంగా ప్రతిసాహిత్యంలోను స్వతంత్రంగా ఉన్న వీరగాథాప్రక్రియ వైశిష్ట్యాన్ని చాటిచెప్పడం తంగిరాల వెంకట సుబ్బారావుగారి జానపద సాహిత్య విమర్శలోని ప్రత్యేకతగా మనం గుర్తించవచ్చు.

"వాల్మీకిరామాయణం-కిష్కింధకాండ ప్రాముఖ్యం", "మహాభారతం-ధర్మశాస్త్రం", "భారతంలో కర్ణునిపాత్ర", బిల్వమంగళ లీలాశుకుని శ్రీకృష్ణకర్ణామృతానికి "సువర్ణ చషకం" అనే పేరుతో వ్రాసిన 60 పుట విమర్శనాత్మకమైన పీఠిక (1998), "పోతన భాగవతము-శ్రీకృష్ణుని బాల్యక్రీడలు", "రాయల ప్రకృతి వర్ణనలు", "వేమన కవితావైభవం" మొదలైన వ్యాసాలు వీరి ప్రాచీనసాహిత్య విమర్శనాభిరుచిని తెలియజేస్తాయి.

"విశ్వనాథ రామాయణ కల్పవృక్షం - జానపద సాహిత్య ప్రభావం", "రామాయణ కల్పవృక్షం-అవతారిక", "విశ్వనాథవారి ఋతుసంహారం", "భావాభ్యుదయకవి స్వర్గీయ దేవరకొండ బాగంగాధర తిలక్", "తిలక్ వచన కవితా శైలి", "శేషేంద్ర కవితా వైభవం", "కవిత్వ నిర్మాణ కళ" మొదలైన వ్యాసాలు వీరి ఆధునిక సాహిత్య విమర్శకు మంచి ఉదాహరణాలు.

"పంప-నన్నయ: తులనాత్మక పరిశీలన", "తెలుగు-కన్నడ భారతంలో కర్ణునిపాత్ర", "వేమన-సర్వజ్ఞ", "విశ్వనాథ రామాయణ కల్పవృక్షము-కువెంపు రామాయణ దర్శనము", "తెలుగు-కన్నడ సాహిత్య సంబంధం", "అడిగ భూమిగీత-తిలక్ వసుధైకగీతం: తులనాత్మక పరిశీలన" మొదలైన వ్యాసాలు గురువుగారి తులనాత్మక సాహిత్య విమర్శనాశక్తికి నిదర్శనలు.

"జానపద కవిత్వం-కావ్య లక్షణాలు" అనే వ్యాసంలో జానపద కవిత్వాన్ని మన ప్రాచీన అలంకార శాస్త్రాలతో పోల్చి దాని నిగ్గు తేల్చారు. జానపద సాహిత్య విమర్శలో తంగిరాల వెంకట సుబ్బారావుగారికి అపారమైన ప్రవేశం ఉంది. వీరగాథా సాహిత్య విశ్లేషణలో మౌలికమైన ప్రతిపాదనలను ఆయన చేశారనడంలో అతిశయోక్తి లేదు.

ఇవే కాక, ఇంకా వీరి సంపాదకత్వంతో 2006లో "ఏటిన ముత్యాలు" - 2009లో "జ్ఞాన రత్నాలు" శ్రీరస ప్రచురణ ద్వారా ప్రచురించారు. అలాగే 2011లో వీరు రాసిన "రేనాటి సూర్యచంద్రులు" (మూడవ సంపుటం), 2013లో "తెలుగు వీరగాథాకవిత్వము" (సమగ్ర సంపుటం), శ్రీరస ప్రచురణ ద్వారానే ప్రచురితమయ్యాయి. 2017లో వీరి సంపాదకత్వంలో "వీరగల్లు" (మొదటి సంపుటం), "జ్ఞానతరంగాలు", 2018లో "భగవద్గీతా ప్రబోధము" అనే గ్రంథాలను కుప్పం, ద్రావిడ విశ్వవిద్యాయంవారి ప్రచురణల కేంద్రం వెలువరించింది.

**3) ఆంగ్ల రచనలు**

1. రంగనాథ రామాయణం, "నికుంభి యాగం" (ఇతరుతో కలిసి)
2. "సుమతి శతకం" (పద్య కవిత్వం) (ఇతరుతో కలిసి)
3. "Folk Additions to Mahabharata", Asiatic Journal on Folklore, Japan.
4. "The Ballad-cycle of Sakti in Telugu" Jnana Bharati Journal, Bangalore University.
5. "The Ballad-cycle of Palnadu, a Telugu Folk Epic", Jnana Bharati Journal, Bangalore University.
6. "The Ballad-cycle of Katama Raju, A Telugu Folk Epic", Prof.B.Rama Raju Memorial Volume.

7. "The Sun and the Moon of Renadu", Renati Suryachandrula Smaraka Samithi, Uyyalawada, 2015.
8. "Letters of Literary Personalities in Telugu since 1950: A Select Study", The Literary Criterion, Dhvanyaloka, Mysuru, 2016.

**4) కన్నడ రచనలు**

1. వేమన-ఎరడు అధ్యయనగళు, 1993, కర్ణాటక రెడ్డి జనసంఘ ప్రచురణ, బెంగుళూరు.
2. విశ్వనాథ సత్యనారాయణ, 1995, కర్ణాటక సాహిత్య అకాడమీ ప్రచురణ, బెంగుళూరు.
3. హిమపద్ గోపాలస్వామి (సం.) 1997, హిమపద్ గోపాలస్వామి టెంపుల్ ట్రస్ట్ ప్రచురణ, గుండ్లుపేట, మైసూరు జిల్లా.

**పరిశోధన**

1. తెలుగు, ఇంగ్లీషు, కన్నడ భాషలో సుమారు 100 పరిశోధన పత్రాల రచన, సమర్పణ. ఒక్క "భారతి" సాహిత్య పత్రికలోనే 40 వ్యాసాలవరకు ప్రచురింపబడ్డాయి.
2. వీరి పర్యవేక్షణలో 15 మందికి పిహెచ్.డి. డిగ్రీలు, 25 మందికి ఎం.ఫిల్. డిగ్రీలు వచ్చాయి.
3. 1997-1998 యు.జి.సి. మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టుగా "పల్నాటి వీరగాథాచక్రం-సామాజిక సాంస్కృతిక అధ్యయనం" అనే అంశాన్ని గురించి పరిశోధన చేశారు.
4. 1998-2000 యు.జి.సి.ఎమెరిటస్ ప్రొఫెసర్గా "కాటమరాజు కథాచక్రం-సామాజిక సాంస్కృతిక అధ్యయనం" అనే అంశాన్ని గురించి పరిశోధన చేశారు.
5. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలోని అనేక ప్రాంతాలలో పర్యటించి, సాహిత్యోపన్యాసాలు చేశారు.

**పురస్కారాలు**

ఆచార్య తంగిరాల వారు సాహిత్య జీవితంలో ఎన్నో పురస్కారాలను పొందారు. అవి మచ్చుకు కొన్ని -

1. శ్రీ ఎన్.టి. రామారావుగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండగా 1987లో "ఉగాది పురస్కారం".
2. శ్రీ బెజవాడ గోపాసరెడ్డిగారిచే "కవిత్రయ పురస్కారం", నెల్లూరు, 1998.
3. విజయవాడ సిద్ధార్థ కళాపీఠంవారిచే "సాహిత్య పురస్కారం", 23-9-2000.
4. డా. ఆవంత్స సోమసుందర్ సాహిత్య పురస్కారం, పిఠాపురం, 18-11-2001.
5. ద్రావిడ విశ్వవిద్యాలయంవారిచే సాహిత్య పురస్కారం, కుప్పం, మార్చి, 2006.
6. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖరరెడ్డిగారిచే "ఉగాది పురస్కారం", బెంగుళూరు, 3-4-2006.
7. ఆంధ్రప్రదేశ్ అధికారభాషాసంఘంవారిచే "తెలుగు భాషా పురస్కారం", బెంగుళూరు, 4-11-2007.
8. యోగివేమన విశ్వవిద్యాలయంవారిచే "సి.పి.బ్రౌన్ పురస్కారం", కడప, 10-11-2007.
9. కీ.శే. దేవరకొండ బాగంగాధర తిలక్ స్మారక సాహిత్య పురస్కారం, హైదరాబాద్, 27-1-2008.
10. కీ.శే. పెద్దిభొట్ల బ్రహ్మయ్య స్మారక రసధుని సాహితీ పురస్కారం, పాలకొల్లు, 29-2-2008.
11. తెలుగు విజ్ఞాన సమితి వారిచే శ్రీకృష్ణదేవరాయ కళాపురస్కారం (ఉగాది పురస్కారం), 25-4-2008.
12. డా. జి.యస్వీ. ప్రసాద్గారి ఉగాది పురస్కారం, 6-4-2011, శ్రీ నన్నయ భట్టారక పీఠము, తణుకు.
13. ఆచార్య ఆర్వీయస్. సుందరంగారిచే "సౌశీల్య పురస్కారం", మద్రాసు విశ్వవిద్యాయం, చెన్నై, 24-5-2012.

14. "పాల్కురికి సోమనాథ పురస్కారం", పాలకుర్తి, వరంగల్లు జిల్లా, 24-6-2012.
15. ఆచార్య జి.యస్. మోహన్‌గారిచే "డా.చిలుకూరి నారాయణరావు పురస్కారం", మద్రాసు విశ్వవిద్యాయం, చెన్నై, 14-9-2014.
16. "సృజన సాహిత్య పురస్కారం" అద్దంకిలోని సృజన సాహిత్య సంస్థచే "శ్రీ నీలంరాజు నరసింహారావు-శ్రీమతి శకుంతలమ్మ దంపతుల పురస్కారం" (2014వ సంవత్సరానికి) 11 సెప్టెంబరు 2016, బెంగుళూరు.
17. "ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 171వ వర్ధంతి పురస్కారం", "రేనాటి సూర్యచంద్రలు స్మారక సమితి" అధ్యక్షులు శ్రీ పోచా బ్రహ్మానందరెడ్డిగారిచే ఘనసన్మానం (రూ.50,000-00 నగదు పారితోషికం), నంద్యాల 22-2-2018.
18. వీరి బిరుదు: "వీరగాథ సవరాల జిమ్మడు" (పల్నాటి యుద్ధంలో అలరాజు అధిరోహించే గుఱ్ఱంపేరు "సవరాల జిమ్మడు") - "రసజ్ఞ రాజశేఖరుడు"

**కవిమిత్రుల ప్రశంసలు-గురుదేవుల ఆశీస్సు:-**

**"విద్వత్కవి తంగిరాల"- డా. గుంటూరు శేషేంద్రశర్మగారు**

"క్రోధములేని సాధువు, అకుంఠిత నైతికశీలశాలియున్,
ఆధునికాంధ్రవాఙ్మయ మహార్ణవ నౌక, కవిత్వమాధురీ
శీధుపిపాసి, మిత్రజనసింధు శరద్వరపౌర్ణమాసియున్,
సౌధములేని రాజునకు సాంద్ర నమస్సు తంగిరాలకున్. "

"సాయంకాల శశాంకరేఖ, మధుమాసాయాత చూతాంకుర
చ్ఛాయాపాయి కిశోర కోకిలము, విశ్వాకాశ కోశాంతర
ప్రేయోవాయు సుపర్ణ బిందువు, వచః పీయూష యోషిత్ కృపా
శ్రేయోజన్ముని, 'తంగిరాల సఖునిం బ్రేమింతు, శేషేంద్రుడన్! "

**జానపదము – జ్ఞానపథము**

**సప్తపది:** "దాని వాక్కుచేఁ దెల్పెడి తత్త్వమెదియొ
అనుభవమునకుఁ దుదిహద్దటండ్రు బుధు
'తంగిరాల' సతీర్థ్యుఁ డుద్దామ యశుఁడు
జానపదవాఙ్మయాంభోధి సలి(సార) మ్లై
పుడిసిలించు నగస్త్యుఁ డద్భుత వచస్వి
'జ్ఞానభారతి' కిన్ జతురాననుండు
కన్నడము – తెల్గు సంధాన కారకుండు!" - **డా. మల్లెల గురవయ్య**

"వీరగాథాలను గుఱించి ఈ ఆంధ్రదేశములో నీవొక్కనివే ప్రసంగింపగలవు!"- **శ్రీ దిగుమర్తి సీతారామస్వామిగారు**

"తంగిరాల వెంకట సుబ్బారావు పదిపన్నెండు డాక్టరేట్ పట్టాలకు సరిపడా విషయసేకరణ చేశారు. కాలికి బలపం కట్టుకొని దేశమంతా తిరిగారు. చేతివ్రేళ్ళు అరిగేదాకా కలానికి పనిపెట్టారు.... ఆ తర్వాత వర్గీకరణకు పూనుకొని కృతకృత్యులయ్యారు. తదుపరి వివరణాత్మకమైన రచనలోనూ సాఫల్యం పొందారు." -**ప్రొ॥ కె.వి.రమణారెడ్డి** (భారతి, జూన్ 1988)

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

**మా సుబ్బన్నబావ**

"మధురకవి" - "సరసకవి" - "సారకవితాభిరామ" - "కవిసుధాకర" - కీ.శే. దుగ్గిరాల రామారావుగారు తంగిరాలవారిని గురించి "మా సుబ్బన్నబావ" అనే పేరుతో 50 పద్యాలు వ్రాశారు. ఇవి "చైతన్యకవిత"లో మొదట ప్రచురితమయ్యాయి. తరువాత దుగ్గిరాలవారు ప్రకటించిన "సుమనోభిరామము" (2005) అనే పుస్తకంలో వచ్చాయి. వాటిలోనుండి మూడు పద్యాలు-

చ. "పలుకులదేవి సేవను పండిన శీర్షము, దబ్బపండుతోఁ
గలఁబడు మేను, కాశసువికాసము వాసము మీసకట్టు, మ
ల్లెలు విరఁబూయు లేనగవు రేకలు, 'సుబ్బనబావ' పండు వె
న్నెల దిగజారు మేరుధరణీధర శృంగము భంగిఁ గన్పడున్. "

సీ. 'చైతన్యకవిత'కు సంపాదకుండు, సద్గ్రంథ సంతతికి ముద్రాపకుండు,
అనుకూలురగు బిడ్డనుగన్న జనకుండు, ఖ్యాతిగన్నట్టి అధ్యాపకుండు,
వలచి చేకొను 'శకుంతల'కు దుష్యంతుండు, పరిణతిఁగన్నట్టి పండితుండు,
'సోమయాజులు'కుఁగూర్చు సహోదరుఁడు, తంగిరాలాబ్ధి తరుణ సారంగధరుఁడు
తే. భావబంధుర మధుర సంభాషణుండు,
ముచ్చటంగొల్పు వినయ విభూషణుండు
జానపద సాహితీ విశేషము తావు,
సుగుణముల ప్రోవు, వేంకట సుబ్బరావు!

సీ. అభ్యుదయ కవులం దధికుండు 'బాలగంగాధర తిలకు' సంగాతకాఁడు,
అభినవ పెద్దన్న యనఁదగు 'గుంటూరు శేషేంద్రశర్మ' మెచ్చిన బుధుండు,
'బుల్లా'కులాబ్ధి జాబిల్లి 'సుబ్బారావు' ప్రాణమ్ము ప్రాణమైనట్టి సఖుఁడు,
'దళవాయి' పారిజాతమ్ము 'కృష్ణస్వామి ఆదికేశవు' వీరాభిమాని,
తే. దొరకవివరుఁడు 'మల్లె గురవయ'కవి
విమల కృతికన్యఁ జేకొన్న పెండ్లికొడుకు,
ధన్యజీవి, మా 'ఆచార్య తంగిరాల'
వర్ధిలునుగాత నూరు సంవత్సరాలు!

- కీ.శే. దుగ్గిరాల రామారావుగారు

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# ಬದಲಾಗುತ್ತಿರುವ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಮಹಿಳೆಯರ ವೈವಾಹಿಕ ಸ್ಥಾನಮಾನ: ಸಮಾಜಶಾಸ್ತ್ರೀಯ ಅಧ್ಯಯನ

***ಆಶಾ ಎನ್. ಮತ್ತು **ಡಾ. ಎಂ. ಗುರುಲಿಂಗಯ್ಯ**

ವಿವಾಹವು ಮಾನವನ ಜೀವನದ ಅವಿಭಾಜ್ಯ ಅಂಗ. ಆಶ್ರಮ ವ್ಯವಸ್ಥೆಯ ಎರಡನೇ ಹಂತವೇ ವಿವಾಹ. ಸಂತಾನಾಪೇಕ್ಷೆಯುಳ್ಳ ಗಂಡು–ಹೆಣ್ಣುಗಳ ನಡುವೆ ಏರ್ಪಟ್ಟ ನಂಟನ್ನು ವಿವಾಹ ಎಂದು ಕರೆಯುತ್ತಾರೆ. ಇದು ಲೈಂಗಿಕ ಜೀವನ ನಡೆಸಲು ಮಾನವನಿಗೆ ನೀಡಲಾಗಿರುವ ಪರವಾನಿಗಿಯಾಗಿದೆ. ವೆಸ್ಟರ್ ಮಾರ್ಕ್‌ರವರು ತನ್ನ ‘ಹಿಸ್ಟರಿ ಆಫ್ ಹ್ಯೂಮನ್ ಮ್ಯಾರೇಜ್’ ಎಂಬ ಕೃತಿಯಲ್ಲಿ ತಿಳಿಸಿರುವಂತೆ ಪ್ರಜೋತ್ಪಾದನೆಯ ಕ್ರಿಯೆಯಾದ ಶಿಶುವಿನ ಜನನದವರೆಗೆ ಮಾತ್ರ ಮುಂದುವರೆಯದೆ ಅನಂತರವೂ ದೀರ್ಘವಾಗಿ ಮುಂದುವರೆಯುವ ಗಂಡು–ಹೆಣ್ಣುಗಳ ನಡುವಿನ ಸಂಬಂಧಕ್ಕೆ ವಿವಾಹ ಎಂದು ಕರೆಯುತ್ತಾರೆ. ಹೆಣ್ಣಿನ ಜೀವನದಲ್ಲಂತೂ ಇದು ಒಂದು ಮುಖ್ಯವಾದ ಜವಾಬ್ದಾರಿಯುತ ಹಂತ. ಒಂಭತ್ತು ತಿಂಗಳು ಮಗುವನ್ನು ಗರ್ಭದಲ್ಲಿ ಇಟ್ಟುಕೊಂಡು ಹೆತ್ತು ಸಾಕಿ ಸಲಹುವ ಜವಾಬ್ದಾರಿಯು ಪುರುಷರಿಂತ ಅಧಿಕ ಸ್ತ್ರೀಯ ಮೇಲಿರುತ್ತದೆ. ಬುಡಕಟ್ಟು ವಿವಾಹಗಳಲ್ಲಿ ವಿವಿಧ ರೀತಿಯ ಆಚರಣೆಗಳು ವಿಧಿ–ವಿಧಾನಗಳು ಕಂಡುಬರುತ್ತವೆ. ಒಂದು ಸಮುದಾಯದ ಆಚರಣೆಗಳು ಇನ್ನೊಂದು ಸಮುದಾಯದ ಆಚರಣೆಗಳಿಗಿಂತ ಸಂಪೂರ್ಣ ಭಿನ್ನವಾಗಿವೆ. ಇತ್ತೀಚಿನ ದಿನಗಳಲ್ಲಿ ಆಧುನಿಕತೆಯ ಪ್ರಭಾವದಿಂದಾಗಿ ವಿವಾಹದ ವಿಧಿ–ವಿಧಾನಗಳಲ್ಲಿ ರೀತಿ–ನೀತಿ, ನಿರ್ಬಂಧ ಹಾಗೂ ಪ್ರಕಾರಗಳಲ್ಲಿಯೂ ಸಹ ಹಲವಾರು ಬದಲಾವಣೆಗಳಾಗಿವೆ.

ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಸಮುದಾಯವು ಒಂದು ಅಲೆಮಾರಿ ಬುಡಕಟ್ಟು ಸಮುದಾಯವಾಗಿದ್ದು ಇವರಿಗೆ ಸಾವಿರಾರು ವರ್ಷಗಳ ಇತಿಹಾಸವಿದೆ. ಹಿಂದೆ ಅರಣ್ಯಗಳಲ್ಲಿ ಬೇಟೆಯಾಡಿ ಹಕ್ಕಿಗಳನ್ನು ಹಿಡಿದು ಮಾರಿ ಅದರಿಂದ ಬಂದ ಆದಾಯದಲ್ಲಿ ಜೀವನ ನಿರ್ವಹಣೆ ಮಾಡುತ್ತಿದ್ದರು. ಹಾಗಾಗಿ ಇವರಿಗೆ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿಯರು ಎಂಬ ಹೆಸರು ಬಂದಿದೆ. ಮಹಿಳೆಯರು ಮತ್ತು ಪುರುಷರಿಬ್ಬರೂ ಅರಣ್ಯಗಳಲ್ಲಿ ಅಲೆದು ಸಸ್ಯಜನ್ಯ ಮತ್ತು ಪ್ರಾಣಿಜನ್ಯ ಉತ್ಪನ್ನಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಿ ಮಾರಾಟ ಮಾಡಿ ಜೀವನ ನಿರ್ವಹಣೆ ಮಾಡುವುದು ಅನಿವಾರ್ಯವಾಗಿತ್ತು. ಆದರೆ ಸರ್ಕಾರದ ಅನೇಕ ಕಾಯ್ದೆ ಕಾನೂನುಗಳ ಪರಿಣಾಮವಾಗಿ ಇಂದು ಬೇಟೆಯನ್ನು ಮತ್ತು ಗಿಡಮೂಲಿಕಾ ಸಂಗ್ರಹಣೆಯನ್ನು ಹೆಚ್ಚಿನವರು ಕೈ ಬಿಟ್ಟಿದ್ದು ಪ್ಲಾಸ್ಟಿಕ್ ಹೂವಿನ ಹಾರ, ಮಣಿಸರ, ರುದ್ರಾಕ್ಷಿ, ಹವಳ, ವಿವಿಧ ಹರಳುಗಳು, ದೃಷ್ಟಿಗೊಂಬೆ, ಹೂಕುಂಡ, ಪ್ಲಾಸ್ಟಿಕ್, ಅಲಂಕಾರಿಕ ವಸ್ತುಗಳನ್ನು ತಯಾರಿಸಿ ಮಾರಾಟ ಮಾಡಿ ಜೀವನವನ್ನು ಸಾಗಿಸುತ್ತಿದ್ದಾಳೆ. ಹಕ್ಕಿಪಿಕ್ಕಿಯರ ಮೂಲ ರಾಜಸ್ಥಾನದ ಬಾಗ್ರಾ ಎಂಬ ಪ್ರದೇಶ. ಹಾಗಾಗಿ ಇವರು ತಮ್ಮನ್ನು ‘ವಾಗ್ರಿ’ ಜನ ಎಂದು ಕರೆದುಕೊಳ್ಳುತ್ತಾರೆ. ಇವರ ಮಾತೃಭಾಷೆ ವಾಘ್ರಿ ಬೋಲಿ ಆಗಿದೆ. ಇವರನ್ನು ಹಕ್ಕಿಪಿಕ್ಕಿಯರು, ಮೇಲು ಶಿಕಾರಿಗಳು, ಹರಣ ಶಿಕಾರಿಗಳು, ವಾಗ್ರಿ ಜನ, ಪಾರ್ಥಸ್, ಪಾನೆಸ್, ಪಾರ್ದಾಸ್ ಮುಂತಾದ

* ಸಂಶೋಧಕರು, ಸ್ನಾತಕೊತ್ತರ ಸಮಾಜಶಾಸ್ತ್ರ ಅಧ್ಯಯನ ಮತ್ತು ಸಂಶೋಧನಾ ವಿಭಾಗ, ಕುವೆಂಪು ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಜ್ಞಾನ ಸಹ್ಯಾದ್ರಿ, ಶಂಕರಘಟ್ಟ–577451. E-mail : poorneshasha@gmail.com

** ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸ್ನಾತಕೊತ್ತರ ಸಮಾಜಶಾಸ್ತ್ರ ಅಧ್ಯಯನ ಮತ್ತು ಸಂಶೋಧನಾ ವಿಭಾಗ, ಕುವೆಂಪು ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಜ್ಞಾನ ಸಹ್ಯಾದ್ರಿ, ಶಂಕರಘಟ್ಟ–577451

ಹೆಸರುಗಳಿಂದ ಕರೆಯುತ್ತಾರೆ (ನಾಯಕ, ಡಿ.ಬಿ., 2000:182). ಕರ್ನಾಟಕದಲ್ಲಿ ಇವರ ಜನಸಂಖ್ಯೆಯು ಇಂದಿಗೂ ನಿಖರವಾಗಿಲ್ಲ. ಇವರು ಅಲೆಮಾರಿಗಳಾಗಿದ್ದು ಒಂದೆಡೆಯಿಂದ ಇನ್ನೊಂದೆಡೆಗೆ ಸಂಚರಿಸುತ್ತಿರುವುದರಿಂದ ಇವರ ಜನಗಣತಿಯು ಇಂದಿಗೂ ಸವಾಲಾಗಿಯೇ ಪರಿಣಮಿಸಿದೆ. ಕರ್ನಾಟಕದಲ್ಲಿ ಇವರ ಜನಸಂಖ್ಯೆ ಸುಮಾರು ಹತ್ತರಿಂದ ಹದಿನಾಲ್ಕು ಸಾವಿರದವರೆಗೆ ಇರಬಹುದು ಎಂದು ಅಂದಾಜಿಸಲಾಗಿದೆ (ಕುಮುದ ವಿ. ಸುಶೀಲಪ್ಪ, 2004 :7). ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಬುಡಕಟ್ಟಿನಲ್ಲಿ ಮಹಿಳೆಯರಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ಕನ್ಯತ್ವ, ಋತುಮತಿ, ಸೀಮಂತ, ಹೆರಿಗೆ, ಬಂಧುತ್ವ, ವಿವಾಹ, ವಿವಾಹ ವಿಚ್ಛೇದನ, ಸಂಪ್ರದಾಯಗಳಲ್ಲಿ ಹಲವು ನಿರ್ಬಂಧಗಳಿವೆ. ಆದರೆ ಇತ್ತೀಚಿನ ದಿನಗಳಲ್ಲಿ ಇವರ ಸಂಪ್ರದಾಯಗಳು, ಸಂಸ್ಕೃತಿಯಲ್ಲಿ ಹಲವಾರು ಬದಲಾವಣೆಗಳಾಗಿದ್ದು ಈ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಸಮಾಜಿಕ ನೆಲೆಯಲ್ಲಿ ಬದಲಾವಣೆಗೆ ಕಾರಣೀಭೂತವಾದ ಅಂಶಗಳನ್ನು ವಿಶ್ಲೇಷಿಸುವ ಪ್ರಯತ್ನವನ್ನು ಪ್ರಸ್ತುತ ಅಧ್ಯಯನದಲ್ಲಿ ಮಾಡಲಾಗಿದೆ.

**ಅಧ್ಯಯನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದ ಸಾಹಿತ್ಯ ಪರಾಮರ್ಶನ**

**ಕುಮುದ ಬಿ. ಸುಶೀಲಪ್ಪ, 2004, ಹಕ್ಕಿಪಿಕ್ಕಿಯರು,** ಕುವೆಂಪು ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಕನ್ನಡ ಭಾರತಿ ವಿಭಾಗದಿಂದ ಪ್ರಕಟಿತವಾದ ಈ ಕೃತಿಯು ಹಕಿಪಿಕ್ಕಿಯರ ಹಿನ್ನೆಲೆ, ಪಂಗಡಗಳು/ಗೋತ್ರಗಳು, ಮಹಿಳೆಯರ ಸ್ಥಾನಮಾನ, ಸಾಮಾಜಿಕ ವ್ಯವಸ್ಥೆ, ಸಂಪ್ರದಾಯಗಳು–ಆಚರಣೆಗಳು ಹಾಗೂ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿಯರಲ್ಲಾದ ಸ್ಥಿತ್ಯಂತರಗಳು ಹೀಗೆ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಬುಡಕಟ್ಟು ಸಂಸ್ಕೃತಿಯ ಅಮೂಲ್ಯ ವಿಚಾರಗಳನ್ನು ಈ ಕೃತಿಯಲ್ಲಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ.

**ನಾಯಕ ಡಿ. ಬಿ., 2000, ಹಕ್ಕಿಪಿಕ್ಕಿಯರು, ಲಕ್ಕಪ್ಪಗೌಡ ಹೆಚ್. ಜೆ., (ಸಂ), ಕರ್ನಾಟಕದ ಬುಡಕಟ್ಟುಗಳು,** ಕರ್ನಾಟಕ ಜಾನಪದ ಮತ್ತು ಯಕ್ಷಗಾನ ಅಕಾಡೆಮಿ ಅಡಿಯಲ್ಲಿ ಪ್ರಕಟಪಡಿಸಿರುವ ಈ ಸಂಪುಟದಲ್ಲಿ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಬುಡಕಟ್ಟಿನ ಸಮಗ್ರವಾದ ಮಾಹಿತಿಯನ್ನು ನೀಡಲಾಗಿದೆ. ಹಾಗೆಯೇ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಬುಡಕಟ್ಟಿನ ಐತಿಹಾಸಿಕ ಹಿನ್ನೆಲೆ, ಮೂಲ, ಪುರಾಣಗಳು, ಜನಪದ ಕಲೆಗಳು, ಸಂಪ್ರದಾಯಗಳು–ಆಚರಣೆಗಳು, ಧಾರ್ಮಿಕ ವಿಧಿ–ವಿಧಾನಗಳು ಹೀಗೆ ಮುಂತಾದ ವಿಚಾರಗಳನ್ನು ಇಲ್ಲಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ.

**ಅಧ್ಯಯನದ ಪ್ರಾಮುಖ್ಯತೆ**

ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಬುಡಕಟ್ಟು ಸಮುದಾಯದ ಬಗ್ಗೆ ಈಗಾಗಲೇ ಹಲವು ಅಧ್ಯಯನಗಳು ನಡೆದಿದ್ದರೂ ಸಹ ಬುಡಕಟ್ಟು ಮಹಿಳೆಯರನ್ನು ಕುರಿತಂತೆ ಇದುವರೆಗೂ ಅಷ್ಟಾಗಿ ಅಧ್ಯಯನಗಳು ಕಂಡುಬಂದಿಲ್ಲ. ಬುಡಕಟ್ಟು ಮಹಿಳೆಯರ ಪರಂಪರೆ, ಅವರಿಗೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ಕನ್ಯತ್ವ, ಋತುಮತಿ, ಸೀಮಂತ, ಹೆರಿಗೆ, ಬಂಧುತ್ವ, ವಿವಾಹ, ವಿವಾಹ ವಿಚ್ಛೇದನ ಇವುಗಳ ಬಗ್ಗೆ ತಿಳಿದುಕೊಳ್ಳುವುದು ಮತ್ತು ಆಧುನಿಕತೆಯ ಪ್ರಭಾವದಿಂದಾಗಿ ಇವುಗಳಲ್ಲಾದ ಬದಲಾವಣೆಯನ್ನು ಅಧ್ಯಯನ ಮಾಡುವುದು ಅನಿವಾರ್ಯವಾಗಿದ್ದು ಈ ದೃಷ್ಟಿಯಿಂದ ಪ್ರಸ್ತುತ ಅಧ್ಯಯನವು ಮಹತ್ವವನ್ನು ಪಡೆದುಕೊಂಡಿದೆ.

**ಅಧ್ಯಯನದ ಉದ್ದೇಶಗಳು**

ಶಿವಮೊಗ್ಗ ಜಿಲ್ಲೆಯ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಬುಡಕಟ್ಟು ಮಹಿಳೆಯರ ವೈವಾಹಿಕ ಜೀವನ ಮತ್ತು ಬದಲಾವಣೆಯನ್ನು ತಿಳಿಯುವುದು ಪ್ರಸ್ತುತ ಅಧ್ಯಯನದ ಉದ್ದೇಶವಾಗಿದೆ.

**ಅಧ್ಯಯನದ ಜನಸಂಖ್ಯೆ ಮತ್ತು ಮಾದರಿ**

ಪ್ರಸ್ತುತ ಸಂಶೋಧನಾ ಅಧ್ಯಯನವು ಶಿವಮೊಗ್ಗ ಜಿಲ್ಲೆಯಲ್ಲಿ ವಾಸಿಸುವ 340 ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಮಹಿಳೆಯರನ್ನು ಅಧ್ಯಯನಕ್ಕೆ ಒಳಪಡಿಸಲಾಗಿದೆ. 340 ಕುಟುಂಬಗಳನ್ನು ಭೇಟಿ ಮಾಡಿ ಪ್ರತಿ ಕುಟುಂಬಕ್ಕೆ ಒಬ್ಬರು ಮಹಿಳೆಯಂತೆ **ಸರಳ ಯಾದೃಚ್ಛಿಕ ಮಾದರಿಯ** ಮೂಲಕ ಆಯ್ದು 340 ಮಹಿಳೆಯರನ್ನು ಅಧ್ಯಯನಕ್ಕೆ ಒಳಪಡಿಸಲಾಗಿದೆ. ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಕುಟುಂಬಗಳಿಗೆ ನೇರವಾಗಿ ಭೇಟಿ ನೀಡಿ ಅಲ್ಲಿನ ಮಹಿಳೆಯರನ್ನು ಸಂಪರ್ಕಿಸಿ, ಸಂದರ್ಶಿಸಿ, ಸೂಕ್ಷ್ಮವಾಗಿ ಅವಲೋಕಿಸಿ ಮಾಹಿತಿಯನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

**ಸಂಶೋಧನಾ ವಿಧಾನ ಮತ್ತು ತಂತ್ರಗಳು**

**ಪ್ರಾಥಮಿಕ ಆಕರಗಳು:** ಪ್ರಾಥಮಿಕ ಆಕರಗಳ ಮೂಲಕ ಸಂದರ್ಶನ ಅನುಸೂಚಿಯನ್ನು ಬಳಸಿಕೊಂಡು ಆಯ್ಕೆ ಮಾಡಿಕೊಂಡು 340 ಜನ ಮಹಿಳೆಯರನ್ನು ವೈಯಕ್ತಿಕವಾಗಿ ಸಂದರ್ಶಿಸಿ ಮಾಹಿತಿಯನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಈ ಅಧ್ಯಯನಕ್ಕೆ ಕ್ಯಾಮೆರಾ, ಟೇಪ್ ರೆಕಾರ್ಡರ್, ಮೊಬೈಲ್ ಮುಂತಾದ ಸಲಕರಣೆಗಳನ್ನು ಬಳಸಿಕೊಳ್ಳಲಾಗಿದೆ. **ಮಾಧ್ಯಮಿಕ ಆಕರಗಳು** : ಪ್ರಸ್ತುತ ಅಧ್ಯಯನಕ್ಕೆ ಮಾಧ್ಯಮಿಕ ಆಕರಗಳ ಮೂಲಕ ಮಾಹಿತಿಯನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಇದರಲ್ಲಿ ಮುಖ್ಯವಾಗಿ ಸಂಶೋಧನಾ ಸಾರಲೇಖ, ವಿಷಯ ವಿಶ್ವಕೋಶ, ಸಮೀಕ್ಷಾ ಗ್ರಂಥಗಳು, ಪತ್ರಿಕೆಗಳು, ಜನಗಣತಿ ವರದಿ, ಸರ್ಕಾರಿ ಸಮೀಕ್ಷೆಗಳಿಂದ ಮಾಹಿತಿಯನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ.

**ಅಧ್ಯಯನದ ಇತಿಮಿತಿಗಳು**

- ಈ ಅಧ್ಯಯನವನ್ನು ಕಾಲ ಮತ್ತು ಹಣಕಾಸಿನ ಮಿತಿಯಿಂದ ಕೇವಲ ಶಿವಮೊಗ್ಗ ಜಿಲ್ಲೆಗೆ ಮಾತ್ರ ಮಿತಿಗೊಳಿಸಿದೆ.

- ಮಾಹಿತಿಗಾಗಿ ಶಿವಮೊಗ್ಗ ಜಿಲ್ಲೆಯ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಅಲೆಮಾರಿ ಬುಡಕಟ್ಟು ಮಹಿಳೆಯರ ವೈವಾಹಿಕ ಜೀವನವನ್ನು ಮಾತ್ರ ಅಧ್ಯಯನಕ್ಕೊಳಪಡಿಸಲಾಗಿದೆ.

**ಋತುಮತಿ**

ಇದನ್ನು ಹಕ್ಕಿಪಿಕ್ಕಿಯರು ಪಹಿಲೋಟಿ ಎಂದು ಕರೆಯುತ್ತಾರೆ. ಹಿಂದಿನ ದಿನಗಳಲ್ಲಿ ಋತುಮತಿಯಾದ ಹೆಣ್ಣು ಮಕ್ಕಳನ್ನು ಹಟ್ಟಿಯಿಂದ ದೂರದಲ್ಲಿ ಒಂದು ಪ್ರತ್ಯೇಕ ಗುಡಿಸಲನ್ನು ಹಾಕಿ, ಸೂತಕ ಕಳೆಯುವವರೆಗೂ ಆಕೆಯನ್ನು ಅಲ್ಲಿಯೇ ಬಿಡಲಾಗುತ್ತಿತ್ತು. ಐದನೇ ದಿನಕ್ಕೆ ಸೂತಕ ಕಳೆದುಕೊಳ್ಳಲಾಗುತ್ತದೆ. ಹುಡುಗಿಯ ಕೈಯಿಂದ ದೇವರಿಗೆ ಪೂಜೆ ಸಲ್ಲಿಸಿ ಆಕೆಯನ್ನು ಕೂಡಿಸಿ ಐದು ಜನ ಮುತ್ತೈದೆಯರು ಆಕೆಗೆ ಉಡಿ ತುಂಬಿ ಹರಸಿ ಹಾರೈಸುತ್ತಾರೆ. ಜೊತೆಗೆ ಐದನೇ ದಿನದಿಂದ ಹನ್ನೊಂದನೇ ದಿನದವರೆಗೂ ಅರಿಶಿಣದ ನೀರನ್ನು ಕಡ್ಡಾಯವಾಗಿ ಆಕೆಗೆ ಹಾಕುತ್ತಾರೆ. ಆದರೆ ಇತ್ತೀಚಿನ ದಿನಗಳಲ್ಲಿ ಈ ಆಚರಣೆ ಇಲ್ಲ. ಬದಲಿಗೆ ಮೈನೆರೆದ ಹುಡುಗಿಗೆ ಐದು ಜನ ಮುತ್ತೈದೆಯರನ್ನು ಕರೆಯಿಸಿ ಕೈಕಾಲುಗಳಿಗೆ ಅರಿಶಿಣ ಹಚ್ಚಿ ಸ್ನಾನ ಮಾಡಿಸುತ್ತಾರೆ. ಆಕೆಯನ್ನು ಕೂರಿಸಿದ ಪ್ರತ್ಯೇಕ ಗುಡಿಸಲನ್ನು ಪರದೆಯಿಂದ ಮರೆ ಮಾಡಲಾಗುತ್ತದೆ. ಕಾರಣ ಯಾವುದೇ ದುಷ್ಟಶಕ್ತಿಗಳು ಅವಳಿಗೆ ತಾಕದಿರಲಿ ಎಂದು. ಜೊತೆಗೆ ಹಳೆ ಚಪ್ಪಲಿ ಅಥವಾ ಕತ್ತಿಯನ್ನು ಬಾಗಿಲಿಗೆ ಅಡ್ಡಲಾಗಿ ಇಡಲಾಗುತ್ತದೆ. ಮೈನೆರೆದ ಹುಡುಗಿ ಮಲಗುವ ಹಾಸಿಗೆಯ ಕೆಳಗೆ ಕಬ್ಬಿಣದ ವಸ್ತುವನ್ನು ಇಡಲಾಗುತ್ತದೆ.

**ಮಾಹಿತಿದಾರರ ವೈವಾಹಿಕ ಸ್ಥಾನಮಾನದ ವಿವರ**

| ವೈವಾಹಿಕ ಸ್ಥಾನಮಾನ | ಆವೃತ್ತಿ | ಶೇಕಡವಾರು |
|---|---|---|
| ವಿವಾಹಿತೆ | 292 | 85.88 |
| ಅವಿವಾಹಿತೆ (ಬ್ರಹ್ಮಕುಮಾರಿ) | 23 | 06.76 |
| ವಿಧವೆ | 08 | 02.36 |
| ಪರಿತ್ಯಜಿತೆ | 17 | 05.00 |
| **ಒಟ್ಟು** | **340** | **100.00** |

ಈ ಮೇಲಿನ ಕೋಷ್ಟಕದಲ್ಲಿ ತಿಳಿದುಬರುವಂತೆ ಸಂದರ್ಶಿತ 340 ಮಾಹಿತಿದಾರರಲ್ಲಿ ಶೇಕಡ 85.88ರಷ್ಟು ವಿವಾಹಿತೆಯರಾಗಿದ್ದು, ಶೇಕಡ 6.76ರಷ್ಟು ಅವಿವಾಹಿತೆಯರಾಗಿದ್ದಾರೆ. ಶೇಕಡ 5ರಷ್ಟು ಪರಿತ್ಯಜಿತೆಯರು ಹಾಗೂ ಶೇಕಡ 2.36ರಷ್ಟು ವಿಧವೆಯರಿರುವುದು ಕಂಡುಬಂದಿದೆ. ಇಲ್ಲಿ ಅತಿ ಹೆಚ್ಚಿನದಾಗಿ 292ರಷ್ಟು ವಿವಾಹಿತೆಯರಿರುವುದು

ಕಂಡುಬಂದಿದ್ದು, ಅವಿವಾಹಿತೆಯರು 23ರಷ್ಟಿದ್ದು, ಇವರು ಬ್ರಹ್ಮಕುಮಾರಿ ಸಂಘಟನೆಗೆ ಸೇರಿಕೊಂಡಿದ್ದು, ವಿವಾಹವಾಗದೇ ಹಾಗೆಯೇ ಉಳಿದಿದ್ದಾರೆ. ಹಕ್ಕಿಪಿಕ್ಕಿಯರಲ್ಲಿ ವಿವಾಹದ ವಿಚಾರದಲ್ಲಿ ಹೆಣ್ಣು ಮಕ್ಕಳಿಗೆ ಯಾವುದೇ ನಿರ್ಬಂಧಗಳಿಲ್ಲ. ಆಕೆ ಬಯಸಿದರೆ ವಿವಾಹವಾಗಬಹುದು ಇಲ್ಲದಿದ್ದರೆ ಹಾಗೆಯೇ ಉಳಿಯಬಹುದು. ಹಿಂದೆ ಬಾಲ್ಯ ವಿವಾಹ ಇವರಲ್ಲಿ ಹೆಚ್ಚಾಗಿತ್ತು. ಇತ್ತೀಚಿನ ದಿನಗಳಲ್ಲಿ ಸರ್ಕಾರದ ಕಾಯಿದೆ, ಕಾನೂನುಗಳ ಪರಿಣಾಮವಾಗಿ ಬಾಲ್ಯ ವಿವಾಹವು ಕಡಿಮೆಯಾಗಿದೆ.

**ವಿವಾಹದ ನಿರ್ಬಂಧಗಳು**

ತಮ್ಮ ಬೆಡಗಿಗಿಂತ ಭಿನ್ನವಾದ ಬೆಡಗಿನ ಹೆಣ್ಣು ಮಗಳನ್ನು ಮಾತ್ರ ವಿವಾಹವಾಗಲು ವರನಿಗೆ ಅವಕಾಶವಿತ್ತು. ಸ್ವಗೋತ್ರ ವಿವಾಹ ಇವರಲ್ಲಿ ಇಂದಿಗೂ ಕಡ್ಡಾಯವಾಗಿ ನಿಷೇಧಿಸಲ್ಪಟ್ಟಿದೆ. ಇವರಲ್ಲಿ ಕಾಳಿವಾಳೋ, ಮೇವಾಡೋ, ಪವಾರ್ ಮತ್ತು ಗುಜರಾತ್ರ್ಯೋ ಎಂಬ ನಾಲ್ಕು ಬೆಡಗುಗಳಿದ್ದು ಕ್ರಮವಾಗಿ ಅಗತ್ಯ ಬೆಡಗಿನ ಹುಡುಗಿಯನ್ನು ವಿವಾಹವಾಗಲು ಅವಕಾಶವಿದೆ. ಆದರೆ ಗುಜರಾತ್ರ್ಯೋ ಪಂಗಡದವರು ಪವಾರ್ ಬೆಡಗಿನೊಂದಿಗೆ ವಿವಾಹವಾಗುವಂತಿಲ್ಲ. ಏಕೆಂದರೆ ಇವೆರಡರ ಹಬ್ಬಗಳೂ ಒಂದೇ ಆಗುವುದರ ಕಾರಣ ಆದರೆ ಗುಜರಾತ್ರ್ಯೋ ಪವಾರ್‌ರನ್ನು ಹೊರತುಪಡಿಸಿ ಇತರೆ ಬೆಡಗಿನ ಹುಡುಗಿಯರನ್ನು ವಿವಾಹವಾಗಬಹುದು. ಹೆಣ್ಣು ಅಂತರ್ ಜಾತೀಯ ವಿವಾಹ ಆಗುವಂತಿಲ್ಲ. ಆದರೆ ಗಂಡು ಅಂತರ್‌ಜಾತೀಯ ವಿವಾಹವಾಗಬಹುದು. ಏಕೆಂದರೆ ಹುಟ್ಟುವ ಮಗು ತಂದೆಯ ರಕ್ತ ಹಂಚಿಕೊಂಡಿರುತ್ತದೆ.

**ವಿವಾಹದ ನಿರ್ಬಂಧಗಳ ಸಡಿಲಿಕೆಯ ವಿವರ**

| ವಿವಾಹದ ನಿರ್ಬಂಧಗಳು | ಆವೃತ್ತಿ (n=340) | ಶೇಕಡವಾರು |
|---|---|---|
| ಸಡಿಲಿಕೆಯಾಗಿದೆ | 08 | 2.36 |
| ಸಡಿಲಿಕೆಯಾಗಿಲ್ಲ | 332 | 97.64 |
| | 340 | 100.00 |

ಈ ಮೇಲಿನ ಕೋಷ್ಟಕದಲ್ಲಿ ಕಂಡುಬರುವಂತೆ ಸಂದರ್ಶಿತ 340 ಜನ ಮಾಹಿತಿದಾರರಲ್ಲಿ ಶೇಕಡ 97.64ರಷ್ಟು ವಿವಾಹದ ನಿರ್ಬಂಧಗಳು ಇಂದಿಗೂ ಹಾಗೆಯೇ ಇವೆ ನಿರ್ಬಂಧಗಳಲ್ಲಿ ಯಾವುದೇ ಬದಲಾವಣೆಯಾಗಿಲ್ಲ, ಸ್ವಗೋತ್ರ ವಿವಾಹಕ್ಕೆ ಇಂದಿಗೂ ಅವಕಾಶವಿಲ್ಲ ಎಂದು ತಿಳಿಸಿದ್ದಾರೆ ಹಾಗೂ ಶೇಕಡ 2.36ರಷ್ಟು ಮಾಹಿತಿದಾರರು ವಿವಾಹದ ನಿರ್ಬಂಧಗಳಲ್ಲಿ ಸಡಿಲಿಕೆಯಾಗಿದೆ ಕಾರಣವೆಂದರೆ ಪ್ರೇಮ ವಿವಾಹಗಳು, ಅಂತರ್‌ಜಾತೀಯ ಮತ್ತು ಅಂತರ್‌ಧರ್ಮೀಯ ವಿವಾಹಗಳು ಹಿಂದಿಗಿಂತ ಇಂದು ಹೆಚ್ಚಿನ ಪ್ರಮಾಣದಲ್ಲಿ ಕಂಡುಬರುತ್ತವೆ ಎಂದು ತಿಳಿಸಿದ್ದಾರೆ.

**ವಿವಾಹದ ಮಾತುಕತೆ**

ಹುಡುಗನನ್ನು ಹೊರತುಪಡಿಸಿ ವರನ ಕಡೆಯ ಹಿರಿಯರು ವಧುವಿನ ಮನೆಗೆ ಹೋಗುತ್ತಾರೆ. ವಧು ಹಾಗೂ ವಧುವಿನ ಮನೆಯ ಪರಿಸ್ಥಿತಿಯನ್ನು ಪರಿಶೀಲಿಸಿ ವಧುವಿನ ತಂದೆ–ತಾಯಿಯವರೊಂದಿಗೆ ಮಾತನ್ನಾಡಿ ಅವರ ಒಪ್ಪಿಗೆ ಪಡೆದು ಹುಡುಗಿಯನ್ನು ಅಲ್ಲಿಯೇ ಬಿಟ್ಟು ಅವರ ತಂದೆ–ತಾಯಿಯವರೊಂದಿಗೆ ಗಂಡಿನ ಮನೆಗೆ ಹಿಂತಿರುಗುತ್ತಾರೆ. ಆ ದಿನ ಗಂಡಿನ ಮನೆಯಲ್ಲಿ ಭರ್ಜರಿ ಹಬ್ಬದೂಟ ಜರುಗುತ್ತದೆ. ಕೋಳಿ ಅಡುಗೆ ಮಾಡಿ ಹುಡುಗಿಯ ತಂದೆ–ತಾಯಿಯರಿಗೆ ಬಡಿಸಿ, ಹೆಂಗಸರಿಗೆ ಶೇಂದಿ ಕುಡಿಸಿ, ಗಂಡಸರಿಗೆ ಸಾರಾಯಿ ಕೊಡುವುದರ ಮೂಲಕ ಮಾತುಕತೆ ನಡೆಯುತ್ತದೆ. ಅಂದೇ ವೀಳ್ಯದ ಶಾಸ್ತ್ರವೂ ಸಹ ನಡೆಯುತ್ತದೆ. ನೆರೆದಿರುವ ಸಂಬಂಧಿಕರುಗಳಿಗೆ ತಾಂಬೂಲ (ವೀಳ್ಯದೆಲೆ, ಅಡಿಕೆ) ಕೊಟ್ಟು, ಟೀ ಕುಡಿಸುವುದರ ಮೂಲಕ ಮಾತುಕತೆ ಮುಂದುವರೆಯುತ್ತದೆ.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

ನಂತರ ಹೆಣ್ಣಿನ ತಂದೆ–ತಾಯಿಯರು ತಮ್ಮ ಮನೆಗೆ ಹಿಂತಿರುಗುತ್ತಾರೆ. ಇದಾದ 4–5 ದಿನಗಳ ನಂತರ ಹುಡುಗಿಯನ್ನು ಕರೆದುಕೊಂಡು ಪುನಃ ಹುಡುಗಿಯ ತಂದೆ–ತಾಯಿಯರು ವರನ ಮನೆಗೆ ಬರುತ್ತಾರೆ. ಆಗ ವರನ ಮನೆಯಲ್ಲಿ ವಧುವಿನ ಗುಣ ನಡವಳಿಕೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗುತ್ತದೆ.

**ಮಾಹಿತಿದಾರರ ವಧು ದಕ್ಷಿಣೆ ಪಡೆದಿರುವುದರ ವಿವರ**

| ವಧು ದಕ್ಷಿಣೆ | ಆವೃತ್ತಿ (n=317) | ಶೇಕಡವಾರು |
|---|---|---|
| ಪಡೆದಿದ್ದಾರೆ | 248 | 78.24 |
| ಪಡೆದಿರುವುದಿಲ್ಲ | 69 | 21.76 |

ಈ ಮೇಲಿನ ಕೋಷ್ಟಕದಲ್ಲಿ ಕಂಡುಬರುವಂತೆ 317 ಜನ ವಿವಾಹಿತ ಮಾಹಿತಿದಾರರ ಕುಟುಂಬದಲ್ಲಿ ಶೇಕಡ 78.24ರಷ್ಟು ವಧು ದಕ್ಷಿಣೆ ಪಡೆದಿರುವುದಾಗಿ ತಿಳಿಸಿದರೆ, ಶೇಕಡ 21.76ರಷ್ಟು ವಧು ದಕ್ಷಿಣೆ ಪಡೆದಿಲ್ಲ ಎಂಬುದಾಗಿ ತಿಳಿಸಿದ್ದಾರೆ. ಮಾಹಿತಿದಾರರು ತಮ್ಮ ಅಭಿಪ್ರಾಯ ವ್ಯಕ್ತಪಡಿಸಿರುವಂತೆ ಹಿಂದೆ 300 ರೂಪಾಯಿ ಇದ್ದ ವಧು ದಕ್ಷಿಣೆಯು ಇಂದು 30,000–40,000ವರೆಗೂ ಬಂದು ನಿಂತಿದೆ. ಇನ್ನು ಆರ್ಥಿಕವಾಗಿ ಸಬಲವಾಗಿರುವ ಕುಟುಂಬಗಳು ಹೆಚ್ಚಿನ ಮೊತ್ತದ ಹಣವನ್ನು ವಧು ದಕ್ಷಿಣೆಯಾಗಿ ನೀಡುತ್ತಿರುವುದನ್ನು ಕಾಣಬಹುದು. ಇವರಲ್ಲಿ ವಿವಾಹದ ಖರ್ಚು–ವೆಚ್ಚವೆಲ್ಲವೂ ವರನ ಕಡೆಯವರದ್ದೇ ಆಗಿರುತ್ತದೆ. ಮಾಹಿತಿದಾರರಾದ ಮಧುಮತಿಯವರು ಹೇಳುವಂತೆ ಇಂದು ಹೆಣ್ಣಿನ ರೂಪ ಮತ್ತು ಅವಳ ಕೆಲಸದ ಸಾಮರ್ಥ್ಯವನ್ನು ನೋಡಿ ವಧು ದಕ್ಷಿಣೆಯನ್ನು ನೀಡುತ್ತಿದ್ದಾರೆ ಎಂದು ತಿಳಿಸಿದ್ದಾರೆ.

**ಮದುವೆಯ ದಿನ**

ಮದುವೆಯು ಗಂಡಿನ ಮನೆಯಲ್ಲಿಯೇ ಜರುಗುತ್ತದೆ. ಈ ದಿನ ವಧುವನ್ನು ವರನ ಮನೆಗೆ ಕರೆತಂದು ಸಂಜೆ 5 ಗಂಟೆಗೆ ಸರಿಯಾಗಿ ಪೂಜೆಗೆ ಕೂರಿಸಲಾಗುತ್ತದೆ. ಗಂಡಿನ ಮನೆಯ ತ್ರಾಂಗಡು ಪೂಜೆ ಮಾಡಿ ಮದುವೆ ಸಾಮಗ್ರಿಗಳನ್ನು ಜೋಡಿಸಿ ಅರಿಶಿಣದ 7 ಉಂಡೆಗಳನ್ನು ತಯಾರಿಸಿ ಇಡಲಾಗುತ್ತದೆ.

**ಮಾವಾಳ್**

ಬೊಟ್ಟಿಡುವ ಶಾಸ್ತ್ರಕ್ಕೂ ಮೊದಲು ಮವಾಳ್ (ಬೆಲ್ಲದ ಅನ್ನ) ತಯಾರಿಸಲಾಗುತ್ತದೆ. ಇದು ಗಂಡು ಮತ್ತು ಹೆಣ್ಣಿನ ಎರಡು ಮನೆಗಳಲ್ಲೂ ಬೇಯಿಸುತ್ತಾರೆ. ಗಂಡಿನ ಮನೆಯ ತ್ರಾಂಗಡೆದುರು ಮೂರು ಕಲ್ಲನ್ನಿಟ್ಟು ಒಲೆಯನ್ನು ರಚಿಸಿ ಬೆಂಕಿಯನ್ನು ಹಾಕಿ ಒಲೆಯ ಮೇಲೆ ಬೆಲ್ಲದನ್ನವನ್ನು ಬೇಯಿಸುತ್ತಾರೆ. ಈ ಗಂಡಿನ ಮನೆಯಲ್ಲಿ ತಯಾರಾದ ಬೆಲ್ಲದನ್ನವೇ ಮಾವಾಳ್. ಈ ಬೆಲ್ಲದನ್ನವನ್ನು ಗಂಡಿನ ಮನೆಯ ತ್ರಾಂಗಡೆದಿರು ಒಂದು ಹರಿವಾಣದಲ್ಲಿ ಹರಡುತ್ತಾರೆ. ಇದಕ್ಕೆ 'ಥಾಳ್‌ಭರಾನು' ಎಂದು ಕರೆಯುತ್ತಾರೆ. ನಂತರ ಬೊಟ್ಟು (ಟೀಕಾ) ಇಡಲಾಗುತ್ತದೆ. ಹುಡುಗನ ತಂದೆ ಹುಡುಗನಿಗೆ ತನ್ನ ಬಲಗೈ ಹೆಬ್ಬೆಟ್ಟನ್ನು ಹಾಗೂ ಹುಡುಗಿಗೆ ತನ್ನ ಎಡಗೈ ಹೆಬ್ಬೆಟ್ಟನ್ನು ಮೂರು ಸಲ ಕೊಡುವುದನ್ನು ಟೀಕಾ ಕೊಡುವುದು ಎನ್ನಲಾಗುತ್ತದೆ. ಅನಂತರ ಕರಿಮಣಿಯಿಂದ ಸುರಿದ ಸರವನ್ನು ಹೆಣ್ಣಿಗೆ ಸಾರಥಿಯೇ ತಾಳಿಯಾಗಿ ಕಟ್ಟುತ್ತಿದ್ದರು. ಇತ್ತೀಚಿನ ದಿನಗಳಲ್ಲಿ ಬಂಗಾರದ ಕರಿಮಣಿ ಸರವನ್ನು ವರನೇ ವಧುವಿಗೆ ಕಟ್ಟುತ್ತಾನೆ. ಟೀಕಾ ಆದ ಮೇಲೆ ಹರಿವಾಣದಲ್ಲಿ ಹರಡಿಟ್ಟ ಬೆಲ್ಲದನ್ನವನ್ನು ಮನೆಯ ಯಜಮಾನ (ಹುಡುಗ ಹಾಗೂ ಹುಡುಗಿಯ ತಂದೆ) ಸ್ವೀಕರಿಸುತ್ತಾರೆ.

**ದಾಪು**

ಇದು ಹೆಣ್ಣಿನ ಮನೆಯ ಬೆಲ್ಲದನ್ನ. ಗಂಡಿನ ಮನೆಯ ತ್ರಾಂಗಡದೆದುರು ಬೊಟ್ಟಿಡುವ ಶಾಸ್ತ್ರ ನಡೆಯುತ್ತಿದ್ದಂತೆ ದಾಪುವನ್ನು ಹೆಣ್ಣಿನ ಮನೆಯ ತ್ರಾಂಗಡದೆದುರು ಬೇಯಿಸುತ್ತಾರೆ. ಶಾಸ್ತ್ರವೆಲ್ಲಾ ಮುಗಿದ ಮೇಲೆ ಈ ಬೆಲ್ಲದನ್ನವನ್ನು

ದೊಡ್ಡ ದೊಡ್ಡ ಉಂಡೆಗಳನ್ನಾಗಿ ಕಟ್ಟಿ ಗ್ರಾಮದ ಪ್ರತಿ ಬಿಡಾರಗಳಿಗೂ ತಲುಪಿಸಬೇಕಾಗುತ್ತದೆ.

**ಅರಿಶಿಣ ಸ್ನಾನ**

ಅಂದಿನ ದಿನವೇ ರಾತ್ರಿ ಅರಿಶಿಣದ ಮೂರು ಉಂಡೆಗಳನ್ನು ಹುಡುಗಿಯ ಸಂಬಂಧಿಕರು ಹುಡುಗಿಗೆ ಹಚ್ಚಿ ತಣ್ಣೀರಿನಿಂದ ಸ್ನಾನ ಮಾಡಿಸುತ್ತಾರೆ. ವರನ ಮನೆಯಲ್ಲಿಯೂ ಇದೇ ಶಾಸ್ತ್ರ ಮುಂದುವರೆಯುತ್ತದೆ. ಅಲ್ಲಿ ವರನ ಸಂಬಂಧಿಗಳು ಅರಿಶಿಣದ ಮೂರು ಉಂಡೆಗಳನ್ನು ಹುಡುಗನಿಗೆ ಹಚ್ಚಿ ತಣ್ಣೀರಿನಿಂದ ಸ್ನಾನ ಮಾಡಿಸುತ್ತಾರೆ. ಅದೇ ದಿನ ಬೆಳಗ್ಗೆ ಉಳಿದ ನಾಲ್ಕು ಅರಿಶಿಣದ ಉಂಡೆಗಳನ್ನು ವಧು–ವರರಿಗೆ ಹಚ್ಚಿ ತಣ್ಣೀರಿನ ಸ್ನಾನ ಮಾಡಿಸಲಾಗುತ್ತದೆ. ಬೆಳಗಾದ ನಂತರ ಹುಡುಗಿಯನ್ನು ಅಲಂಕರಿಸಿ ಪುನಃ ಹುಡುಗನ ಮನೆಗೆ ಕರೆದುಕೊಂಡು ಬರಲಾಗುತ್ತದೆ. ವಧು–ವರರಿಗೆ ಕುಂಕುಮದ ಸಣ್ಣ ಸಣ್ಣ ಪಟ್ಟಿಗಳನ್ನು ಕೈಕಾಲುಗಳಿಗೆ ಹಚ್ಚಿ, ವಧುವಿಗೆ ನಿಂಬೆಹಣ್ಣು ಮತ್ತು ಕತ್ತಿಯನ್ನು ಕೈಯಲ್ಲಿ ಕೊಟ್ಟು ಕೂರಿಸಲಾಗುತ್ತದೆ. ಹಲ್ಲು ತಿಕ್ಕುವ ಮೀಶೀ (ಕಪ್ಪು ಮಸಿ)ಯಿಂದ ವಧು–ವರರ ಹಲ್ಲಿಗೆ ಮಸಿ ಬಳಿಯುತ್ತಾರೆ. ಈ ಶಾಸ್ತ್ರವು ಇವರಲ್ಲಿ ಬಹಳ ಪ್ರಮುಖವಾಗಿದ್ದು ಕೋರು ಹುಡುಗಿ (ಮೊದಲನೆ ಮದುವೆ)ಗೆ ಮಾತ್ರ ಈ ಶಾಸ್ತ್ರ ನಡೆಯುತ್ತದೆ. ನಂತರ ಇಬ್ಬರನ್ನು ತ್ರಾಂಗಡು ಮುಂದೆ ಕೂರಿಸಿ ಬಂದವರೆಲ್ಲಾ ಅಕ್ಷತೆ ಹಾಕಿ ಹರಸುತ್ತಾರೆ.

**ಕಂಕಣ ಬಿಚ್ಚುವುದು**

ಒಂದು ಪಾತ್ರೆಯಲ್ಲಿ ನೀರಿಟ್ಟಿರುತ್ತಾರೆ. ಆ ನೀರಿನಲ್ಲಿ ಹೆಣ್ಣು ಗಂಡು ಇಬ್ಬರೂ ತಮ್ಮ ಬಲಗೈಯನ್ನು ಹಾಕಬೇಕು. ಇಬ್ಬರೂ ಒಂದೇ ಕೈಯಿಂದ ಒಬ್ಬೊಬ್ಬರ ಕಂಕಣದ ಏಳು ಗಂಟನ್ನು ಬಿಚ್ಚಬೇಕಾಗುತ್ತದೆ. ಯಾರು ಮೊದಲು ಏಳು ಗಂಟನ್ನು ಬಿಚ್ಚುತ್ತಾರೋ ಅವರೇ ಆಟದಲ್ಲಿ ಜಯಗಳಿಸಿದಂತೆ. ಆಟದಲ್ಲಿ ಗೆದ್ದವರು ಸೋತವರಿಗೆ ಪಾತ್ರೆಯಲ್ಲಿರುವ ನೀರನ್ನು ಎರಚಬೇಕಾಗುತ್ತದೆ. ಒಂದು ವೇಳೆ ಹೆಣ್ಣು ಸೋತರೆ ಸಾರಥಿಯು ಬಂದು ಗಂಡಿನ ಕಂಕಣದ ಗಂಟನ್ನು ಬಿಚ್ಚಬೇಕಾಗುತ್ತದೆ.

**ಮೀನಿನ ಆಟ**

ಒಂದು ದೊಡ್ಡ ಪಾತ್ರೆಯಲ್ಲಿ ಉಂಗುರಗಳನ್ನು ಹಾಕಲಾಗುತ್ತದೆ. ಗಂಡು–ಹೆಣ್ಣು ಇಬ್ಬರೂ ಒಟ್ಟಿಗೇ ಆ ಪಾತ್ರೆಯಿಂದ ಉಂಗುರವನ್ನು ಹೆಕ್ಕಿ ತೆಗೆಯಬೇಕು. ಯಾರು ಹೆಚ್ಚು ಉಂಗುರಗಳನ್ನು ಆಯ್ದುಕೊಳ್ಳುತ್ತಾರೋ ಅವರೇ ಆಟದಲ್ಲಿ ಗೆದ್ದಂತೆ. ಆಟದಲ್ಲಿ ಗೆದ್ದವರು ಸೋತವರಿಗೆ ಪಾತ್ರೆಯಲ್ಲಿರುವ ನೀರನ್ನು ಎರಚಬೇಕಾಗುತ್ತದೆ. ಬೇರೆ ಜಾತಿಯವರಿಗೆ ಹೋಲಿಸಿದರೆ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿಯರಲ್ಲಿ ಕಂಡುಬರುವ ವಿಶೇಷವೇನೆಂದರೆ ಇವರಲ್ಲಿ ಅಳಿಯನಾದವನು ಅತ್ತೆ–ಮಾವರಿಗೆ ಚೆನ್ನಾಗಿ ಕುಡಿಸಿ ತಿನ್ನಿಸಬೇಕಾಗುತ್ತದೆ. ಆಗಲೇ ಅವರು ತಮ್ಮ ಮಗಳಿಗೆ ಒಳ್ಳೆಯ ಬುದ್ಧಿ ಹೇಳಿಕೊಡುತ್ತಾರೆ. ಇಲ್ಲದಿದ್ದರೆ ಅತ್ತೆ–ಮಾವನವರು ತಮ್ಮ ಮಗಳಿಗೆ ಬೇರೆ ಗಂಡನ್ನು ಹುಡುಕುವ ಸಾಧ್ಯತೆಗಳು ಇರುತ್ತವೆ. ಒಂದು ವೇಳೆ ಪತಿ ಪತ್ನಿಯರಿಗೆ ಹೊಂದಾಣಿಕೆ ಇಲ್ಲದಿದ್ದ ಪಕ್ಷದಲ್ಲಿ ಪಂಚಾಯಿತಿಯನ್ನು ಸೇರಿಸಲಾಗುತ್ತದೆ. ಜಾತಿಯ ಹಿರಿಯ ವ್ಯಕ್ತಿಗಳು ಈ ಪಂಚಾಯಿತಿಯ ಮುಖಂಡರಾಗಿರುತ್ತಾರೆ.

**ಪಾಟ್ ಅಥವಾ ಸೀರುಡಿಕೆ**

ಹೆಣ್ಣು ಎರಡನೇ ಮದುವೆಯಾದರೆ ಅದನ್ನು ಪಾಟ್ ಅಥವಾ ಸೀರುಡಿಕೆ ಎನ್ನುತ್ತಾರೆ. ಇದನ್ನು ಕೂಡಾವಳಿ ಎಂಬ ಹೆಸರಿನಿಂದಲೂ ಕರೆಯುತ್ತಾರೆ. ಈ ಮದುವೆಯಲ್ಲಿ ಮುಂಚಿನ ಯಾವುದೇ ಶಾಸ್ತ್ರ ಸಂಪ್ರದಾಯಗಳು ನಡೆಯುವುದಿಲ್ಲ. ಮೊದಲನೆ ಮದುವೆಯಲ್ಲಿ ಆಕೆಗೆ ವರನ ಕಡೆಯವರು ಕೊಟ್ಟ ತೆರದ ಅರ್ಧ ಭಾಗವನ್ನು ಕೊಟ್ಟು ಸೀರುಡುಕೆ ಮಾಡಿಕೊಳ್ಳಲಾಗುತ್ತದೆ. ಟೀಕಾ ಇಡುವ ಹಾಗಿಲ್ಲ. ಇವಳನ್ನು ಪಾಡ್‌ಗುರಿ (ಎರಡನೇ ಗಂಡ) ಮಾಡಿಕೊಂಡವಳು ಎಂದು ಕರೆಯುತ್ತಾರೆ. ಹೀಗೆ ಎರಡನೇ ಮದುವೆಯಾದ ಹೆಣ್ಣು ಸಮುದಾಯದ ಯಾವುದೇ ಸಭೆ–ಸಮಾರಂಭಗಳಲ್ಲಿ ಭಾಗವಹಿಸುವಂತಿಲ್ಲ. ದೇವತಾ ಕಾರ್ಯವನ್ನು ಮಾಡುವಂತಿಲ್ಲ. ಒಂದು ವೇಳೆ ಹಿರಿಯರ

ಸಮ್ಮತಿಯಂತೆ ದೇವತಾ ಕಾರ್ಯದಲ್ಲಿ ಭಾಗವಹಿಸಿದರೆ ದೇವರ ಮುಂದೆ ಸಗಣಿ ಸಾರಿಸಬೇಕು

**ವಿವಾಹದ ಆಚರಣೆಗಳಲ್ಲಿನ ಬದಲಾವಣೆಯ ವಿವರ**

| ವಿವಾಹದ ಆಚರಣೆಗಳು | ಆವೃತ್ತಿ (n=340) | ಶೇಕಡವಾರು |
|---|---|---|
| ಆಚರಣೆಗಳು ಬದಲಾಗಿವೆ | 244 | 71.76 |
| ಆಚರಣೆಗಳು ಬದಲಾಗಿಲ್ಲ | 96 | 28.24 |
| | 340 | 100.00 |

ಈ ಮೇಲಿನ ಕೋಷ್ಟಕದಲ್ಲಿ ಕಂಡುಬರುವಂತೆ ಸಂದರ್ಶಿತ 340 ಜನ ಮಾಹಿತಿದಾರರಲ್ಲಿ ಶೇಕಡ 71.76ರಷ್ಟು ಮಾಹಿತಿದಾರರು ವಿವಾಹದ ಆಚರಣೆಗಳಲ್ಲಿ ಬದಲಾವಣೆಯಾಗಿದೆ ಎಂದಿದ್ದಾರೆ. ಇವರ ಪ್ರಕಾರ ಇತ್ತೀಚೆಗೆ ಅಂತರ್‌ಜಾತೀಯ, ಅಂತರ್‌ಧರ್ಮೀಯ ಮತ್ತು ಪ್ರೇಮ ವಿವಾಹಗಳು ನಡೆಯುತ್ತಿದ್ದು ಆಧುನಿಕತೆಯ ಪ್ರಭಾವದಿಂದಾಗಿ ಹಿಂದಿನ ಆಚರಣೆಗಳು ತಮ್ಮ ಮಹತ್ವವನ್ನು ಕಳೆದುಕೊಳ್ಳುತ್ತಿವೆ. ಇತರೆ ಸಮುದಾಯಗಳಲ್ಲಿ ಬದಲಾವಣೆಯಾಗಿರುವಂತೆ ನಮ್ಮಲ್ಲಿಯೂ ಸಹ ಬದಲಾವಣೆಗಳಾಗಿವೆ ಎಂದಿದ್ದಾರೆ. ಹಾಗೂ ಕೇಲವ ಶೇಕಡ 28.24ರಷ್ಟು ಮಾಹಿತಿದಾರರು ಆಚರಣೆಗಳಲ್ಲಿ ಯಾವುದೇ ಬದಲಾವಣೆಗಳಾಗಿಲ್ಲ ಎಂಬುದಾಗಿ ತಿಳಿಸಿದ್ದಾರೆ.

**ಜನನ**

ಹಿಂದಿನ ಕಾಲದಲ್ಲಿ ಹಕ್ಕಿಪಿಕ್ಕಿ ಹೆಣ್ಣು ಮಕ್ಕಳು ತಮ್ಮ ಹೆರಿಗೆಯನ್ನು ತಾವೇ ಮಾಡಿಕೊಳ್ಳುತ್ತಿದ್ದರು. ಮಗು ಹುಟ್ಟಿದ ನಂತರ ಹೊಕ್ಕಳು ಬಳ್ಳಿಯನ್ನು ಕಲ್ಲಿನ ತುಂಡು, ಗಾಜು ಅಥವಾ ಬಳೆಯ ಚೂರಿನಿಂದ ಕತ್ತರಿಸಿ ಸೀರೆಯ ನೂಲಿನಿಂದ ಕಟ್ಟುತ್ತಿದ್ದರು. ಹಸಿ ಬಾಣಂತಿಯೇ ಎದ್ದು ತನ್ನ ಮಗುವಿಗೆ ದನದ ಸಗಣಿಯಿಂದ ಸ್ನಾನ ಮಾಡಿಸಿ ತಾನೂ ಸ್ನಾನ ಮಾಡಿ ಶುಚಿಗೊಳ್ಳುತ್ತಿದ್ದಳು. ಹೆರಿಗೆಯಾಗಿ ಐದು ದಿನಗಳ ನಂತರ ತನ್ನ ಮಗುವನ್ನು ಜೋಳಿಗೆ ಕಟ್ಟಿಕೊಂಡು ಊರೆಲ್ಲಾ ತಿರುಗಿ ವ್ಯಾಪಾರ ಅಥವಾ ಭಿಕ್ಷಾಟನೆಯನ್ನು ಮಾಡುತ್ತಿದ್ದಳು. ಆದರೆ ಇತ್ತೀಚೆಗೆ ಹೆರಿಗೆಗಳು ಕಡ್ಡಾಯವಾಗಿ ಆಸ್ಪತ್ರೆಗಳಲ್ಲಿಯೇ ನಡೆಯುತ್ತಿದ್ದು ಜನನವಾದ ದಿನದಿಂದ ಎರಡು ತಿಂಗಳುಗಳ ಕಾಲ ಮಗು ಮತ್ತು ಬಾಣಂತಿಯ ಆರೈಕೆಯನ್ನು ಮಾಡಲಾಗುತ್ತದೆ.

**ಮಾಹಿತಿದಾರರ ಹೆರಿಗೆಯ ವಿವರ**

| ಹೆರಿಗೆಯ ವಿವರ | ಆವೃತ್ತಿ (n=312) | ಶೇಕಡವಾರು |
|---|---|---|
| ಮನೆಯಲ್ಲಿಯೇ ಹೆರಿಗೆಯಾಗಿದೆ | 62 | 19.87 |
| ಆಸ್ಪತ್ರೆಯಲ್ಲಿ ಹೆರಿಗೆಯಾಗಿದೆ | 250 | 80.13 |
| | 312 | 100.00 |

ಮಾಹಿತಿದಾರರ ವೈವಾಹಿಕ ಸ್ಥಾನಮಾನವನ್ನು ಗಮನಿಸಿದಾಗ 317 ಜನ ವಿವಾಹಿತ ಮಹಿಳೆಯರಲ್ಲಿ 04 ಜನರಿಗೆ ಮಕ್ಕಳಿಲ್ಲದಿರುವುದು ಕಂಡುಬಂದಿದ್ದು ಉಳಿದ 312 ಜನ ಮಾಹಿತಿದಾರರ ಹೆರಿಗೆಯ ವಿವರ ಈ ಕೆಳಗಿಂತಿದೆ. ಸಂದರ್ಶಿತ ಒಟ್ಟು 312 ಜನ ಮಾಹಿತಿದಾರರಲ್ಲಿ ಶೇಕಡ 80.13ರಷ್ಟು ಅಂದರೆ ಅತಿ ಹೆಚ್ಚಿನ ಮಹಿಳೆಯರು ಆಸ್ಪತ್ರೆಗಳಲ್ಲಿಯೇ ಹೆರಿಗೆಯಾಗಿರುವುದು ಕಂಡುಬರುತ್ತದೆ.

**ಬಾಣಂತನ**

ಮಗುವನ್ನು ಹೆತ್ತ ತಾಯಿಗೆ ಒಣ ಶುಂಠಿ, ಕರಿ ಮೆಣಸು, ಬೆಲ್ಲ, ಕಸ್ತೂರಿ, ಗೋರೋಜನ, ಆಯುರ್ವೇದ ಔಷಧಿ ಸೊಪ್ಪುಗಳನ್ನು ಹಾಕಿ, ಕುಟ್ಟಿ, ಪುಡಿ ಮಾಡಿಟ್ಟ ಚೂರ್ಣವನ್ನು ಪ್ರತಿ ದಿನ

ಕೊಡಲಾಗುತ್ತದೆ. ಮಗುವಿಗೆ ಕೊಬ್ಬರಿ ಎಣ್ಣೆ ಹಚ್ಚಿ ದಿನಪ್ರತಿ ಸ್ನಾನ ಮಾಡಿಸಲಾಗುತ್ತದೆ. ಅಂದಿನಿಂದ ಬಾಣಂತಿಯ ಜೀವನ ಶೈಲಿಯಲ್ಲಿ ಬದಲಾವಣೆಯಾಗುತ್ತದೆ. ಈ ಎರಡೂ ತಿಂಗಳವರೆಗೆ ಬಾಣಂತಿಯು ಮನೆಯಲ್ಲಿಯ ಯಾವುದೇ ವಸ್ತುಗಳನ್ನು ಸ್ಪರ್ಶಿಸುವಂತಿಲ್ಲ. ಕುಡಿಯುವ ಬಿಂದಿಗೆಯಲ್ಲಿನ ನೀರನ್ನು ಸಹ ಆಕೆ ಮುಟ್ಟುವಂತಿಲ್ಲ. ಜೋಪಡಿಯಲ್ಲಿ ಮನೆಯ ಹಿರಿಯರ ಕಾಲ ಕೆಳಗೆ ಒಂದು ಮೂಲೆಯಲ್ಲಿ ಮಲಗಿಕೊಳ್ಳಬೇಕು

**ಚೌಳ**

- Hardman, M. L., Drew, C. J., & Egan, M. W. (1987).Human exceptionality: Society, school and family (2nd ed.).Boston: Allyn & Bacon.
- Head D. (1979). A comparison of self-

concept scores for visually impaired adolescents in several class settings. Education of visually handicapped, 11, 51-55.

- Kirk, S. A., & Gallagher, J. J. (1983).Educating exceptional children (4th ed.).Boston:Houghton-Mifflin.
- Lowenfield, B. (1980).Psychological problems of children with severely impaired vision.In W. M. Cruikshank (Ed.), Psychology of exceptional children and youth (4th ed.).Englewood Cliffs,NJ:Prentice-Hall.
- Massey Catherine J (1999). Family Relationships and Adolescent Self-Concept.
- Obiakor, F.E, (1986). A comparative study on the development of self-concept is normally sighted and visually impaired students.
- Parish, J. G. & Parish, T.S. ,(1983). Children's Self-Concept as related to family structure and family concept. Adolescents; 78-89.
- Peterson, N. (1987).Early intervention for handicapped and at-risk children. Denver: Love Publishing.
- Shoaf,N.L.(1990, October).Today's family: Is stress killing your kids? The Plain Truth, 55 (9), 12-13.
- Silvernail DL. (1985). Developing positive student self-concept. Washington, D.C; National Education Association.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# ఆత్రేయ "కప్పలు" నాటకం – పరిశీలన

శ్రీమతి నెమ్మలూరి భవాని
తెలుగు అధ్యాపకురాలు
సి.హెచ్.ఎస్.డి.సెయింట్ థెరిసా మహిళా డిగ్రీ కళాశాల
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా

---

ఆత్రేయ రాసిన "కప్పలు"నాటకం సంవత్సరాలు గడిచినా నేటి కాలాన్ని కూడా సరిపోయే విధంగా నేటి సమాజంలోని మనుషుల మనస్తత్వాన్ని చిత్రిస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. నాటకం రెండు రంగాలలో నడిచినప్పటికీ అందులోని పాత్రలు, వారి మనస్తత్వాలు నేటి సమాజానికి దర్పణం పడుతున్నాయి. నాటకంలో ఆత్రేయవారు చిత్రించిన శ్రీపతి పాత్ర, పాత్రకు "శ్రీపతి" అని పేరు పెట్టిన ఆత్రేయవారి పరిశీలనా దృక్పథం నాటకానికి చక్కగా సరిపోయాయి. సిరి సంపదలుంటే బంధువులు ఎంత చేరువవుతారో, అవి కోల్పోయిన రోజు మనవారే మనకు ఎంత శత్రువులుగా మారతారో తెలియజేస్తూ సామాజిక వాస్తవాన్ని చాటి చెప్పడంతో పాటు బంధువులను కప్పలతో పోలుస్తూ ఆత్రేయ రచించిన నాటకం కడు ప్రశంసనీయం.

నాటకంలో శ్రీపతి యొక్క ఉదార స్వభావాన్ని చిత్రించిన తీరు ఎంతో ఆకట్టుకుంది. శ్రీపతికి కూతురు కమలపై ప్రేమాభిమానాలు, కూతురు మనస్తత్వాన్ని అర్థం చేసుకునే విధానం, బంధువులకు పెట్టే ఆయన మనస్తత్వం, పొగడ్తలకు పొంగని శ్రీపతి నైజంతో పాటు, ఆపత్కాలంలో తనను తాను కాపాడుకునే సమయస్ఫూర్తి వీటన్నింటిని ఎంతో రమణీయంగా వర్ణించి శ్రీపతి పాత్రను ప్రేక్షకులకు దగ్గర చేశారు ఆత్రేయ. భార్యను పోగొట్టుకున్నా కుతుర్నే లోకంగా భావించాడు.

లక్షాధికారైనా కూతురి బాధ్యతకు కట్టుబడి మళ్ళీ వివాహం చేసుకోకుండా కూతురు యొక్క యోగ క్షేమాలు గురించి ఆలోచించాడు. డబ్బుకు విలువనివ్వకుండా బ్రతికే వాడి కోసం, తనకూతురుని ప్రేమగాచూసుకొనేవాడి కోసం శ్రీపతి పడిన తాపత్రయం, చలపతిని ప్రశ్నించిన తీరు శ్రీపతి పాత్రను ఉన్నత స్థాయికి చేర్చాయి.

సమాజానికి ఓ సందేశాన్నందిస్తూనే నాటకాన్ని చక్కని హాస్య పూరిత సంభాషణలతో, సున్నితమైన పాత్రలతో నడిపించారు ఆత్రేయ. నాటకంలో కనిపించిన నారయ్య పాత్ర పాఠకులు అభిమానించదగినది. కమలను కూతురులా భావించే నారయ్య, కమల కంటనీరు చూడలేని నారయ్య తత్త్వం, శ్రీపతి దగ్గర నౌకరుగా ఉన్నా నమ్మినబంటుగా పనిచేయడం, బంధువుల ప్రవర్తనతో లౌక్యంగా మాట్లాడే నేర్పు ఇవన్నీ నారయ్యపై అనుకోకుండానే ఒక గౌరవాన్ని కలిగిస్తాయి. పంకజం, సాంబ, భద్రయ్య లాంటి మనుషుల మనస్తత్వాలను కూడా ఆత్రేయ ఈ నాటకంలో అద్భుతంగా చిత్రించారు.

ఏ ఎండకు ఆ గొడుగు పట్టే పంకజం లాంటి మనుషులు ఈ లోకంలో ఎందరో, శ్రీపతి వెనుక ఉన్న డబ్బుని చూసి శ్రీపతిని పొగడటమే తన పనిగా చేసుకుంది పంకజం. పంకజం భర్త సాంబ కూడా భార్య ఏది చెప్తే దానికి తల ఊపుతున్నా అప్పుడప్పుడు తనకు తోచిన విధంగా మంచి చెప్తున్నా, పంకజం మాట తీరు ముందు గెలవలేడనే విషయాన్ని స్పష్టంగా వివరించారు ఆత్రేయ.

సందర్భాన్ని తనకు అనుగుణంగా మార్చుకునే పంకజం కమలకు భద్రయ్య వచ్చిన పని తెలియజేయడం, శ్రీపతి డబ్బును దొరికినంత దోచుకోవడం పంకజం లాంటి స్త్రీల మనస్తత్వాలను చక్కగా చిత్రిస్తున్నాయి. పంకజానికి తోడుగా భద్రయ్య తన పని పూర్తవడం కోసం శ్రీపతిని బుట్టలో వేయడానికి చేసే ప్రయత్నాన్నికూడా ఆత్రేయ చక్కగా చిత్రించారు. ఈడు జోడు లేకుండా కేవలం డబ్బుకాశపడి తన 16 ఏళ్ళ కూతురి జీవితాన్ని కూడా నాశనం చేయాలనుకునే తండ్రి భద్రయ్య.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

శ్రీపతి గుణవంతుడు కాబట్టి, బిడ్డలాంటిదని భావించాడు కాబట్టి భద్రయ్య మాటలను పట్టించుకోకుండా బంధువుగా గౌరవించాడు. ముక్కుసూటిగా మాట్లాడే కమల మనస్తత్వాన్ని గడుసరిగాను, తండ్రి కూతురుగా అంతే సుతిమెత్తంగా తీర్చిదిద్దారు. తన తండ్రి చలపతి అడిగిన ప్రశ్నలకు చలపతి మౌనంపై కమల కోపం ప్రదర్శించడంలో, కమలను తన కోడలు చేసుకోవాలని ఆశపడే పంకజం కోరికను ధిక్కరించడంలోనూ కమల చక్కని పాత్రను పోషించింది. నారయ్య తనను ఎంత ప్రేమగా చూసుకున్నాడో అంతే ప్రేమగా తనతో తన కష్టసుఖాల్ని పంచుకుని గౌరవించింది. తండ్రి దొంగనోట్లు ముద్రించి జైలుకు వెళ్తున్నాడనే విషయం తెలిసి తన తండ్రిలేనిదే తనకు జీవితం లేదని కుమిలిపోయి తన ఆడపడుచుతనాన్ని ప్రదర్శించింది కమల.

శ్రీపతి "మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నాడా" అనే కూతురి ప్రశ్నకు కుమిలిపోయి అప్పటికప్పుడు సమయస్ఫూర్తిగా ఆలోచించి, పుట్టినరోజు పండుగని చేసుకుంటానని, పండగలో భాగంగా గోపాలంతో కలిసి చక్కని నాటకాన్ని ఆడి బంధువులను వదిలించుకోవడం, శ్రీపతితో పాటు, చిన్న పాత్రైనా గోపాలం పాత్రను కూడా ఉన్నత స్థాయికి చేర్చాయి. గోపాలాన్ని కూడా బుట్టలో వేసుకోవాలనే పంకజం ప్రయత్నాన్ని గోపాలం చక్కగా తిప్పికొట్టాడు.

ఈ విధంగా ప్రతి పాత్ర చిత్రణలోనూ ఆత్రేయ చక్కని నేర్పుని ప్రదర్శించి నాటకాన్ని సుఖాంతం చేసారు. చలపతి తండ్రి పాత్రలో కనిపించిన జగ్గయ్య, పంకజం అబద్ధాలను స్పష్టంగా తెలియజేసే పిల్లవాడు చాలా చిన్న పాత్రలు కూడా నాటకంలో మర్చిపోలేని రీతిలో తీర్చిదిద్దారు. చలపతి అమాయకత్వం అతనిపై అనుమానం కలిగించినప్పటికీ ఆఖరిలో ఆనందాన్ని కలిగించింది. కమలపై అతని ప్రేమ నిజమైనదని నిరూపించుకోవడానికి తండ్రిని ఎదిరించి శ్రీపతికి సహాయపడటానికి వచ్చాడు. ఉప్పు తిన్న విశ్వాసంతో నారయ్య తాను ఏమైనా శ్రీపతి, కమల బాగుండాలని ఆశపడి పాఠకుల మమకారాన్ని పొందాడు.

కష్టాల్లో కూడా మనవారనే బంధం ఉన్నరోజునే అసలైన బంధుత్వం అని, డబ్బును చూసి చేరే బంధువులు చెరువులో కప్పలతో సమానమని, వారి పొగడ్తలు కప్పల అరుపులతో సమానమని చక్కని సందేశాన్నందించిన ఆత్రేయ మనసులోని భావాలు నాటకంలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

ఇలాంటి నాటకాలు సమాజంలో స్వార్థపరులకు చక్కని సందేశాన్నందిస్తాయి. కుటుంబ బాధ్యతలు పట్టించుకోకుండా పెళ్ళిళ్ళు చేసుకునే మగమహారాజులకు శ్రీపతి పాత్ర గుణపాఠం చెబుతుంది. బంధాలు నిలబడాలంటే ప్రేమాభిమానాలే అవసరం కానీ డబ్బుకాదని, ఆపత్కాలంలో ఆదుకోని బంధువులు బంధువులే కారని వారు స్వార్థపూరితులని చక్కని సందేశాన్ని ఈ నాటకం ద్వారా అందించిన ఆత్రేయగారి రచనాశైలి అత్యద్భుతమైనది.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# ఆత్రేయ గారి పాటలపై పరిశీలన

వై. అరుణ ఝాన్సీరాణి
తెలుగు అధ్యాపకురాలు
సి.హెచ్.ఎస్.డి. సెయింట్ థెరిస్సా స్వయం
ప్రతిపత్తి మహిళా కళాశాల – ఏలూరు

ఆత్రేయ గారు జననం 1921, మే 7 మంగళంపాడు సూళ్ళూరు పేట మండలం నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లో జన్మించారు. ఈయన కవిగా, రచయితగా, నిర్మాతగా, సినిమా దర్శకుడిగా, చలన చిత్రాలకు సంభాషణలు, పాటలు రాశారు. (1950) దీక్ష చిత్రానికి తొలిసారి గీతరచన, అదే సంవత్సరంలో విడుదలైన సంసారం చిత్రానికి తొలి సారి కథా రచన చేశారు. చిన్ని చిన్ని పదాలలో స్పష్టమైన భావాన్ని పలికించడంలో ఆత్రేయ తనకు తానే సాటి. ఆత్రేయ గారు తొలిసారి రాసిన పాట "పోరా బాబు పో....." అంటూ సాగే పాట లో ఆవేశాలను, ఆశయాలను వదిన కోసమై వదులుకుంటావా ఆమెకు నీ ఋణం తీరేగా తెగించి చూడు ఏమి వేలతాదో అంటూ, ఉన్న ఊరుకాదన్నావు, ఊరు విడచి పోతున్నావు ఏ ఘన కార్యం సాధిస్తావు, ఏమి అవుతావో ఎవరికి ఎరుక రా: పోరా బాబు పోరా లోకం పోకడ చూడు అంటూ పాటలోని మాధుర్య ఏమిటో సినిమా పరిశ్రమకు తెలియజేశారు.

తరువాత దాసి సినిమాలో అత్త కోడళ్ళ మధ్య పోరును చక్కని పదాల కూర్పుతో పాట ద్వారా ఇలా చెప్పారు.

కోడలు కొత్త కాపురమునాడు నా మొగుడు మెత్తనైపోయాడు. జిత్తుల మారి నా అత్తయ్య నన్ను పేరెత్తి తిడుతుంది. ఏవండోయి ఎక్కడున్నారు ఇడ్లీ చేశాను ఇవిగో తినండి అని కోడలు అంటూంటే, అత్తగారు వంట బాగోలేదు వద్దురా కొడకా ఇడ్లీ వద్దురా పూరీలు చేశాను రారా తినిపోరా అని అత్తగారు, ఆలి మాట వింటేనూ, అమ్మతోటి తంటా అమ్మ మాట వింటే ఆలికి ఒళ్లుమంట ఇద్దరి మధ్య నలిగిపోయే మనిషి మనోబావాలు ఎలావుంటాయో ఈ పాట ద్వారా కళ్ళకు కట్టినట్లు చూపించారు.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

అర్ధాంగి సినిమాలోని ఒకపాట ద్వారా రాధ కృష్ణుల రాసక్రీడలను, గురించి చక్కగా రాశారు. ముల్లోకాలను పిల్లనగ్రోవితో మురిపించే మొహన కృష్ణుడు వెన్న గోపాలుడు చల్లను తెచ్చె గొల్ల పిల్లలతో సరసాలు ఆడుతూ ఉన్నాడు అనే పాట కృష్ణుని గురించి మధురమైన పదాల కూర్పుతో చక్కగా రాశారు.

అదేసినిమాలో ఇల్లాలి గురించి అద్భుతంగా పాటను రాశారు. ఇంటికి దీపం ఇల్లాలే, సుఖాల పంటలకు జీవం ఇల్లాలే ఆమె కళకళలాడుచు, కిలకిల నవ్వుచు బ్రతుకే స్వర్గం అనిపించునుగా పలికే సర్వము అనిపించునుగా, నాదుని తలలో నాలుక తీరున మంచి చేడులలో మంత్రి అనిపించును. అభిరుచి తెలిసి ఆకలి నెరిగి అన్నము పెట్టె అమ్మను మించును, సహ చర్యములో, పరి చర్యలలో దాసిగా తరింపజూచుచు దయావాహిని – త్యాగారూపిణి భారతమానిని – బాగ్యదాయిని అని ఇల్లాలి గురించి చాల అద్భుతమైన పదాలు పొడిగించి రాశారు.

అంతేకావాలి సినిమాలోని మనుషులు ఎప్పడు ఒకే రకంగా వుండరు మారిపోతారు అని తెలియజేస్తూ

ఎవరినీ ప్రేమించకు
ఎవరకీ మనసీయకు
మారిపోయే మనుషులు
మరిచిపోయే మనసులు
మసలుచుండే లోకము
మారుననే ఆశ మానము          "ఎవరు"

కరుగాడీ కన్నీటితో
కటిక గుండియ తెలుసుకో
తాపమంతా దాసుకో
దారివేరే చూసుకో          "ఎవరు"

పాడుకో తుదిగీతము

బాపుకో ఈ భారము

విడిచిపో ఈలోకము

తుడచిపో నీపాపము "ఎవరు"

అని చక్కని పదజాలంతో, ప్రేమించిన మనుషులు మారిపోతే మనసులో భాద ఎలా వుంటుంది అనేది ఈ పాట ద్వారా తెలియజేశారు. సుమంగళి (1965) వచ్చింది. ఈ సినిమాలోని పాటలో మన భారతీయ శిల్పాకళా వైభవమును, మన ప్రాచీన నాగరికతను తెలియజేస్తూ శిలలో జీవకళ వుందని జీవితాన్నే కళగా చేశాడు మనిషి అని మంచినే ఎంచి – మనసునే పెంచి మనిషి దేవుడుగా మారజూశాడు. ఆనాటి అందాలన్నీ రాతిలో చెక్కి తీరని కోర్కెలు తీర్చుకున్నాడు. మానవుల కన్నీరు మాన్పించడానికి మహారాజు బిక్షువై బయలుదేరాడు. బుద్ధం శరణం గచ్ఛామి.

ధర్మం శరణం గచ్ఛామి

సంఘం శరణం గచ్ఛామి.

అని చాలా మృధుమధుర పదాలతో పాటను రాసిన గొప్పకవి ఆత్రేయ గారు.

ప్రేమనగర్ సినిమాలో "నేను పుతాను ఈ లోకం మెచ్చింది నేను ఏడ్చాను లోకం నవ్వింది, నేను నవ్వాను లోకం ఏడ్చింది ఈ లోకంతో నాకింక పనిఏముంది" అనే పాట ద్వారా లోకంలో మనుషుల తీరు ఎలా వుంటుందో వివరించారు.

ఆత్రేయ గారికి అత్యంత ఇష్టమైన పాట "ఇంద్ర ధనుస్సు" సినిమాలో నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసిని" అనేపాట ద్వారా ఆత్రేయ గారు ఆయన వాస్తవిక జీవితంలో భగ్నప్రేమికుడయ్యుంటాడు అని అర్థం అవుతుంది. మనస్సు గురించి ప్రేమ గురించి ఆత్రేయ గారు రాసినన్ని పాటలు మరొక కవి రాసి ఉండరు. అందుకనే ఈయనను "మనస్సు కవి" అంటారు.

ఆత్రేయ గారు 1400 లకు పైగా పాటలు రాసి తెలుగు ప్రేక్షకుల 'మనస్సు కవి' గా ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. పాటలన్నీ భావోద్వాగాల సమాహారంగా

ఉండటంతో ఆత్రేయను 'మనసు కవి' గా ప్రేక్షకులు, అభిమానులు అభివర్ణించారు. ఎంతటి బరువైన భావాలనైనా అర్ధవంతమైన తేలికైన పదాలతో పలికించడంతో ఆత్రేయ దిట్ట. పాటల్లో తన అనుభవాలను పొదిగి, గుండె బరువును దించుకునే వారని మనకు ఆయన పాటల్లో తెలుస్తుంది.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# ప్రజల మనస్సు మాట

**శ్రీమతి కడియం అజూబా మమతకుమారి,**
M.A, M.A, M.Ed,
అధ్యాపకురాలు : తెలుగు
సెయింట్ థెరిస్సా స్వయం ప్రతిపత్తి మహిళా డిగ్రీ కళాశాల
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు

సినీ ప్రముఖుడు సినిమా రంగంలో ప్రత్యేకమైన విభాగానికి చెందిన వ్యక్తి మన ఆత్రేయ గారు. ఈయన పాటల రచన **1951**వ సంవత్సరం నుండి **1985**వ సంవత్సరం వరకు తెలుగు సినిమా రంగాన్ని తాను విలక్షణమైన పాటలతో సుసంపన్నం చేశారు. తెలుగు సినిమా పాటల సాహిత్యాన్ని భూమార్గం పట్టించిన తొలి సినీ కవి మన ఆత్రేయ గారు అని చెప్పుకోవచ్చు. ఈయన రాసిన పాటల నడకను చూస్తే మనం వేమన గారి పద్యాలతో పోల్చి చూడవచ్చు. ఈయన ఇరువురికి కవిత్వము మామూలు మాటలులాగానే ఉంటుంది. కానీ అనంతమైన బావ సంపద, వారి పాటల, పదాల ప్రత్యేకత. అందుకనే ఈ ఆత్రేయ గారిని సినీ వేమన అని అంటారు. ఈయన అన్ని రకాల పాటలు రాసినప్పటికీ ముఖ్యంగా మనుష్యుల యొక్క మనస్సును ఆకట్టుకునే విధంగా మనస్సుకు సంబంధించిన పాటలు రాయటం ఈయన ప్రత్యేకత.

మానవ శరీరంలో ఎక్కడ ఉంటుందో తెలియకపోయినా మనిషి యొక్క భావోద్వేగాలను నియంత్రించేది అయినటువంటి మనస్సు గురించి వివిధ కోణాల్లో విశ్లేషిస్తూ ఈయన రాసినన్ని సినిమా పాటలు ప్రపంచంలోనే ఏ సినీ కవి రాయలేదు అని చెప్పవచ్చు.

ఈయన సినిమాల్లో పాటలు, మాటలు రెండూ రాసేవారు. ఈయనలాగ రెండూ రాసే వ్యక్తులు అతి తక్కువగా మనకు కనిపిస్తారు.

ఈయన సినిమా పాటలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకునేవి. ఇప్పటికి కూడా ప్రేక్షకుల్లో నిత్య నూతనంగా ప్రతిధ్వనిస్తున్నాయి. సినిమా పాటల్లా ప్రేమ పాటలు, ఓదార్చే పాటలు, మనుష్యుల జీవన సత్యాలను ప్రతిబింబించే పాటలు, సామాన్యులకు అర్థం అయ్యే పాటలు చెప్పండి అంటే ఖచ్చితంగా ఈయన పాటలు మొదటిగా చెప్పుకోవచ్చు.

పాటల రచనా విభాగంలో ఈ కవి నీడ చాలా పొడవైనది, విశాలమైనది. అందుకే ఈ కవి మరణించి ఇరవై ఏడు సంవత్సరాలు అయినప్పటికీ రాబోయే కొన్ని దశాబ్దాల వరకు కూడా తెలుగు సినిమా రంగంలో ఈ గీత రచయిత వదిలి వెళ్ళిన గత వైభవం వెన్న తరగకుండా వెలుగుతూనే ఉంటుంది.

సాధారణంగా ఆచార్య అనే పదం ప్రొఫెసర్ అనే ఆంగ్ల పదానికి అనువాదంగా వాడతారు. మరి ఆత్రేయ గారు ఆచార్య అనేటటువంటి గౌరవానికి నూటికి రెండు వందల శాతం అర్హులు అని ఈయన పాటలను విశ్లేషించిన వారు చెబుతారు. ఎలాగంటే మనస్సు గురించి ఆయన చేసిన పరిశోధన అతి సరళంగా ఆయన అందించిన మనస్సు గురించి విశ్లేషణ వివిధ సందర్భాల్లో మనస్సు స్పందించే భావాలను గురించి లోతైన పరిశీలన. వీటి దృష్ట్యా మనస్సు అనే పాఠం బోధించే ప్రొఫెసర్ అనటంలో తప్పులేదు. అందుకే ప్రొఫెసర్ ఆచార్య అనే పదం సరిగ్గా సరిపోతుంది. ఈయనది ఆత్రేయత గోత్రం. అసలు పేరులోని ఆచార్య ముందుకు తీసుకుని వచ్చి ఆ గోత్ర నామాన్ని చివరలో పెట్టి ఆచార్య ఆత్రేయ అని ఆయన కలం పేరు పెట్టుకున్నారు. ఈయనకు ముద్దు పేర్లు చాలామంది పెట్టుకున్నారు. దానిలో మనస్సు కవి, మన సుకవి అనే పదానికి వేరే అర్థం చెప్పనవసరం లేదు.

ఈయన పాటలు రాత్రులు రాస్తారు. **1989**వ సంవత్సరం మే నెలలో ఓపెన్ యూనివర్శిటీ వారు గౌరవ డాక్టరేట్ ఇచ్చారు. ఈయనను కవి కుల దళపతి అని అభిమానులు పిలుస్తూ ఉండేవారు. ఎవరు ఏ పేరుతో పిలిచినా సమానంగా స్వీకరించటమే కాకుండా సంతోషించేవారు. ఈయన పాటలు రాసేటప్పుడు వేదన పడుతూ మనస్సు గాయపడుతూ రాసేవారు.

మనిషికి వైరాగ్యాలు చాలా ఉంటాయి. స్మశాన వైరాగ్యం, పురిటి వైరాగ్యం అని ఈయన చెప్పారు. ఈయన **38** సంవత్సరాల సినీ జీవితంలో **14** వందల పాటలు రాశారు. ఈయన రాసిన పాటల్లో విజయవంతంగా ఉండేవి. ఈయన పాటలు మనుష్యుల జీవితంలో ఓదార్పు చూపించడం వంటి పాటలు రాయటం ఈయన ప్రత్యేకమైన శైలి. ఎవరైనా భగ్న ప్రేమలో గాని, విషాదంలోగాని ఉన్నప్పుడు వారు పడేటటువంటి బాధ సమంజసమైనదే అని కొన్ని పాటలు చెప్పేవి. కాని కొన్ని పాటలు వాటి నుండి ఎలా బయటకు రావాలో చెబుతాయి.

ఈయన పాటల్లో చాలా ప్రసిద్ధమైనటువంటి ప్రేమ్‌నగర్ సినిమాలో "ఒకరికి ఇస్తే మరలిరాదు, ఓడిపోతే మరచిపోదు, గాయమైతే మాసిపోదు, పగిలిపోతే అతుకుపడదు అని మనస్సు గురించి ఇంత చిన్నగా, ఇంత స్పష్టంగా, ఇంత సరళంగా, ఇంత సూటిగా, ఇంత గాఢంగా ఇంకా ఏ పని రాయలేరు. ఇలాగే మనస్సు గురించి ఆయన గుప్పెడు మనస్సు సినిమాలో రాశారు. ఊహల దెయ్యాల లేమనస్సా మాయల దెయ్యానివే లేనిది కోరేవు ఉన్నది వదిలావు. ఒక పొరపాటుకు యుగములు వగచావు. ఒక చిన్న తప్పు చేస్తే చాలు మనస్సు ఎంత బాధపడుతుందో కదా. ఒక్కొక్కసారి ఆ తప్పుకి జీవితంలో కలిగేటటువంటి మలుపులకు మనస్సు ఎంత బాధపడుతుందో చెబుతూ ఒక పొరపాటుకు యుగాలు వదిలావు అని రాశారు. మురళీకృష్ణ అనే సినిమాలో ప్రేమించిన వాళ్ళు విడిపోతే ఒకరికి ఒకరు ఎలా ఉండాలి అని చెబుతూ వలచుట తెలిసిన మనస్సునకు మరచుట మాత్రం తెలియనిదా మనసిచ్చినదే నిజం అయితే మన్నించుటయే నిజం కదా. నిజంగా

మనస్సు ఇస్తే గనుక క్షమించటానికి రుజువు ఉండవు. అంతేగాని పగ, ద్వేషం కాదు అని చెబుతున్నారు ఆత్రేయగారు. తేలిగ్గా ఇంత మామూలుగా మన మనస్సు దగ్గరకు వచ్చి మన ప్రక్కన కూర్చుని ఎవరో ఒక సన్నిహితుడు చెబుతున్నట్లుగా ఉంటాయి.

ఈవిధంగా ఆయన ఒకవైపు మాటలు, మరొకవైపు పాటలు అన్నింటితో కూడా ఈయన సాహితీ వ్యవసాయాన్ని కొనసాగించారని చెప్పవచ్చు. ఈయన కోడెనాడు అనే సినిమాలో నటించారు. ఈయన వాగ్దానం అనే సినిమాకి దర్శకత్వం వహించారు. ఈయన సినీ జీవితంలో ఇన్ని విశేషాలు కలిగినటువంటి మనస్సు కవి గారు ఆత్రేయ గారు.

– – –

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# ఆత్రేయ 'విశ్వం'లో కళ కోసం నాటిక

శ్రీమతి రెడ్డి నీలిమ
తెలుగు అధ్యాపకురాలు
సి.హెచ్.ఎస్.డి.సెయింట్ థెరిసా
స్వయంప్రతిపత్తి మహిళా డిగ్రీ కళాశాల
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా

---

చూపుంటేనే లోకం
అది లేకుంటే శోకం
అందంలో ఆనందం వుంది
ఆ అందం కన్నెదంటుంది
చూపుంటే సృష్టేస్వర్గం
లేకుంటే నికృష్టపు నరకం
కళ్ళులేని కబోదులు కొందరు
కళ్ళుండీ కనజాలదు ఎందరో
లోపలి చూపే జ్ఞాన సమస్తం
లేకుంటే బ్రతుకంతా వ్యర్థం

అని రాసిన ఆత్రేయగారు సీతమ్మ, శ్రీకృష్ణమాచార్యులు దంపతులకు 1921 మే 7న నెల్లూరు జిల్లా, సూళ్లూరు పేట తాలుకా మంగళంపాడు గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం వరకూ, స్వగ్రామమైన "ఉచ్చూరు"లో తరువాత మేనమామల ఇంట్లో ఉండి ఎస్.ఎస్.ఎల్.సి వరకు చిత్తూరులో

ఇంటర్మీడియెట్, రాయవెల్లూరులోని ఊర్చీస్ కళాశాలలో టీచర్స్ ట్రెయినింగ్, నెల్లూరు మున్సిఫల్ కోర్టులోనూ, తిరుత్తణి సెటిల్‌మెంట్ ఆఫీసులోనూ గుమస్తాగాను, "జమీన్ రైతు" పత్రికలో సహాయ సంపాదకునిగానూ – ఆంధ్ర నాటక కళాపరిషత్తులో వేతన కార్యదర్శిగానూ, ఆయన పేరు తన కలం పేరులోని ఆచార్య + గోత్రంలోని "ఆత్రేయ" వెరసి ఆచార్య ఆత్రేయగా మారింది. ఈయన అసలు పేరు కిళాంబి వేంకట నరసింహాచార్యులు. ఈయన అనేక రచనలు, నాటికలు, 400 చిత్రాలకు పైగా మాటలు, పాటలు, పద్య కవితలు రచించిరి. ఆత్రేయగారికి 1989మే లో సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి డాక్టరేట్ పొందారు. 13/9/1989లో బుధవారం రాత్రి 10గం॥ మదరాసులో నిర్యాణం చెందారు.

వివిధ సాహిత్య ప్రక్రియలలో నాటికలు కూడా ఒకటి. ఈ నాటిక రూపాలను ప్రధానంగా ప్రజారంజకం కావాలి అనే ఉద్దేశ్యంతో ఇతర కళల వలె కాకుండా ప్రజలకు అర్థమయ్యే రీతిలో సమాజానికి ఏ ఏ సందేశాన్ని తెలపాలో అది రసవత్తరంగా అర్థమయ్యే రీతిలో ఈ నాటికలు దోహదపడుతాయి. ఈ నాటకంలో ఆదర్శాలు, నీతులు, ఆచారాలు, సంప్రదాయాలు, మన పురాణాలు, భాగవతాల ద్వారా తెలుసుకోవచ్చుగానీ ఈ నాటికలు కళ్ళకు కట్టినట్లు అంటే శ్రవణం, దృశ్యం ద్వారా సందేశాత్మకంగా జీవితాంతం గుర్తు ఉండేలా దృష్టిని మరల్చి ప్రేక్షకులకు వినోదం కలిగించడమే కాక, అందులో పాత్రల చిత్రణ మనకు కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తాయి.

## ఆత్రేయగారి కళకోసంలో మొదటిరంగం

ఆత్రేయ గారి కళకోసం అనేనాటక రంగంలో రాథది చాలా మంచి కంఠం, చక్కగా పాడుతుంది అంతేకాకుండా మంచి అందగత్తె. రాధ పాడిన పాట మంచి పట్టులో ఉండగా మను తలుపు దబాదబా బాదాడు. ఈ లోపల మను లోపలికి వస్తూనే ఆడవాళ్లను తక్కువ చేస్తూ చులకనగా మాట్లాడుతూ ఈ ఆడజాతి మా మగజాతి ప్రాణాలు బలి కోరుకుంటుంది. అంటూ రక్తాన్ని పీల్చేస్తూ,

ఇక వారితో మేము పడలేం, ఇంకా సహించలేము ఈ హింస అంటు మను ఆడవారిని తక్కువ చేసి మాట్లాడగా ఆయన భార్య రాధ "శ్" ఊరుకోండి. ఎవరైన వింటే ఏమిటి ఈ న్యూసెన్స్ అంటు ఇరుగుపొరుగు కేసు పెడతారు. అనగానే నాది సనాతన సంఘం. అంటూ మొన్న రంగనాయకుల రాథోత్సవానికి ఎందరాడవాళ్ళో! ఈ ఆడవాళ్లతో చస్తున్నాం అని అసలు ఎందుకు ఇందరాడవాళ్ళు తగలేసుకోనా అని రాధ భర్త తిడుతుంటే భర్తని ఎందుకు నోరు దుడుకథికమవుతుంది అని మనుని తిడుతూ ఆడవాళ్ళు పెళ్ళిళ్ళు చేసుకొని సంసారాలు చేస్తూ పిల్లల్ని కంటున్నారు. అని రాధ అనగానే మను పిల్లల్ని కనడం అనేది ఒక అంటు వ్యాధిగా మారింది.

ఈ పిల్లల్ని కనడం అనేది స్త్రీత్వానికే లోటు అనుకునే ఆడవాళ్లు ఇంకా ఈ పాడు దేశంలో ఉన్నారు. కనీసం మనమైనా ప్రపంచానికేదైనా మంచి చేయాలి అని అంటూ మరల మను స్త్రీ యొక్క డ్రెస్సు, మేకప్‌ల గురించి తిడుతూ ఉండగా రాధ అబ్బా రేపు మా నాటకంలోని ఏ తార దొరకలేదన్నమాట అనగానే తిరిగి, తిరిగి నా కళ్ళు అరిగిపోయినవి అనగానే రాధ మీకెందుకొచ్చిందీ తాపత్రయం. చక్కగా ఇంటి పట్టున కూర్చొని ఏ కథలో, ఏ నాటకాలు వ్రాసి పడేయరాదు అని అనగానే తారలను వెతకాలంటే నాటకాల మీద అక్కరుతో కనీసం మన బంధం మీద ఉన్న సంసారం చక్కబడును అని అనగానే నీ గోల ఆపు. సందు దొరికితే చాలు నన్ను చంపేస్తావు. అనగానే పూర్వపు నాటకాలలో వేసిన సన్నగా ఉన్నా ఆవిడను తెచ్చుకోవచ్చుగా అని నవ్వుతుంది. రాధకు సామాన్యంగా నవ్వురాదు లేదా వస్తే మాత్రం ఆగదు.

మను నాకు కొంచెం తలపోటుగా ఉంది. కాస్త అమృతాంజనం అందుకోవచ్చు అనగానే తిరిగి, తిరిగి వచ్చా కొంచెం కాఫీ ఇవ్వమని అడగగానే రాధ అయిన మీతారాలకు ఫ్రూట్ జ్యూస్‌లు పుల్లమ్మ లాంటి వాళ్లకి ఇస్తావు గాని మాలాంటి వాళ్ళకి ఎందుకు ఇస్తారులే అని రాధ అనగానే మీ ఏకాంకికలో నాయిక అనగానే హో, హో పుష్పరాణా అనగానే...ఆమే మా ఊరిలో పుల్లమ్మనే వాళ్ళం

అనగానే మను ఆమెకు ఎంత లావాటి పొగరు. దానికి అయిన మీ ఊరి వాళ్ళకే అంతే పొగరు అని మను అనగానే మీ బుద్ధి ఎక్కడుంది అని రాథ అడుగుతుంది.

అయిన పెద్ద పెద్ద కళావేత్తలు నాటక రంగ విజ్ఞానాన్ని వెదజల్లటానికి ఇది ఉత్తమ సాధనం. ఆడవాళ్ళు కళారాధనకు రావాలని వారు సాంప్రదాయ శృంఖలాలింకా విడవడలేదన్న మాట. అయిన నాటకానికి ప్రాణాలర్పించే నా భార్యవైన నీవు ఈ ఒక్క నాటకంలో ఆకారెక్టరు ఎలాగో నువ్వు నెగ్గించేద్దూ అనగానే రాథ నన్ను నడివీధి కెక్కించకండి.

చూస్తున్నాం కదా! నాటకాలలో ఆడవాళ్ళను మా మగవారు వారి యొక్క అంగాలని ఎక్స్‌రే చేసి చూడటమే కాకుండా, వారిని విమర్శిస్తారు. ఈ ప్రేక్షక లోకం మారాలి. ఈ నాటకాలు బాగుపడాలి అని రాథ మనుతో సంభాషిస్తుంది.

ఈ విధంగా సంభాషిస్తూ ఉండగనే పాంచజన్యము వస్తాడు. మను వెంటనే పాంచతో విన్నావేరా ఆవిడతో పోరు అనగానే నేను ఏది కళ్ళతో చూడకుండా ఖచ్చితంగా చెప్పలేను అన్నాడు. పాంచ నీ “ఎడారి ఏడ్పు” అనే నాటకం రివైజ్ చేశాను దానికి మంచి టెంపో వచ్చింది. అనగానే మొదలు పెట్టావా స్వడబ్బా అని మను పాంచన్ని మందలించాడు.

మను తార దొరకకా ఈ ఎడారీ ఏడ్పూగానే ఉంది అంటు తారలకోసం వెతకడం ప్రారంభిస్తుండుగా తనుకు రావలసినది ఇప్పిస్తే ఇంక నేను రాను అనగానే మను మిగిలిన డబ్బును ఏమిటి అనగానే మాది బెజవాడండీ తనకు బిట్రుగంట వరకు డబ్బులిచ్చారు. కాని మీరు ప్రపంచంలో ఎక్కడా లేని రేటులు చెప్తున్నారే మీరే అలా అంటే ఎట్లా ఎంత కష్టపడి దాని ఒక మనిషిని చేశానో! అని అనగానే రాజు మను నీ గోల చాలు అని విసరికొట్టినట్టిస్తే రాజు మా కష్టానికి తగ్గట్టు అడిగాను అనగానే మను ఏం కాళ్లు కడిగి పూలల్లో పెట్టి ఇవ్వమంటావేం అయిన బాగా తిండి పెడుతుంటే మెక్కి, ఊపిరంతా ఎగబోసి దర్పపెట్టి కాల్చినా తిరగని వెధవ నోటితో అక్షరాలు పలికించే ఆ పుల్లమ్మ

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

చేత వెయ్యేళ్ళు తపస్సు చేసినా వస్తుందా ఆ పబ్లిసిటీ. ఏ వెధవమూక మధ్యలో, ఏ కిరాయి వాళ్ళు మధ్యనో పడినలగాల్సిన రకం మీరంతా. అయిన శేషు నువ్వు రాణి లేకుండా నేను వేషాలెయ్యను అని చెప్పావంట కదా! అవును ఆ మాత్రం అమ్మాయి లేకపోతే ఇంకా నాటకం ఎందుకు రంగు పిచ్చికా ఏమిటి అని శేషు అనగానే మను పిల్ల పిచ్చి, రంగు పిచ్చి కాదు గాని నువ్వు ఇంకా చాలా వెధవ పనులు చేస్తున్నావ్ అనే విషయం తెలిసింది నువ్వు. ఇలాంటి వేషాలు వేస్తే మానేసి పో అనగానే శేషు సరే మీ యిష్టం అని చెప్పి వెళ్ళిపోయాడు.

శేషు వెళ్ళిపోగానే మను, రాధని మా సమాజంలో వేషాలు వేస్తావా, వెయ్యవా నీ సంగీతాన్ని, నీ విద్యను నీ ఆర్టును వృథా చేసుకుంటావా, నేను తార కోసం అవస్థలు పడటం నీకు ఇష్టమా అని మను అనగానే కట్టుకున్న దాన్నిలా ప్రశ్నించి, బాధించే కళారాధకులనీ మరొక్కరే అవ్వవచ్చు అనగానే వెంటనే మను మీ లేడిస్‌క్లబ్ వార్షికోత్సవంలో చేసినట్లు చేయి అనగానే అక్కడ మాలో మేము కాబట్టి చేశాం. అయిన నేను చెయ్యను అని రాధ చెప్పగానే వెంటనే మను నేను వేరే పెళ్లి చేసుకుంటాను. కేవలం కళ కోసం ఇంకో పెళ్ళి చేసుకొని ఆమె నాటకాలలో వేషాలు వేసేందుకు సమ్మతించేదాన్ని చేసుకుంటా నీకు ఒక సవతిని తెచ్చినప్పుడు బాగా తెలుస్తుంది అనగానే రాధ ఆ పెళ్ళికి ముందే ఒక అగ్రిమెంటు వ్రాయించుకుంటారా ఏమిటి అయిన బెదిరిస్తున్నారు ఎందుకు చక్కగా చేసుకోండి. చేసుకోమంటుంటే ఎందుకా బెదిరింపు. ఇక్కడిక్కడే అటు ఇటు ప్రచారం. చేస్తున్నారు అనగానే వారిద్దరు మధ్య మొదటి రంగంలో ఒక అంకం పూర్తి అయి తెరవ్రాలుతుంది.

## కళకోసంలో పాత్రలు

మను

రాధ

పాంచజన్యం

శేషు

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

రాజులు

రాఘవయ్య (రంగయ్య) వీరి పాత్రలలో ఆత్రేయగారి కళకోసం అనే నాటికను ఎంతో చక్కగా వర్ణించారు.

## రెండవ రంగం

మొదటి రంగంలో మను రాధను బెదిరించడానికి మరొక వివాహం చేసుకున్నట్లు నాటక రూపంలో ఆత్రేయగారు వర్ణించారు. ఆయన మాటలలోకి వస్తే....

రాధ దగ్గరికి పాంచజన్య వెళ్ళినప్పుడు రాధ మను వివాహం చేసుకున్నారా అని అడగగానే ఆయన నేను ఏదికళ్ళతో చూడనిదే ఖచ్చితంగా చెప్పను. అదే నా మతం కాదు అని పాంచజన్యం పంథా అది. అని అనగానే అయితే నిజమేనంటారా వివాహం చేసుకోవడం ఏదో మాట వరుసకి అన్నారు ఏమో అనుకున్నాను. మీరు అంతా చెప్పారు. మీకంతా తెలిసే జరిగిందన్నమాట. అబ్బే ఏదో ఊరికి వెళ్ళొస్తానన్నాడు ఇలా చేసి వస్తాడు అనుకోలేదు.

అయిన నేను బ్రతికుండగానే ఆయన వేరే ఎళ్ళి ఎలా చేసుకుంటారు. అనగానే పాంచ చూడమ్మ ఇప్పుడు ఏడ్చి ఏం లాభం ఆయన తన కళను బ్రతికించుకోవడానికి వేరే పెళ్ళి చేసుకున్నాడు. ఇంక ఇద్దరు సర్దుకుపోండి. ఆ అమ్మాయి కూడా నెమ్మది అయిన మనిషే. నీకు ఉన్న కళను ఉపయోగించకుండా ఉండటం వల్లేగా ఆయన ఇంకొక వివాహం చేసుకోవటానికి ఏదో ఉద్రేకం మనిషి, చేసుకున్నాడు. పోనీ ఆమే నీ చెల్లెలే అనుకో. అనగానే చెల్లా చింతినిప్పా అని ఇద్దరు పెళ్ళాలు ఉన్నా వారు ఎంతమంది లేరు.

ఈ లోపల మను, మను అనుకుంటు ఒక పెద్దాయన ద్వారం దగ్గరకు వెళ్ళి చూడగా వీరేనమ్మా మను రెండవ మామగారు అని పాంచ పరిచయం చేస్తూ ఈమే మను భార్య కాదు కాదు ప్రథమ కళత్రం అని పరిచయం చెయ్యగానే ఆమె ఒక నిర్జీవిగా చేతులు మాత్రం నమస్కారం అన్నట్లు చెప్పి బాధతో చేతులు కిందకి జారిపోయాయి.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

రంగని పాంచ ఏమిటి మీరు ఇలా వచ్చారు. మను కోసం మిమ్మల్ని హోటల్‌లో దింపి ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్ళాడు. ఇంకా రాకపోతే నేనే ఇంటికాసి వచ్చాను. అనగానే పాంచ నేను మనుని పిలుస్తాను అనుకొనే వెళ్ళే లోపల రాధ తన బట్టలు సర్దుకొని ఉంటుండగా మీరిద్దరు అక్క చెల్లెళ్ళలాగా కలిసి ఉండండి అంటు ఉండగానే ఏమిటమ్మా ఎక్కడికి ప్రయాణం కళారాధకులే కాపురం చెయ్యండి అనుకుంటు రాధ వెళ్ళిపోవాలి అనుకుంది. అయిన మిమ్మల్ని మీకు ఇంత వయస్సయిందే ఇంత లోకానుభవముందే మీరు మీ బిడ్డల్ని కన్నారు. మీకెలా తోచింది నేను బ్రతికుండగానే నా జీవితాన్ని నాశనం చేస్తారా అని రాధ బాధపడుతుంటే రంగ మను కళని బ్రతికించడానికే ఈ సాహసం చేసాడమ్మా నువ్వూ అభినందించి తీరాలమ్మా అని రంగ అనగానే ప్రేమించి పెళ్ళి చేసుకున్నాదాన్ని మోసం చేయడం కూడా 'ఒక కళనే' అయిన నేనుండగానే మీ కూతుర్ని ఇచ్చి వివాహం ఎలా చేశారు అనగానే కళ కోసం త్యాగం చేశాను అమ్మా.

ఇక్కడ ఆత్రేయ గారు కళలు అనేవి ఎన్ని రకాలు అయిన వాటిని అభివర్ణించడాన్ని ఈనాటిక రూపంలో మనకు తెలియజేశారు. రాధ ఆవేశంతో పుట్టింటింకి వెళ్ళడానికి ప్రయత్నిస్తూ ఉండగా తనకి ఎదురు ద్వారంలో మను వచ్చి ఎక్కడికి వెళ్తావ్ ఏమిటిదంతా అని మను అడగగానే చావడానికి వెళ్తున్నా అయిన ఎందుకీ గోల, యేడుపు నువ్వు ఒప్పుకుంటేనే నేను ఈ వివాహం చేసుకున్నాను. అని చెప్పి అనగానే రాధ ఒక్కసారి నా బ్రతుకు కింత నట్టేట్లో ముంచేశారే వెళ్ళి ఆ అమ్మాయిని కళకోసం కొనుక్కున్న ఆ కళామూర్తిని ఉంచుకో అనగానే రంగా అమ్మాయే నువ్వు తప్పుమాటలు ఒళ్ళు తెలియకుండగానే మేము భోగం వాళ్ళం కాము మాకు కులం, గోత్రం ఉంది. మను నువ్వింత మోసం చేస్తావ్ అనుకోలేదు. అయిన రాధ నువ్వు ఎంత పెద్ద మాట అన్నావ్ క్షమించండి రంగ గారు. చాలు లేవయ్యా నీ మర్యాద. రాధని మను అయిపోయిందేదో అయింది ఇంకా ఇప్పుడు ఏమి చేయగలం. ఊర్కోమని ఎలా చెప్పగలరు మీరు అందుకేనా మీ పెద్దలు మీకు చదువు సంధ్యలు ఎక్కడ పెట్టారండి అని బాధతో రాధ ఏడ్చుకొని వెళ్ళింది.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

మను తన యొక్క కళ కోసం ఎంతటి దు:ఖాన్ని అయిన నేను ఓపికతో సహిస్తా తప్ప నా ప్రాణానికి ప్రాణం అయిన రాధను వదులుకోలేను. అనగానే రాధ మీరు చెప్పినట్లు నాటకాలలో నేను కూడా మీకు సహకరిస్తా మీరు మరొక వివాహం చేసుకునే ఆలోచన మానుకొండి. అనగానే రంగ నువ్వు నాటకాల్లో వేషాలు వేస్తావా అని అడగగానే ఆ నేను వేస్తాను నన్ను నమ్మండి అనగానే మను, రంగ ఇంకా ఆ క్రాప్ హేర్ తీసి విసిరికొట్టి నవ్వుతూ కూలబడి ఇది కేవలం ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ అనగానే రంగా రాఘువ అని చెప్పి రాధ తెల్లబోయింది.

ఈ విధంగా మను తనకిష్టమైన కళను తన భార్యలో ఉన్న కళానైపుణ్యాన్ని బయటికి తీసుకురావడానికి మరొక క్రొత్త నాటకం ద్వారా తన భార్య ఒప్పుకునేటట్లు చేసిన కథ నైపుణ్యతను చూపించిన మన ఆత్రేయ గారికి మనం ఎన్ని నమస్కారాలు పెట్టిన ఆయన యొక్క జీవన అనుభవంతో ఎంతో పెద్ద, పెద్ద నాటకాలు, సినిమాలు, పాటలు ఇలా ఒక్కటి ఏమిటి ఆయన యొక్క నైపుణ్యతకి మారు పేరు ఈ ఆత్రేయగారు.

మనిషికి , మనసుకీ కొత్త భాష్యాలు
పలికిన ఆ అక్షరయోగి రచనలన్నిటినీ
'మనస్విని' ఏడు సంపుటాలలో కూర్చి
తన యొక్క విజ్ఞానాన్ని లోకానికి సమర్పించారు.
తెలుగు నాటకాలు, నాటికలు
సినిమాలు, పాటలు, వీటి అన్నింటికి
ఒక క్రొత్తఊపు తెచ్చినవారు
అందరు తేలికగా, అర్థమయ్యేరీతిలో
వర్ణించిన వారు మన ఆచార్యుడు ఆత్రేయ.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# మనసు కవి – ఆచార్య ఆత్రేయ

డా: యస్.కె.ఎల్. సునీత
తెలుగు అధ్యాపకురాలు
సి.హెచ్.ఎస్.డి. సెయింట్ తెరిస్సా
డిగ్రీకళాశాల, ఏలూరు

తెలుగు సినీగేయ రచయితలలో మనసు గీతాల మధుర కవి ఆచార్య ఆత్రేయ. తిరుగులేని తెలుగు సినిమాలలో సుమారు 1,300 పై చులుకు పాటలు రచించారు. అవి ఎంతో ప్రసిద్ధి పొందాయి. ఆత్రేయ గీతాలు నాటికి, నేటికి చిరస్థాయిగా నిలిచిపోయాయి.

మనసు భాష తెలిసిన కవి ఆచార్య ఆత్రేయ మనసు మూగది అని అందరూ అంటూ ఉంటారు. కానీ ఆ మనసుకి కూడా ఒక భాష ఉంటుందని పామరుని చేత కూడా పలికించగల సత్తా ఉందని ఆచార్య ఆత్రేయ ఆయన కలం ద్వారా నిరూపించారు.

ఆ మూగ మనసుకు ఆత్రేయ పలికించిన తీరు ఈనాటికి వీనుల విందు చేస్తూనే ఉంటుండు. మనసు భాష మౌనమేనని తేల్చారు. ఆత్రేయ మనసు గమనాన్ని సైతం కళ్ళకు కట్టినట్లు చూపించారు అలా చూపించటం ఆత్రేయకే సాధ్యమైంది. అందుకే సుకవిగా, మనసుకవిగా మనందరికీ మదిలో నిలిచారు. 1950లో దీక్ష చిత్రానికి మొదటిసారిగా పాటలు రాసారు "పోరా బాబు పో" అంటూ ఆయన వ్రాసిన పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆత్రేయ పాటలలో మాధుర్యం అందరికీ తెలిసింది. అలా ఆయన పాటల ప్రస్థానం మొదలైంది.

రాకరాక వచ్చావు చందమామ, అంటూ కారులో షికారుకెళ్ళి, శిలలో శిల్పాలు చెక్కినారు, ముద్దబంతి పువ్వులో మూగబాసలు, నీవు లేక వీణ మొగనన్నది, నేను పుట్టాను ఈ లోకం మెచ్చింది. నేను ఏడ్చాను ఈలోకం నవ్వింది, నేను నవ్వాను ఈలోకం ఏడ్చింది, ఏ తీగ పువ్వునో, ఏ కొమ్మ తేటినో కలిపింది. ఏవింత అనుబంధమో అంటూ ఆత్రేయ గారు మనసును కదిలించే విధంగా పాటలను వ్రాసారు.

ఆత్రేయగారు వాస్తవిక జీవితంలో భగ్నప్రేమికుడు అయ్యాడంటూ అందువల్ల ఆయన

రాసిన పాటల్లో విషాద గీతాలు ముఖ్యంగా మనసు గీతాలలో అంతటి విషాదం గోచరిస్తూ ఉంటుంది.

మనసు గురించి ఆత్రేయ రాసినన్ని పాటలు వేరొకరు వ్రాసి ఉండరు అందుకే అతనిని మనసు కవి అని అంటారు. ఆత్రేయ పాటల రచయితే కాక మాటల రచయిత కూడా ప్రేమనగర్ చిత్రానికి మాటలు, పాటలు కూడా రాసారు. ఆచిత్ర విజయంలో ఆత్రేయ గారిది ముఖ్య భూమిక ఉంది. పాటల విషయానికి వస్తే ఆయన పాటలలో అత్యున్నత భావాలు పలికించేవారు.

మనసుకవి అంటే ఇక్కడ రెండు అర్థాలు వస్తాయి. మనసు మీద పాటలు రాసేవాడు అని. సు అంటే మంచి. సుకవి అంటే మంచి కవి. ఈయన మంచి మనసు కవి. విరహగీతాలు రాయడంలో ఈయనకు ఈయనే సాటి. మనసుకు సంబంధించిన బాధలు, గాధలు రాసేవారు. తెలుగు సినీ రంగంలో మొట్టమొదట "వాన" పాట రాసింది ఆత్రేయ గారు "చిటపట చినుకులు పడుతూ ఉంటే" అంటూ వానలో ప్రేమికుల మనోభావాలను కళ్ళకు కట్టినట్లు వర్ణించారు. ఇలాంటి భావాలు రాయాలంటే ఆత్రేయ గారే సరైన వ్యక్తి. ఆనాటి నుండి ఈనాటి వరకు వానపాటలు వస్తూనే ఉన్నాయి. ఇక ముందు వస్తాయి కూడా. వానపాటలు ఎన్నివచ్చినా ఆ పాటకు సాటిరావు.

ఆత్రేయ అంటే ఒక తరంగం, ఒక భావతరంగం, ఒక ప్రేమతరంగం, ఒక విరహతరంగం మనసుపాతలు, విరహగీతాలు ఆయన రాసినట్లు ఎవ్వరూ రాయలేరు. మనసు పాటలలో ప్రేమ, సంఘర్షణ, మనో విశ్లేషణ, దైవం మీద పాటలు, మనిషికి ఓదార్పునిచ్చే వివిధ అంశాలకు సంబంధించిన భావాలను తన పాటలలో పలికించేవారు.

"మనసుగతి ఇంతే మనిషి బ్రతుకింతే మనసున్న మనిషికి సుఖము లేదంతే" అన్నారు. ఇలాంటి పాటలలో ఆత్రేయ మనసున్న మనిషి పడే యాతన గురించి అది లేని యాంత్రికమైన బ్రతుకు గురించి అద్భుతంగా, అపూర్వంగా చెప్పిన పంక్తులు తెలుగునాట నానుడులుగా నిలిచిపోయాయి.

ఆత్రేయగారు "మూగమనసులు" చిత్రంలో మనసు గురించి "మనసు మూగదే కానీ

భాష ఉన్నది దానికి" అని

"మరోచరిత్ర" చిత్రంలో "మనసు మూగది, మాటలు రానిది" అంటూ మనసు పడే బాధను, ఆవేదనను మనసు ప్రభావం మనిషిపై ఏవిధంగా ఉంటుందో సామాన్యుడికి సిత అర్థంయ్యేవిధంగా తేలికైన, సరళమైన పదాలలో వ్రాసారు.

"గుప్పెడు మనసు" చనన చిత్రంలో

"మౌనమే ణీ భాష ఓ మూగ మనసా
తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు
కల్లలు కాగానే కన్నీరవుతావు
కోర్కెల చేలనీవు కూరిమి వల నీవు
ఊహల వుయ్యాలవే..... మనసా....... మాయల దెయ్యనివీ.......
లేనిది కోరేవు ఉన్నది వదిలేవు.....
ఒక పొరపాటుకు యుగములు పొగిలేవు"

మౌనమే మనసు యొక్క భాషని తెలియజేసారు ఆత్రేయగారు. మౌనంగా అన్ని భరిస్తూ, సహిస్తూ మనసు ఉంటుందని కాబట్టి మనసులోని భావాలను తెలిపారు. అంతేకాక మనసు ఎలా ఆలోచిస్తుంది అంటే లేనిది కోరుకుంటుంది, ఉన్నది వదులుకుంటుంది. ఇలా నిలకడ లేని మనసుని విశ్లేషించారు.

మనిషికి మనసు ఇచ్చి దేవుడు హాయిగా ఉన్నాడని అతను మనిషిగా పుడితే మనిషి మనసుతో పడే బాధ, వేదన అర్థమవుతుందని మనసు ప్రాధాన్యతను చక్కగా విశ్లేషించారు.

మురళీకృష్ణ చలన చిత్రంలో ప్రేమించిన వాళ్ళు విడిపోయినప్పుడు ఒకరికొకరు ఎలా ఉండాలో చెప్తూ

"అనుకునామని జరగవు అన్నీ అనుకోలేదని ఆగవు కొన్ని
జరిగేవన్నీ మంచికని అనుకోవడమే మనిషి పని"
వలచుట తెలిసిన నా మనసునకు మరచుట మాత్రము తెలియనిదా

మనసిచ్చినదే నిజమైతే మన్నిస్తుతయే రుజువు కదా!

అనుకున్నామని జరగవు అన్నీ, అనుకోలేదని ఆగవు కొన్ని ఇలాంటి భగవద్గీత లాంటి వాక్యాలు, అంతకు మించిన ఒదార్పు ఇతర కవుల యొక్క గీతాలలో లభించదు. నిజంగా మనసిచ్చి ఉంటే క్షమించడమే దానికి ఋజువు అంతేకాని పగ ద్వేషం కాదు అని అన్యాపదేశంగా ఆత్రేయగారు చెప్పారు. ఈయన పాటలు వింటుంటే మన హితుడు, స్నేహితుడు మనల్ని ఒడారుస్తున్నట్లుగా ఉంటాయి. ఇదే ఆయన ప్రత్యేకత.

"అగ్ని పూలు" చిత్రంలో మనసు, వయస్సు రెండింటిని పోలుస్తూ ఈవిధంగా చెప్పారు.

వయసు కోతి వంటిది

మనసు కొమ్మ వంటిది.

ఊపేసి పోతుంది మొదటిది, ఆ ఊపు మరువనంటుంది రెండోది. వయసు కోతి లాంటిది. మనసు, వయసును ఊపేసి వెళ్ళిపోతుంది. మనసు ఆ ఊపును మరచిపోలేదు. కోతి ఎలాగైతే కొమ్మని ఊపేసి వెళ్ళిపోతే ఆకొమ్మ ఎలా ఊగుతూ ఉంటుందో మనసు అలా ఊగుతూనే ఉంటుంది. వయసు చేసిన ఇంద్రజాలానికి అంత సంక్లిష్టమైన భావాన్ని అతిచిన్న పదాలతో పొదిగారు ఆయన.

ఒక చిన్న పొరపాటును చేస్తే మనసు ఎంతో బాధపడుతుంది. ఒక్కొక్కసారి ఆతప్పకు జీవితంలో కలిగేటటువంటి మలుపులు, మన ఊహకి కూడా అందని విధంగా ఉంటాయి.

ప్రేమ్ నగర్ సినిమాలోని ఒక పాటలో ఈవిధంగా వ్రాసారు.

ఒకరికిస్తే ....... మరలిరాదు

ఒడిపోతే మరచిపోదు

గాయమైతే మాసిపోదు

పగలిపోతే అతుకుపడదు

మామూలు మాటలతో పాటల రూపంలో ఆయన పాటలు రాసే శైలి అద్వితీయమైనది. మనసు గురించి ఇంత చిన్నగా, ఇంత సూటిగా, ఇంత స్పష్టంగా మరింత సరళంగా, ఇంత గాడంగా మరి ఏకవి వ్రాయలేడు. అంటే అతిశయోక్తిగా ఉంటుంది. కానీ ఆయన శైలి గమనిస్తే

అది నిజమే అనిపిస్తుంది.

ఈవిధంగా ఆత్రేయగారు పాటల రచయితగా, గేయరచయితగా 1951 – 1989 వరకు తెలుగు సినిమా రంగాన్ని తన విలక్షణమైన పాటలతో సుసంపన్నం చేసారు. ఈయన వ్రాసినటువంటి పాటలలో విజయవంతమైన పాటల శాతం ఎక్కువ. ఎవరైనా చాలా బాధలో ఉన్నప్పుడు వాళ్ళను ఓదార్చటానికి, బాధ నుండి బయటకు తీసుకురావటానికి రెండు దశలు ఉంటాయి. మొదటిది నీ బాధను నేను అర్థం చేసుకున్నాను అని చెప్పడం, రెండోది ఆ బాధ నుండి వేదన నుండి బయటకు తీసుకురావడానికి మనం చేసేటటువంటి ప్రయత్నాలు ఆత్రేయ గారి పాటలు ఆరెండు పనులు చేస్తాయి. ఎవరైనా కానీ భగ్నప్రేమలో సమంజసమైనదే అని కొన్ని పాటలు చెప్తే, కొన్ని పాటలు వీటి నుండి ఎలా బయటకు రావాలో తెలియజేస్తాయి.

మానవ శరీరంలో ఎక్కడుంటుందో తెలియకపోయినా, మనిషి స్పందించేది అయినటువంటి మనసు గురించి, వివిధ కోణాలలో విశ్లేషిస్తూ ఈయన వ్రాసినాన్ని సినిమా పాటలు ప్రపంచంలో ఏ సినీ కవి రాయలేదు అని సినీ విశ్లేషకుల అభిప్రాయం. ఈ మహాకవి యొక్క కీర్తి వన్నె తరగకుండా వెలుతూనే ఉంటుంది.

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# 'శృంగార నాయికలు' సాంఘిక కథలు - ఒక పరిశీలన

పత్ర సమర్పణ
**శ్రీమతి కొలిపాక అరుణ**
అధ్యాపకురాలు, తెలుగుశాఖ
సి.హెచ్.ఎస్.డి. సెయింట్ థెరిసా స్వయం ప్రతిపత్తి
మహిళా డిగ్రీకళాశాల, ఏలూరు, ప.గో.జిల్లా.

అష్టవిధ ప్రబంధ నాయికల లక్షణాలను ఆధునిక పాత్రలకు ఆపాదించి మలచిన పూర్తి సాంఘిక కథలు ఈ 'శృంగార నాయికలు'. అనేక ప్రక్రియలలో రచనలు చేస్తూ పాఠకుల మనసులను రంజింపజేస్తున్న ఆధునిక రచయితలలో కృష్ణాజిల్లా, గుడివాడకు చెందిన హనుమంతు రామచంద్రం గారి కల నుండి వెలువడిన మరొక విశిష్ట రచన ఈ శృంగార నాయికలు.

ఈ కథల రచన 1980 జనవరి – అక్టోబర్‌ల మధ్య జరిగింది. ఆంధ్ర ప్రభ సచిత్ర వార పత్రికలో ఈ కథలు 14-01-1981 సంచిక నుండి 04-03-1981 సంచిక వరకూ వరుసగా ఎనిమిది వారాలు అచ్చు అయ్యాయి. ఈ 'శృంగార నాయికలు' ఈ కథా సంపుటిని చంద్రం ఆయన అర్ధాంగి శ్రీమతి విజయలక్ష్మి గారికి అంకితం చేసారు.

రామరాజ భూషణుడు రచించిన 'కావ్యాలంకార సంగ్రహము' (నరసభూపాలీయము)లో అష్టవిధ నాయికుల గూర్చి ఈ విధంగా చెప్పారు.

**మఱియు శృంగార శంభుసంభావితాష్ట**
**తనువు లన నీ మృగాక్షులు వినుతిఁ గాంతు**
**రష్టవిధభేదముల వీరి యాహ్వాయములు**
**లక్షణము లేర్పఱించెద లలిత ఫణితి.**

శృంగారరసమగు శంభుని యష్టమూర్తులట్లీ నాయకులవస్థా భేదముచే నెనిమిది భేదములు వహింతురు.

**వరుఁడు కైవసమైన వనిత స్వాధీనభ**
**ర్తృక; ప్రియాగమవేళ గృహముఁదనువు**
**సవరించు నింతి వాసకసజ్జ; పతిరాక**
**తడ వుండ నుత్కంఠఁ దాల్చు నింతి**
**విరహోత్క; సంకేత మరసి నాథుఁడు లేమి**

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.8, Issue-4(1), April, 2021
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

వెస నార్త యౌకాంత విప్రలబ్ధ
విభు( దన్యసతి( బొంది వే(కువ రా( గుందు
నబల ఖండిత; యల్క నధిపు( దెగడి
అనుశయము( జెందు సతి కలహాంతరిత; ని
జేశు(డు విదేశగతు( డైన( గృశత( దాల్చు
నతివ ప్రోషితపతిక; కాంతాభిసరణ
శీల యభిసారికాఖ్య యై చెలువు మెఱయు.

**మొట్టమొదటి కథ 'స్వాధీనపతిక' :**

ఈ కథలో విజయలక్ష్మి, శ్రీరామచంద్ర మూర్తి భార్యాభర్తలు వీరిద్దరిదీ ప్రేమ వివాహం ఇరువైపులా స్నేహితుల్లోను, బంధువుల్లోని పెద్ద సంచలనం కలిగించిన వివాహం మూర్తి లెక్చిరర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు మంచి పేరు ఉంది. అటు విద్యార్థుల లోనూ, అటు తోటి లెక్చిరర్‌లలోనూ అతనిపట్ల గౌరవభావం, సదభిప్రాయం ఉన్నాయి. మితభాషి ఉద్యోగం, పుస్తకాలు తప్ప మరొక ధ్యాసే ఉండదు. అదే కళాశాలలో విజయలక్ష్మి బి.ఏ చివరి సంవత్సరం విద్యార్థినిగా ఉంది. ఆమె పరీక్షలు అయిపోయిన మరుసటిరోజునే వారి వివాహశుభలేఖలు చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఎవరెంత ఆశ్చర్య పోయినా, ఇరు పక్షాల పెద్దలకు అభ్యంతరం లేకపోవడంతో పెళ్ళి జరిగిపోయింది. దుర్మార్గులైన భర్తలతో కాపురం చేసే స్త్రీల గురించి విని ఎంతగానో బాధ పడింది. తన భర్తలో ఉన్న సద్గుణాలకు మురిసిపోయింది. యువకులకు ఆదర్శప్రాయమైన అతని లక్షణాలు తలచుకొని సంతోషపడింది. చంద్రం తన భార్యయందే అనురక్తి కలిగిన ఉన్నాడు. ఇలా పరస్త్రీలను కాంక్షింపని వ్యక్తి చంద్రం ఇటువంటి లక్షణాలు గల వ్యక్తికి భార్య అయిన విజయలక్ష్మి స్వాధీనపతిక.

**రెండవ కథ...వాసక సజ్జిక :**

ఈ కథలో నాయిక కమల. బారెడు పొద్దెక్కినా నిద్రలేవని మనిషి తెల్లవారురుఝామున నిద్రలేచి చెంగుచెంగున చెలాకీగా తిరుగుతూ ఇంటి పనులలో మమేకవమైంది. రామచంద్రయ్య, సీతమ్మల మొదటి సంతానం కమల. పై చదువులు చదివించే స్థోమత ఉన్నా పల్లెటూరు కావడంతో వేరొక ఊరు పంపి చదివించడం ఇష్టం లేక మాన్పించేసారు. 16 ఏళ్ళకే రామచంద్రయ్యగారు కూతురికి బస్తీ సంబంధం చూసి పెళ్ళిచేసారు. బంధువర్గంలోనూ, ఊరిలోనూ వీరి వివాహం పెద్ద విశేషమైంది. దసరాపండుగకి భర్త శ్రీహరి వచ్చేరోజు రానే వచ్చింది. ఇక కమల హడావుడి అంతా ఇంతా కాదు.

ఈ కథలోని పల్లెటూరి యాస పదాలు పాలేరు వెంకన్న ద్వారా చాలా చక్కగా చూపించారు రచయిత. భర్త వచ్చే సమయానికి తనను గృహాన్ని అలంకరించుకొని సిద్ధంగా ఉన్న నాయిక కమల

వాసకసజ్జిక.

**మూడవ కథ...విరహోత్కంఠిత :**

ఆఫీసుకు బయలుదేరిన భర్తతో జానకి ఈవేళ "సాయంత్రం కాస త్వరగా వచ్చెయ్యండి" అంది. "విశేషం ఏమిటి?" అన్న ప్రశ్న భర్త సీతాపతి నోటినుండి వస్తుందేమో అని కుతూహలంగా ఎదురుచూసిన జానకికి నిరాసే మిగిలింది.

చీర కొనమంటే కొంటాడు. సినిమాకు తీసుకువెళ్ళమంటే తీసుకువెళతాడు. పుట్టింటికి పంపించమంటే అభ్యంతరం చెప్పడు. వెయ్యేల తను కోరింది కాదనడు. ప్రతీది తను అభ్యర్థిస్తుంది. అతనది ఆజ్ఞగా నెరవేరుస్తాడు. జానకి చెప్పిన వేళకు రాకుండా సీతాపతి ఆలస్యం చేయగా మిక్కిలి తహతహలాడు నాయక జానకి విరహోత్కంటిత.

**నాల్గవ కథ 'విప్రలబ్ధ' :**

కొత్తగా పెళ్ళైన రాధ మొట్టమొదటి ఆషాఢానికి పుట్టింటికి వచ్చింది. పోస్టుమ్యాన్ అందించిన ఉత్తరం తీసుకొని భర్త దగ్గరనుండి అని చూసి సంతోషంతో పరుగున తన గదిలోకి వెళ్ళింది. పది రోజుల్లో ఐదు ఉత్తరాలు రాసుకున్నారు. అటునుంచి ఇటు, ఇటునుంచి అటు ఉత్తరాలు చేరుతూనే ఉన్నాయి. పదే పదే ఉత్తరం చదువుకోవడం, సమాధానంగా ఉత్తరం రాయడం రాధకు రోజంతా ఇదే సరిపోతుంది.

రాధ చక్కగా తయారై తల్లికి స్నేహితురాలు సుజాతతో సినిమాకు వెళ్తున్నాను అని చెప్పి భర్త చెప్పిన సంకేత స్థలానికి వెళ్ళింది. ఎంత ఎదురు చూసినప్పటికీ భర్త రాకపోయేసరికి ఆమె ఎదురుచూపులు, ఆత్రం, కంగారు అంతా ఇంతా కాదు. ఎన్ని సందేహాలో...ఏమై ఉంటుంది? భర్త ఎందుకు రాలేదు? ఆ ప్రశ్నలకు సమాధానం దొరకలేదు. ఎదురు చూసీ, చూసీ ఆమె శరీరమంతా నిస్సత్తువ అలముకుంది. నడిచే ఓపిక కూడా లేక రిక్షా ఎక్కి ఇంటికి చేరింది.

ఇంచుమించు అదే సమయంలో భర్త మధు కూడా ఉత్తరం రాయడం రాధకు చేరడం జరిగింది. సంకేత స్థలంలో తన భర్తలేకపోవడం చూసి ఆర్తి వహించిన నాయిక రాధ విప్రలబ్ధ.

**అయిదవ కథ ఖండిత :**

ఈ కథలో నాయిక వాసంతి. ఆమె తల్లి, చెల్లెలు వాసంతిని చూడడం కోసం ఆ రోజే ఊరినుండి వచ్చారు. ముగ్గురు రాత్రి పొద్దుపోయే వరకూ చాలా కబుర్లు చెప్పుకున్నారు. అల్లుడు మాధవ్ ఇంకా రాలేదని వాసంతి తల్లి అడిగింది. సమాధానంగా వాసంతి... "మీ అల్లుడుగారు చేసే ఉద్యోగం ఏమిటనుకున్నావమ్మా! బడి పంతులో, కచేరి గుమాస్తానో అయితే టైము ప్రకారం పరిగెత్తుకు వచ్చెయ్యవచ్చు. ఒక పెద్ద కంపెనీకి మేనేజర్ అయిన వారు గడియారం చూసుకొని, సాయంత్రం

అయిదు గంటలు కాగానే ఇంటికి వచ్చెయ్యాలంటే ఎలా కుదురుతుంది?" అలా అయితే అల్లుడుగారి ఆరోగ్యం పాడైపోతుంది కదమ్మా! ప్రయాణ బడలిక వల్ల నిద్ర రావడంతో వెళ్ళి పడుకున్నారు. వాసంతి మాత్రం భర్త రాకకోసం ఎదురుచూస్తూనే ఉంది. మాధవ్, వాసంతి ఇద్దరూ రెండు విభిన్న వర్గాలకు చెందినవారు. ఇద్దరి మధ్య ఆర్థికంగానూ, సాంఘికంగానూ ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ఇక్కడి సాంఘిక నియమావళి వేరు.మాధవ్ తాగుతాడు – ఉత్సాహం కోసం. జూదమాడతాడు – కాలక్షేపం కోసం. పరస్త్రీలతో తిరుగుతాడు – థ్రిల్ కోసం. అతను తిరుగుతున్న సొసైటీలో వాటికి అంతగా పట్టింపులేకపోవచ్చు. కాని, వాసంతి దృష్టిలో అలా కాదు కదా? క్లబ్బుల్లోనూ, పార్టీల్లోనూ స్త్రీ పురుషులు విచ్చలవిడిగా, విచక్షణారహితంగా ప్రవర్తిస్తారన్న వూహే ఆమె భరించలేకపోతూంది. ఎంతగా విన్నవించుకున్నా మాధవ్ తన అలవాట్లను మార్చుకోలేదు. కనీసం మార్చుకొనే ప్రయత్నాలు కూడా చేయలేదు. అలా అని భార్యని నిర్లక్ష్యం చేయడం లేదు. వాసంతి బాగా ఆలోచించి తానే సర్దుకుపోవాలి అని నిర్ణయించుకుంది. గోడ గడియారం నాలుగు గంటలు చూపిస్తుండగా మాధవ్ వచ్చాడు. భర్త ఆవేళప్పుడు ఇల్లు చేరినా స్వయంగా సపర్యలు చేసి నిద్రకు ఉపక్రమించిన వాసంతి ఖండిక నాయికకు ఉదాహరణగా చంద్రం ఈ కథలో చూపించారు.

**ఆరవ కథ...కలహాంతరిత :**

కథానాయిక సత్యవతి పదిరోజుల క్రితం అత్తగారితో పోట్లాడి, భర్తమీద అలిగి పుట్టింటికి వచ్చేసింది. తన వెనకాలే భర్త పరిగెత్తుకు వస్తాడన్న ధీమాతో అంతపనీ చేసింది. వివాహం అయిననాటినుండీ అతను ప్రవర్తించిన తీరును బట్టీ సత్యవతి అలా ఊహించుకోగలిగింది. ఇప్పుడు అంచనా తారుమారైంది. పోని తనంతట తాను తిరిగివెళ్ళిపోతే మరీ లోకువగా ఉంటుందని ఆ ప్రయంత్నం విరమించుకొంది. దీనికంతటికీ కారణమైన అత్తగారు గుర్తుకువచ్చి ఆగ్రహంతో ఊగిపోయింది. అసలు కొత్త దంపతులు విధిగా వేరింటి కాపురం పెట్టాలని ప్రభుత్వం చట్టం చేస్తే బాగుండును కదా! అని తనలో తను అనుకుంది.

భర్త రాకకోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసి ఇప్పుడు అతను వచ్చిన తరువాత పంపించెయ్యాలి? అని ఎందుకు అనుకుంటుంది? అతను వచ్చినందుకు ఎంతగా ఆనందించిందో ఎవరికి తెలుసు? వెంటనే బయటపడితే అలుసుగా ఉంటుందని బెట్టుచూపించింది ఇలా జరుగుతుందని ఊహించలేదు. అపార్థం చేసుకొని అనుచితంగా ప్రవర్తించి అనవసరంగా అతణ్ణి బాధపెట్టినందుకు ఎంతగానో బాధ పడుతుంది. సౌమ్యంగా ప్రవర్తించి ఉండాల్సింది అని పశ్చాత్తాప పడింది. కోపగించి, భర్తను దూషించి, వెళ్ళగొట్టి అతడు వెళ్ళిపోయిన తరువాత పశ్చాత్తాప్పడిన సత్యవతి కలహాంతరిక.

**ఏడవ కథ...ప్రోషిత భర్తృక :**

"అమ్మాయి అదృష్టవంతురాలు" అని పుట్టింటివారు, "కోడలి పాదం గొప్పది" అని అత్తింటివారు మురిసిపోయారు. పెళ్ళైన వారం రోజులకు భర్త రాజారావు టెలిఫోన్స్ ఇన్స్పెక్టర్గా సెలెక్టయ్యాడు. క్రెడిట్ అంతా శకుంతలే కొట్టేసింది. సెలక్టయిన రాజారావు వేరేవూరిలో 8 నెలల పాటూ శిక్షణ పొందవలసి ఉంటుంది. పెళ్ళైన కొత్తలోనే భార్యను వదలి హైదరాబాదు వెళ్ళవలసి వచ్చినందుకు ఇద్దరూ చాలా బాధపడ్డారు. భార్యను వెంటబెట్టుకొని పోతే బాగుండును అని అనుకున్నా అది సాధ్యంకాదని విరమించుకున్నారు. ఈ విరహ బాధ తాత్కాలికమైనది, తప్పనిసరి అయినది కనుక అనుభవించి తీరాలి అని ఇద్దరూ సర్దిచెప్పుకున్నారు. ప్రమోషన్ వచ్చింది అన్న ఆనందం ఒక ప్రక్క నూతన దంపతులు విడివిడిగా గడపవలసి వచ్చింది అన్న బాధ మరొక ప్రక్క.

చలాకీగా తిరగవలసిన పిల్ల మందకొడిగా ఉండటం, పెట్టింది సరిగా తినక పోవటం, వేళకు నిద్రపోకపోవటం, పరధ్యానంగా ఉండేది. శ్రావణ మాసం రావడంతో రాజారావు వచ్చాడు. మరలా తనకు పద్నాలుగు నెలలు ట్రైనింగు ఉన్నదన్న విషయం చెప్పడంతో శకుంతల నిశ్చేష్టురాలైంది. ఈ కథలో తన భర్త పరదేశగతుడైనప్పుడు కృశించిన నాయిక శకుంతల ప్రోషితభర్తృక.

**ఎనిమిదవ కథ అభిసారిక... :**

పద్మతండ్రి నాగభూషణం రాజకీయవేత్త. శాసనసభ్యుడు, అధికారపక్షానికి చెందినవాడు. తెల్లవారిన దగ్గర నుండీ అర్ధరాత్రి వరకూ కార్యకర్తలు, ప్రజలతో భేటీలు, సమావేశాలు. గంటలు నిమిషాల్లా గడిపేస్తూ ఉంటారు. హాల్లో టెలిఫోన్ చుట్టూ పరివేష్ఠించి కూర్చొని ఉత్సాహంగా, ఉత్తేజంగా, ఉద్రేకంగా, మైమరచి మాట్లాడుకుంటూ ఉంటారు. ఫోన్కాల్సు వస్తున్నాయి. రాంగు నెంబరు అని నాగభూషణం పెట్టేస్తూ ఉన్నాడు. పద్మకు తెలుసు ఆ ఫోన్ తన కోసమే అని ఇంతకీ చేసింది ఎవరో కాదు తన భర్త సూర్యం.

నాగభూషణం గ్రామరాజకీయాలలో ఉన్నప్పుడు ఆంజనేయులు అనే విశ్వాసపాత్రుడైన ఒక అనుయాయుడు ఉండేవాడు. క్రమంగా నాగభూషణం గ్రామ రాజకీయాల నుండీ రాష్ట్ర రాజకీయాల వరకూ ఎదిగిపోయాడు. ఆస్తి పాస్తులు నాగభూషణం కన్నా ఆంజనేయులకే ఎక్కువ ఉండడంతో కూతురు పద్మను ఆంజనేయులు గారి అబ్బాయి సూర్యానికి ఇచ్చి వివాహం చేసారు.

అనంతరం రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో నాగభూషణం అనూహ్యంగా పార్టీ మార్చేయడం ఆంజనేయులకు నచ్చలేదు. అంతే కాదు రెండేళ్ళలో ఆరుసార్లు పార్టీ మారాడు నాగభూషణం గాలివాటును బట్టీ పార్టీలు మారుతున్నాడు.

రెండు ఇళ్ళలోనూ టెలిఫోన్ సౌకర్యం ఉండటం వల్ల ఇద్దరూ రాంగ్నెంబర్ల పేరుమీద ఫోన్లు మాట్లాడుకుంటూ ఉంటారు. పెద్దల కళ్ళు కప్పి అప్పుడప్పుడూ సంకేత స్థలాలలో కలుసుకుంటూ

ఉంటారు. పెద్దల్ని ఎదిరించే ఉద్దేశ్యం కానీ, అందుకు అవసరమైన తెగింపు కానీ వాళ్ళకు లేవు. వివాహబంధం వాళ్ళ సంబంధాన్ని సమర్థిస్తున్నప్పటికీ, పెద్దల్ని ఎదిరించే స్థాయికి వీళ్ళింకా ఎదగలేదు అంతవరకు ఈ తిప్పలు తప్పవు. ఈ కథలో పద్మ పాత్రను అభిసారికకు ఉదాహరణగా రచయిత చంద్రం చూపించారు.

ఈ విధంగా పై ఎనిమిది సాంఘిక కథలలో విజయలక్ష్మిని స్వాధీనపతికగా, కమలను వాసకసజ్జికగా, జానకిని విరహోత్కంఠితగా, రాధను విప్రలబ్ధగా, వాసంతిని ఖండితగా, సత్యవతిని కలహాంతరితగా, శకుంతలను ప్రోషితభర్తృతగా పద్మను అభిసారికగా చిత్రీకరించి సహసిద్ధంగా 'శృంగార నాయికలు' శీర్షికను రాసిన సాంఘిక కథలు పాఠకులను ఎంతగానో అలరించాయి.